సంపుటము XVIII
నెం. 10

30 సెప్టెంబరు, 1991,
సోమవారము,
(శక సం. 1913,
అశ్వని – 8).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ నెం.

1. ప్రకటన.

– సభా సమక్షములో పెట్టిన నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు గురించి. .. 1325

2. సభా కార్యక్రమము .. 1325

3. ప్రకటన:

– కామన్వెల్త్ పార్లమెంటరీ డెలిగేషను శాసనసభ భవనముల సందర్శనము గురించి. .. 1333

4. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:

– (1) విశాఖపట్నం జిల్లాలోని, క్రొన్ని గ్రామాలలో ప్రభుత్వ బంజరు భూమిని భూస్వాములు ఆక్రమించుకొనుటను గురించి. .. 1333

(2) రాష్ట్రములోని చెరకు రైతులకు కొనుగోలు పన్ను చెల్లింపును గూర్చి. ఈ సదుపాయాన్ని ప్రైవేటు యూనిట్లు క్రిందగల రైతులకు కూడా విస్తరింపజేయుటను గూర్చి. .. 1338

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది

1992.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఐదవ సమావేశము: ఇరవై ఎనిమిదవ రోజు)

సోమవారం, 30 సెప్టెంబరు, 1991

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది,

(శ్రీ కె· ప్రభాకరరావు అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రకటన

సభా సమక్షములో పెట్టిన నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు గురించి

Chairman:- I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly answers to 56 Starred Questions, 26 Unstarred Questions not included in the lists till 30-9-1991 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that such of the admitted Short Notice Questions which have not been taken up for answer will be treated as Ordinary Starred Questions. The Ministers concerned will be requested to furnish replies direct to the members in respect of notices under Rule 74 and 304 which were admitted and sent to them earlier and not included in the Agenda.

సభా కార్యక్రమము

శ్రీ పి· అశోక గజపతిరాజు (విజయనగరం):- స్పీకర్ సర్·····

ఛైర్మన్:- ఈ బడ్జెట్ సమావేశానికి యిది ఆఖరి రోజు· ఇప్పటికే మనము 42 డిమాండ్ల మీద ఏ విధమైనటువంటి చర్చ చేయకుండా గిలిటిన్ చేశామనే అభియోగం

---

*An asterisk before the name indicates confirmation by the Member.

మనప్పెన వుంది ప్రజలలో· కాబట్టి ఆఖరు రోజున సహృద్భావ వాతావరణములో ఏ విధ మైనటువంటి ఇవేశాలకు తావు యివ్వకుండా అనేక ప్రజా ప్రాముఖ్యత కలిగినటువంటి సమస్యలను చర్చించడానికి ఎజండా వుంది గాబట్టి దయచేసి అందరు సోఫిరివ్‌గా వుండి సభ సామరస్యంగా జరిగేట్టు సభాధ్యక్షులకు సహకరించాలని కోరుతున్నాను· ఏవైనా పర్లమెంట్ వివాదాస్పదమైన సమస్యలు వుంటే – స్పీకరు గారు, డిప్యూటీ స్పీకరు గారు కామన్‌వెల్త్ డెలిగేట్స్‌కు పెండాఫ్ యివ్వడానికి వెళ్ళారు – వారు వచ్చిన తరువాత డిస్కస్ చేయవచ్చు· Because I have no knowledge about the decisions taken by the Speaker or Deputy Speaker previously. Now I request you to follow the business as per the agenda. గతములో స్పీకరుగారు గాని డిప్యూటీ స్పీకరు గారు గాని ఏవైనా నిర్ణయాలు చేసి వుంటే నాకు తెలియవు, వారు వచ్చిన వెంటనే సభలో రేజ్ చేస్తే బాగుంటుంది· ఈలోగా ఎజండాలో వున్న కార్యక్రమాలు జరిగేట్టు సహకరించమని చెబుతున్నాను· దయచేసి సోఫిరివ్‌గా కోఆపరేట్ చేయుమని కోరుతున్నాను·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, since several days, we have been requesting you to allow the 304 notice given by us that after the assasination of Rajiv Gandhi certain incidents have occurred in the State. The Speaker and the Deputy Speaker time and again told us that it would come up in today's agenda. This is not posted today. We have very very strong feelings about this. We don't want to make anything unambiguous as far as this is concerned. These are very important things, particularly were chosen and singled out.

Chairman:- I have alread told you to move this issue when the Speaker comes.

Sri P. Ashoka Gajapathi Raju:- We have told umpteen times.

Chairman:- You better move this issue when Speaker comes. Please bear with me.

హోం శాఖ మంత్రి (డాక్టరు యం·వి· మైసూరారెడ్డి):– అధ్యక్షా, రాజీవ్ గాంధీ గారి హత్యానంతరం జరిగిన సంఘటనల గురించి జ్యుడీషియల్ స్టేట్ వేశారు· అది వేసిన తరువాత, అయినా కావాలంటే,·····

ఛైర్మన్:– మేటర్, సబ్‌జ్యుడీస్·····

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– సబ్‌జ్యుడీస్ అవుతుంది· దానిని డిస్కస్ చేయ వచ్చా లేదా అనే దాని మీద తమరు రూలింగు యివ్వాలి·

Sri P. Ashoka Gajapathi Raju:- We are also aware of the rules, Sir. When a matter is subjudice, we will not go into the depth of the subject. We have been singled out.

Chairman:- You take up the issue when Speaker comes. Let us go with the agenda.

Sri P. Ashoka Gajapathi Raju:- But this is totally unfair. We have been singled out.

శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, గత ఆరు మాసాల నుండి పత్రికలకు సంబంధించిన 350 కుటుంబాల వారు ఎన్నో యిబ్బందుల పాలు అవుతున్నారు· దానిని మీ దృష్టికి తీసుకురావాలని ఎన్నో రోజుల నుండి ప్రయత్నం చేస్తున్నాను· దాని మీద మీరు ఒక అర గంట చర్చకు అవకాశం యివ్వాలి· స్వాతంత్ర్య పోరాటములో కూడ పత్రికల వారు ఎంతో పాత్ర వహించారు·

ఛైర్మన్:- అంధ్ర పత్రికా? స్పీకరుగారు వచ్చిన తరువాత ప్రత్యేకంగా ఆర్ధ గంట సేపు చర్చ చేయడానికి అవకాశం తీసుకోండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, స్పీకరుగారు వచ్చిన తరువాత అనేది బాగా లేదు· లా అండ్ ఆర్డరు కన్నా ముందు కొంత సేపు రాజీవ్ గాంధీ గారి హత్యానంతరం జరిగిన వివిధ సంఘటనల పైన చర్చ జరపడానికి పర్మిషను యిస్తామన్నారు· నేను, విద్యాధరరావుగారు మాట్లాడడం జరిగింది· ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది· నిర్ణయం తీసుకున్న తరువాత ఎజండాలో లేకపోవడం·····

ఛైర్మన్:- ఆ డౌట్ క్లారిఫై చేయడానికి····· I am not aware of it. స్పీకరుగారు కొంతసేపటిలో వస్తారు· వారు వచ్చిన తరువాత డిస్కస్ చేయండి·

Sri M. Raghuma Reddy (Nalgonda):- In tne meantime you adjourn the House.

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ కె· రోశయ్య):- అధ్యక్షా, ఒక సబ్‌మిషను· 9 తమరు ఎప్పుడు అనుమతిస్తే అప్పుడు నేను ఒక విషయం రెయిజ్ చేయడానికి పర్మిషను అడుగుతున్నాను· ***

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- శ్రీ రోశయ్యగారూ - Please resume your seat. I am coming to 304. This subject shall not come.

శ్రీ ఎ· మాధవరెడ్డి (భోస్గిర్):- అధ్యక్షా, మంత్రిగారికి అవకాశం ఇచ్చారు కనుక మాకు కూడా అవకాశం ఇవ్వండి లేకపోతే మంత్రిగారు మాట్లాడినది రికార్డు నుంచి తొలగించండి·

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

***Expunged as ordered by the Chair.

Mr. Speaker:- Please resume your seat. What is this? కనీసం ఆఖరురోజున అయినా సీటులో కూర్చునే అలవాటు అయినా ఉండాలి Something must happen.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రఘుమారెడ్డి.- అధ్యక్షా,.... .

మిస్టర్ స్పీకర్:- శ్రీ రఘుమారెడ్డిగారూ - Again I am advising that this is not the way. మీరు కూర్చోండి. ఆఖరు రోజున అయినా పబ్లిక్ అనుకోవాలి. This subject shall not come again. మీరు మొదట సీటులో కూర్చోవాలని నేర్చుకుంటే బాగుంటుంది It is very awkward if anybody observes also.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మినిస్టరుగారికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు మాకు ఎందుకు అవకాశం ఇవ్వరు?

మిస్టర్ స్పీకర్ - మీరు కూర్చోకుండా మాట్లాడే పద్ధతి మంచిది కాదు I have not allowed till now. Please take your seat.

శ్రీ ఎ. మాధవరెడ్డి.- నిన్న శ్రీ ముద్దు కృష్ణమనాయుడుగారు పెస్టిసైడ్స్ కాన్ఫరెన్సు పెట్టి మాట్లాడిన విషయం గురించి మంత్రిగారు మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్ - మీరు కూర్చోండి. ఆఖరి రోజున నూర్గు మంది చూడ వచ్చారు. వారు ఏమి అనుకుంటారు ఏమైనా సబ్జెక్టు మాట్లాడితే కాదని అనకపోవచ్చు I have not allowed you. Please resume your seat.

శ్రీ ఎం రఘుమారెడ్డి:- అధ్యక్షా, మీరు రాకముందు శ్రీ రోశయ్యగారు నిన్న ఇక్కడ మా మిత్రుడు పెట్టిన పెస్టిసైడ్స్ కాన్ఫరెన్సు విషయాల గురించి చాలా అభ్యంతరకరమైన స్టేటిమెంట్సు, మా లీడరును గురించి కొన్ని కామెంట్సు చేయడం జరిగింది. తమరు దయ చేసి వాటిని రికార్డు నుంచి తొలగించాలని కోరుతున్నాను

Mr. Speaker:- Does not matter. I will look into it. దీనికి ఇంత హడావిడి చేయడం ఏమిటి?

శ్రీ ఎం. రఘుమారెడ్డి.- ఆ విషయాన్ని మీరు వినలేదు. ఛైర్మన్‌గారు విన్నారు. మా నాయకుని గురించి అన్న మాటలను తమరు రికార్డు నుంచి మొత్తంగా తొలగించాలని మనవి చేస్తున్నాను. ఇది సభా సంప్రదాయం కాదు. వారు బాధ్యతగల ఒక మంత్రిగారు. వారి నోటికి తలుపు తాళాలు లేకుండా మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్:- తలుపు తాళాలు అనేది కూడా రికార్డు నుంచి తొలగించవలసి వస్తుంది దానిమీద వ్యాఖ్యోక్తి అయితే.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, రెండవ విషయం. తమరు మాకు ఈ హౌసులో ప్రామిస్ చేసినట్లు, ఎస్యూర్ చేసినట్లు శ్రీ రాజీవ్‌గాంధీగారి ఎసాసినేషను తరువాత జరిగిన ఇన్సిడెంట్సు మీద తమరు 304 ఎలౌ చేస్తామని అన్నారు. మేము ఈనాటి ఎజెండా చూస్తే వేరే 304లు ఉన్నాయి. కనుక మీరు మాకు ఆ విషయంలో వర్చకు అనుమతించాలని కోరుతున్నాము.

Mr. Speaker:- Please take your seat. Let me tell you. I have already said..... లా అండ్ ఆర్డరు మీద మాట్లాడేముందు నేను అర గంట, 40 నిముషములు ఎసాసినేషన్ తరువాత జరిగిన ఇన్సిడెంట్సు మీద ఎలౌ చేస్తానని – నేను హోం మినిస్టరుగారిని కలిసి చెప్పి దానిని ఎలౌ చేస్తానని చెప్పినప్పుడు మీరు ఒప్పు కున్నారు, మాట్లాడవచ్చు. లా అండ్ ఆర్డరు సబ్జక్టు మీద అరగంట ఇస్తానని అన్నాను. అట్లాగ శ్రీ సజ్జాద్ గారిది ఉంటే వారికి కూడా చెప్పాను. Anyway we must close it by 4. నేను ఇస్తానని చెప్పాను. శ్రీ నాగేశ్వరరావుగారు అడిగితే చెప్పాను.

శ్రీ సిపాఇ. విద్యాసాగరరావు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- మీరు ఒక్క నిముషము కూర్చోండి. దీనిని జీరో అవర్ చేస్తే ఎట్లాగ?

శ్రీ సిపాఇ. విద్యాసాగరరావు:- అధ్యక్షా, శాసనసభ చివరి రోజు చాలా సక్రమంగా నడవాలి. ఉద్యోగులకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. ఏ రాత్రి అయినా తెల్లవారినా ఇవన్నీ చర్చించుకుందాము. మీరు వచ్చే ముందు చిన్న తుఫాను లేపారు శ్రీ రోశయ్యగారు. ఆ సంగతి మీకు తెలియదు. వారు అన్న మాటలలో వారికి వాక్కు ఉంది, వారు అన్నారు. కనుక శాసనసభ్యులకు కూడా ఈ అవకాశం ఇస్తే తరువాత మీరు వేరే అంశానికి పోవచ్చు. ఆ విషయం మీకు తెలియదు కనుక దానిని గురించి మీరు మరచిపోయారు.

Mr. Speaker:- If anything is found like that and if it is hurt, naturally it will be expunged.

శ్రీ సిపాఇ. విద్యాసాగరరావు:- అది అన్‌పార్లమెంటరీ అనే సమస్య కాదు.

మిస్టర్ స్పీకర్:- వారు అయ్యే దగ్గర అన్‌పార్లమెంటరీ అవసరం లేకున్నా ఎక్స్‌పంజ్ చేయవచ్చు. One should not be hurt for all these things. I am going to 304.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రోశయ్యగారు మా మీద ఎలిగేషను చేసారు.

Mr. Speaker:- It would be expunged. Whatever was said previously before I came regarding 'hurt' is expunged.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- శ్రీ విద్యాసాగరరావు గారు లేచినప్పుడు ఒకవేళ హారు్ట అయితే ఎక్స్‌పంజ్ చేయమని అన్నాక మేమంతా మాట్లాడతామని అంటే ఇక 304లకు ఎట్లాగ పోగలుగుతాము.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the Minister has given an assurance on the floor of the House.....

Mr. Speaker:- It is not zero hour, please.

Sri P. Ashoka Gajapathi Raju:- With regard to Singareni Colleries, action against the corrupt officers in regard to coal allotment has not been done. Chief Minister has also assured the House that he will make a statement on handloom weavers' death. With regard to Vasistha Bridge, the files have to be placed before you. The Panchayati Raj Minister said that he would make a statement on the last day. These assurances were given to us long, long back and nothing has come about.

Mr. Speaker:- I will talk to them. There will be a statement.

కోర్టులు, న్యాయ శాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- అధ్యక్షా, ఇంత తొందర ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఎందుకంటే I gave an assurance that I will make a statement before closure of the Assembly Session. I am going to make a statement. Don't be in a hurry.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఒక సబ్‌మిషను. తమరు ఛెయిర్‌లోకి రాకముందు నేను ఒక ప్రస్తావన చేయడం జరిగింది. హౌసు కమిటీ రిపోర్టు ఒకటి.....

(ఇంటరప్షన్)

అధ్యక్షా, తమరు ఛెయిర్‌లోకి రాకముందు నేను ఒక ప్రస్తావన చేయడం జరిగింది. హౌసు కమిటీ రిపోర్టు ఒకటి హౌసులో పెడితే ఆ హౌసు కమిటీలో గౌరవనీయులైనటు వంటి శ్రీ ముద్దు కృష్ణమనాయుడుగారు సభ్యుడుగా ఉండి ఇచ్చినటువంటి నివేదిక ఇక్కడ ప్రవేశపెడితే ఇక్కడ దానిని గురించి ప్రస్తావన చేస్తే తమరు వచ్చిన తరువాత ఏమి అన్నారంటే అభ్యంతరకరమైనవి ఏమైనా ఉంటే తీసివేస్తామని అన్నారు.

మిస్టర్ స్పీకర్:- అభ్యంతరకరమైనవి అన్నీ తీసివేస్తామని అన్నాను.

శ్రీ కె. రోశయ్య:- అంతవరకు తీసివేయండి, నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అభ్యంతరకరమైనవి తీసివేస్తున్నానని తమరు అన్నారు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Please take your seat. It has become the order of the say. మీరు వింటారా? శ్రీ రోశయ్యగారు అన్నా, మీరు అన్నా నా మనసుకు తోచింది – మీకు హర్ట్ అయ్యే పదాలన్నింటినీ కూడా మాని రికార్డు నుంచి తొలగిస్తాను. అరగంటలో తెప్పిస్తాను, చూస్తాను. Again I am saying that if it is hurt, I will look into the matter. మీరు అడిగిన దానికి పంచా 9.50
యతీ రాజ్ మినిస్టరు గారు స్టేటుమెంటు యిస్తారు... ఉ.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జలగం ప్రసాదరావు).- అధ్యక్షా, జిల్లా పరిషత్తుల అధ్యక్షుల, మండల ప్రజా పరిషత్తుల అధ్యక్షుల విషయంలో జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటీషన్లు దాఖలు చేసినారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఈవాళ కూడా యిట్లాగేనా – 10 రోజులు అయిన్కా కూడా మీరు యింకా ఈ విధముగానే యిట్లాగే ఉంటారా.....

శ్రీ జలగం ప్రసాదరావు:- ప్రభుత్వ ఉత్తర్వులను వారు హైకోర్టులో రిట్ పిటీషన్లు ద్వారా సవాల్ చేశారు కాబట్టి ప్రత్యక్షంగా గాని, పరోక్షముగా గాని – హైకోర్టులో ఉన్నప్పుడు హైకోర్టు పరిశీలనలో ఉన్నప్పుడు ఏ ప్రకటన ప్రకటించడానికి వీలుపడదు.

(ఇంటరప్షన్)

Mr. Speaker:- Is it the way to stand like that?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, తమరు ఫస్ట్ రూలింగు యిచ్చారు. రోశయ్య గారు చెప్పినది ఎక్స్‌పంజ్ చేస్తాను అని అన్నారు.....

మిస్టర్ స్పీకర్:- అయినది – రికార్డులు చూస్తాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- రోశయ్యగారికి చెప్పేందుకు అవకాశం యిస్తే – వారికి పేరు తెచ్చారు కాబట్టి – ముద్దుకృష్ణమనాయుడు గారికి అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- మొత్తం అయితే తీసేది కదా. నేను చెప్పేది – మీకు హర్ట్ అయినది, ఏదైనా అభ్యంతరం అని మీరు అన్నారు కాబట్టి నేను దాని విషయంలో రికార్డులు చూసి Let me look into the matter. Within ½ hour, I will let you know.

శ్రీ ఎం.రఘుమారెడ్డి:- ఒకవేళ ఏదైనా ఉంటే మా సభ్యునికి అవకాశం యివ్వాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు చక్కగా రూలింగు యిచ్చినారు. వారికి అభ్యంతరం అయినది ఎక్స్‌పంజ్ చేస్తామన్నారు, వీరికి అభ్యంతరం అయినది ఎక్స్‌పంజ్ చేస్తామన్నారు, మీకు అభ్యంతరం అయినది ఎక్స్‌పంజ్ చేస్తామన్నారు. ప్రెస్‌వారికి కన్ ఫ్యూజన్ అవుతుంది.....

Mr. Speaker:- Everything is expunged. Now matter under Rule 304.

(ఇంటరప్షన్స్)

మీకు అవసరం లేదు మాట్లాడేది – జనార్ధన్‌రెడ్డిగారూ – మిమ్మల్ని అడిగితే దాని సమాధానం ఏమిటన్నారు అంటే చెప్పలేరు – కాని మాట్లాడుతామంటూ లేస్తారు – కూర్చోండి. Do you want to run the House or not? If you act like this, I will adjourn for this day also.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- టోటల్‌గా ఎక్స్‌పంజ్ చేస్తామంటున్నారు తమరు. నాకేమీ అభ్యంతరం లేదు నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి. అప్పుడు ప్రవేశపెట్టిన సభా హక్కుల తీర్మానం గురించి అప్పుడు హౌస్ కమిటీని వేస్తే ఆ కమిటీ రిపోర్టు యిస్తే – దానికి బయటకు వెళ్లి క్రొత్తగా భాష్యము చెబుతూ ప్రకటనలు చేస్తే ఈ హౌస్‌లో ఉండే టటువంటి మీరు మీ ఆధ్వర్యములో సభలో నడిచే సభా కార్యక్రమాల భాష్యము అర్థము లేదు అని అర్థమా..... తమరు నివేదిక చూసి – యస్ – ఎలక్ట్రిసిటీ మినిస్టరుగా రోశయ్యగారు పని చేశారు. నైతిక బాధ్యత ఉన్నదని మీరు –

మిస్టర్ స్పీకర్:– దానికి సంబంధం లేదు. అది ఎటానమస్ బాడీ.

శ్రీ కె. రోశయ్య:– రైట్. ఆ మాట మీ దగ్గర నుంచి వినాలి. తమరు ఈ మాట చెప్పారు. రోశయ్యగారికి నైతిక శక్తి లేక రాజీనామా చేయలేదు.....

(ఇంటరప్షన్స్)

నేను మాట్లాడినప్పుడు – మీ నాయకుడు ఆ విధముగా అయితే లక్ష – లక్షసార్లు రాజీనామా చేయవలసి ఉండేది. ఏడుసార్లు హైకోర్టు కర్రతో వాతలు పెడితే రాజీనామా చేయలేదు. ***

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:– మాధవరెడ్డిగారు మీరు అన్న మాటలు మరచిపోవాలి. Please take your seat.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– మీరు మా మీద కోపముతోనే.....

మిస్టర్ స్పీకర్:– ఏం కోపమండి..... మంచిగానే వచ్చాను. కామన్‌వెల్త్ పార్లమెంటరీ బృందాన్ని పంపించి వచ్చిన సంతోషాన్ని యిక్కడ మరచిపోయేటట్లు చేస్తున్నారు మీ మాటలతో – మీరు బేసిక్-ప్రిన్సిపుల్స్ మరచిపోయి మాట్లాడితే ఎట్లాగండి. మీ వైపు నుంచి వారి వైపు నుంచి తీసుకున్నటువంటి సహకారానికి ఫలితం లేకుండా చేస్తే ఎట్లాగు?

***Expunged as ordered by the Chair.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన 30 సెప్టెంబర్, 1931 - 1932
విషయములు: (1) విశాఖపట్నం జిల్లాలోని, కొన్ని
గ్రామాలలో ప్రభుత్వ బంజరు భూమిని భూస్వాములు
ఆక్రమించుకొనుటను గురించి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు యిందాక ఎడ్జర్న్ చేసి వెళ్లిపోతానన్నారు. కొంచెము శాంతించండి. ఆరు నెలల క్రితము సర్వేసు మాటర్సు విషయం గురించి కార్మికుల గురించి, ఉద్యోగస్తుల గురించి అనేక అంశాలు చర్చించుకోవాలని We have taken a decision in the B.A.C. ... ఆ రోజు చెప్పకుండా అర్ధంతరంగా వాయిదా పడినది బి.ఎ.సి.లో మేము మిమ్మలను ప్రార్థించి, అర్థించి అనేక అంశాలు చర్చించవలసి ఉందని, సర్వేసు మాటర్సు ఉన్నాయని 28, 29 తేదీలు ఈ సర్వేసు మాటర్సు గురించి చీఫ్ మినిస్టరు గారిని కూడా ఒప్పించి మీ ద్వారా అంగీకారానికి రావడం జరిగింది. దురదృష్టవశాత్తూ 28వ తేదీ మా నుంచి కాజేశారు. 30వ తేదీ కూడా ఎంక్రోచ్‌మెంట్ జరిగింది. రాజీవ్‌గాంధీ ఎసాసినేషను తరువాత జరిగిన సంఘటనల మీద చర్చించితే మాకేమీ అభ్యంతరం లేదు. సర్వేసు మాటర్సు జరగకుండా పోకూడదు. సర్వేసు మాటర్సు ఈరోజు చర్చ జరగాలి. బిల్లులు పాసు చేసుకున్న తరువాత తప్పకుండా సర్వేసు మాటర్సు తీసుకోవాలి అని కోరుతున్నాను.

Mr. Speaker:- The matter is closed.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- రోశయ్యగారు మాట్లాడినారు - నాకు అవకాశం యివ్వండి

మిస్టర్ స్పీకర్:- నేను రూలింగు యిచ్చిన తరువాత మీకు మాట్లాడే అధికారం లేదు దాని మీద.....

ప్రకటన

కామన్వెల్త్ పార్లమెంటరీ డెలిగేషను శాసనసభ భవనముల సందర్శనము గురించి

Mr. Speaker:- Here is an announcement. The Commonwealth Parliamentary Delegation had visited our Assembly Buildings and Hall and they expressed their happiness. ఆ స్పీకర్సు అంతా వచ్చినప్పుడు సిన్నటి రోజున మీ టైము అంతా తీసుకున్నాము. They were very happy. మీ అందరూ, ప్రతిపక్ష నాయకులు, మినిస్టర్సు అంతా లెజిస్లేటర్సు అంతా వారిని ఆహ్వానించి, వారిని సగౌరవంగా సత్కారము చేసినందులకు వారు అంతా సంతోషపడ్డారు. వారి తరఫున మీ అందరికీ ధన్యవాదాలు తెలుపమన్నారు. వారి తరఫున ధన్యవాదాలు మీకు తెలుపుతున్నాను. వారిపట్ల చూపిన ఆప్యాయతకు, వాత్సల్యానికి వారు ముగ్ధులై మీకు ధన్యవాదాలు తెలుపమన్నారు. వారి వైపు నుంచి, నా వైపు నుంచి మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. శ్రీ విఠల్‌రెడ్డిగారిని రూలు 304 మీద మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు

(1) విశాఖపట్నం జిల్లాలోని, కొన్ని గ్రామాలలో ప్రభుత్వ బంజరు భూమిని భూస్వాములు ఆక్రమించుకొనుటను గురించి

శ్రీ సివెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- విశాఖపట్టణం జిల్లా, పాయకరావుపేట మండలం, కుమారిపురం, శ్రీరామపురం, కేశవరామపురం గ్రామాలు మాజీ ఎస్టేటీగా

ఉండెను. తరువాత దీనిని రాష్ట్ర ప్రభుత్వము వచ్చిన తరువాత రద్దు చేయడం జరిగింది. 502 ఎకరాలు బంజరు భూమిగా ప్రకటించారు. అంతకన్నా పూర్వమే సాగి సత్యనారాయణ రాజుగారికి వ్యతిరేకంగా సేల్ట్ గవర్నమెంటు ఎస్టేను వేశారు. రెవిన్యూ బోర్డు కొట్టి వేసినది. బంజరు భూమిగా ప్రకటించిన తరువాత – గుంటూరు జిల్లా నుంచి వచ్చిన కె. రాఘవులు, దత్తయ్య అనే యిద్దరు వ్యక్తులకు రాజుగారు చట్టవ్యతిరేకంగా వారి చేత ఆక్రమణ చేయించడం జరిగింది. రెవిన్యూ బోర్డు కొట్టి వేయడం జరిగింది. హైకోర్టుకు వెళితే హైకోర్టు కూడా కొట్టి వేయడం జరిగింది. 1982లో రెవిన్యూ మినిస్టరుగారు కొట్టి వేయడం జరిగింది. ఆ తరువాత ఆ భూములు గురించి రెవిన్యూ మినిస్టరు గారు సేల్ ఆర్డరు 83లో యిచ్చినారు. న్యాయస్థానంలో కొట్టివేసిన తరువాత రెవిన్యూ బోర్డు కొట్టి వేసిన తరువాత యిదివరలో రెవిన్యూ మినిస్టరుగారు కొట్టివేసిన తరువాత మరల మహేంద్ర నాథ్ గారు సేల్ యిచ్చినారు. ఆ సమస్య 7, 8 సంవత్సరములు అయినా పరిష్కారము చెయలేదు. 500 ఎకరాల భూమి బంజరు భూమిగా ప్రకటించిన తరువాత కూడా దాని పర్యవసానంగా యిద్దరు వ్యక్తుల ఆధీనములో ఉంది. ఆ భూమినీ వెంటనే న్యాయస్థానం తీర్పు ప్రకారం రెవిన్యూ బోర్డు తీర్పు ప్రకారం వెంటనే కబ్జా తీసుకునే విధంగా కలెక్టరుకు ఈ దినమే ఆదేశాలు యిచ్చి రెండు దినాలలో చర్యలు తీసుకునే విధంగా రెవిన్యూ మినిస్టరుగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 5-10న డిస్‌పోజు చేయడానికి నిర్ణయం చేయడం జరిగింది. వారు తిరిగి హైకోర్టుకు పోయే ప్రమాదం ఉంది. రెవిన్యూ మినిస్టరుగారు వెంటనే కలెక్టరుగారికి ఆ భూమిని కబ్జా తీసుకునేందుకు ఆదేశాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. పేదవారికి లభించే భూమి లేక వారు బాధపడుతున్నారు. రెవిన్యూ మంత్రిగారు, 10.00 పంచాయితీ రాజ్ మినిస్టరుగారు త్వరలో చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

6. (ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– 15 మినిట్స్ కంటే ఎక్కువ తీసుకోవద్దు. ఒక పార్టీలో ఒక్కరికి మాత్రమే మాట్లాడే అవకాశాన్ని ఇస్తాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):– అధ్యక్షా, పాయకరావుపేట మండల్, విశాఖపట్టణం జిల్లాలో క్లేశవపురం, కుమారపురం, శ్రీరాంపురం గ్రామాలలో కొంత మంది భూస్వాములు ప్రభుత్వ బంజరు భూమిని ఆక్రమించుకొని కుటుంబ కమతాలకన్నా ఎక్కువగా వున్నప్పటికీ, ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. వారి ఇష్టారాజ్యంగా సాగు చేస్తున్నారు. పేద ప్రజలకు రావలసిన ప్రభుత్వ బంజరు భూమిని భూస్వాముల ఆక్రమణ నుండి విడిపించి, పేద ప్రజలకు ఇవ్వడానికి ప్రభుత్వమే ఏ ప్రయత్నం చేయడం లేదు. పేద వారికి, భూములులేని వ్యవసాయ కార్మికులకు మీగులు భూములు పంచుతామని ఈ ప్రభుత్వము వాగ్దానము చేసింది. భూస్వాముల వద్ద వున్న భూములను విడిపించకుండా, వాళ్ళు సాగుచేసుకొనే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ మంత్రిగారిని కోరేదేమిటంటే, భూస్వాముల ఆక్రమిత ప్రాంతములో వున్న భూములను ప్రభుత్వము వెంటనే స్వాధీనము చేసుకోవలెను. పేదలకు పంపిణీ చేయటానికి వెంటనే చర్యలు గైకొనాలి.

మా ప్రాంతము నల్గొండ జిల్లాలో, ఖమ్మం జిల్లాలో చాలా భూమి భూస్వాముల స్వాధీనములో వుంది. కుటుంబ కమతాలకు మించి వారి భూములున్నాయి. 200-300 ఎకరాల భూమి బినామీ పేర్లతో పట్టాలు తీసుకొని, కొందరు 100 ఎకరాల భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నారు. పేదవాడు ప్రభుత్వ భూమి దగ్గరకు పోతే, వానిని పోలీసులతో కొట్టిస్తున్నారు. వారిపై కేసులు పెట్టిస్తున్నారు. హత్యలు, ఖూనీలు చేస్తున్నారు. ఇలాంటి చర్యలకు తావు ఇవ్వకుండా, భూస్వాముల పైన తగు చర్యలు తీసుకొని, వారు ఆక్రమించిన భూముల నుండి వాళ్ళను తొలగించి, ఆ భూములను పేద ప్రజలకు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవలెనని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, 600 ఎకరాలకు సంబంధించిన సమస్య ఇది. 1957 నుండి పెండింగులో వుంది. కోర్టులలో ఒక కోర్టు నుండి యింకొక కోర్టుకు, ఒక బెంచి నుండి యింకొక బెంచికి కేసులు మారుతూ వుండడంవల్ల ఆలై అయిందని సభ అర్థము చేసుకోవచ్చు. కానీ, ఇది ప్రభుత్వ ఆస్తి. అటువంటప్పుడు, 4-6-1984లో ఈ ప్రభుత్వము ఒక మెమోగ్రాము ద్వారా Pending final orders, eviction orders initiated by the Tahsildar are hereby suspended

అని ఆర్డరును ఇవ్వడం వల్ల, ఆ రోజు నుండి ఈ రోజు వరకు ఆ భూములు భూస్వాముల ఆక్రమణలో వున్నాయి. 1984 నుండి ఈ రోజు వరకు పరిష్కరించలేదు. 1991 అక్టోబరు 5వ తేదీన హియరింగ్ కోసం వుంది. భూములు భూస్వాములలోకి పోవడానికి ప్రభుత్వము పరోక్షంగా వాళ్లకు తోడ్పడుతున్నది. అందువల్ల కేవలం భూస్వాములకు అనుకూలంగా ఉద్దేశపూర్వకంగా తెలిగ్గాం ఆర్డరును ద్వారా కబ్జాలను నిలబెట్టడం క్షంతవ్యం కాదు. క్షమించరానిది. మొట్టమొదట ప్రభుత్వము ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. అక్టోబరు 5వ తేదీన ఫయినల్ హియరింగ్ బ్రాకెట్‌లో ఫయినల్ అని అన్నారు. ఇప్పుడయినా ఫర్థ్ దర్థ్‌గా ఎలాంటి అవకాశమివ్వకుండా, భూమిని స్వాధీనం చేసుకొంటామని నిర్దిష్టమైన సమాధానమివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్కేకళ్ళ):- అధ్యక్షా, ఈ భూమి వాస్తవంగా ప్రభుత్వానికి చెందినటువంటిది. ఎప్పటి నుండో భూస్వాముల ఆక్రమణలోవుంది ఇంతవరకు ప్రభుత్వము స్వాధీనము చేసుకోకపోగా, వారు ఆక్రమించినారని అనడం అన్యాయం. వాళ్లు కోర్టుకు వెళ్లి స్టేలు తేవడం, వాటిని ప్రభుత్వము వెకేట్ చేయకుండా ఏండ్ల తరబడి డిలే చేసి, కరినమైన చర్యలు తీసుకోకుండా భూమిని స్వాధీనం చేసుకోకుండా లిటిగేషన్ క్రియేట్ చేయించి, ఎప్పటికప్పుడు స్టేలను వెకేట్ చేయకుండా, నాన్చి, నాన్చి పేద ప్రజలకు భూములను పంచకుండా, వారికి అన్యాయం చేస్తున్నది ప్రభుత్వము. 600 ఎకరాలు ప్రభుత్వానికి చెందిన భూమి దీనిపై అందరికి పట్టాలు ఇచ్చే అవకాశముంది. అక్టోబరు 5వ తేదీన ఫయినల్ హియరింగ్ అన్నారు.

(ఇంటరప్షన్స్)

ప్రభుత్వము కఠిన వైఖరి అవలంభించి ఆ భూమిని త్వరలో స్వాధీనం చేసుకోవలెనని రెవిన్యూ మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. నూకరాజు (పాయకరావుపేట):- అధ్యక్షా, పాయకరావుపేట మండలంలోని 10.10
శ్రీరాంపురం, కుమారపురం, కేశవపురం గ్రామాలు నానియోజకవర్గంలో ఉన్న గ్రామాలు. ఉ.
అక్కడ ఆ గ్రామాలకు సంబంధించినటువంటి భూములను భూస్వాములు అయినటువంటి ఒక ఇద్దరు రైతులు గుంటూరు జిల్లా నుంచి వచ్చి వారు దౌర్జన్యముగా ఆక్రమించడం జరిగింది. సంవత్సరాల తరబడి ఆ భూమిని వారు ఆ బినామీల పేరిటగా సాగుచేసుకోవడం జరుగుతున్నది. దాంట్లో సరుగుడు తోటలను వేసి వారు గవర్నమెంటుకి ఏవిధమైనటువంటి పన్నులు చెల్లించకుండా వారు అనుభవిస్తున్నారు. ముఖ్యంగా ఆ భూముల విషయమై వారు కోర్టుకి వెళ్లి కోర్టు ద్వారా ఆ భూమిని గవర్నమెంటు స్వాధీనం చేయనీయకుండా ఆ భూమిని దౌర్జన్యముగా ఆక్రమిస్తున్నారు. దాదాపు 600 ఎకరాల భూమి వారి సాగులో ఉంది. దానిపై అక్కడ ఉన్నటువంటి పేద రైతులను కూడ అనేక గొడవలుపెట్టడం జరిగింది. వారందరిని దౌర్జన్యముగా అణచివేసి అనేక రకములైనటువంటి గొడవలు పెట్టించి ఆ భూమిని వారు అనుభవిస్తున్నారు. అందుచేత ఈ కోర్టు పెండింగులో ఉన్నటువంటి ఈ భూమిని ప్రభుత్వము వారు కోర్టు స్టేని వెకేట్ చేయించి అతి త్వరలో ఆ భూమిని స్వాధీన పరచుకొని అక్కడ ఉన్నటువంటి పేద రైతాంగానికి పంచిపెట్టాలని చెప్పి తమకు మనవి చేస్తున్నాను. ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం టైములో సముద్రానికి 5 కిలో మీటర్ల దూరములో ఉన్నటువంటి ఏ భూమిని కూడ ఎవరికి పట్టాలు ఇవ్వకూడదు అనేటటువంటి ఒక జి.ఓ. జారీ చేయడం జరిగింది. ఎందుకంటే సముద్ర తీర ప్రాంతాలలో ఉన్నటువంటి రైతులు రెండు ఎకరాలు గాని మూడు ఎకరాలు గాని లేకపోతే తక్కువగా కొద్ది ఎకరాలు కాని అక్కడ ఉన్నటువంటి బంజరు భూమినంతటిని వందలాది వేలాది ఎకరాలు సాగు చేసుకొనే వారి అనుభవములోనికి తీసుకుని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్నారు. దీనివల్ల ఈ విధానం సమసి పోవాలి అంటే సముద్రానికి ఐదు కిలో మీటర్ల దూరములో పట్టాలు ఇవ్వకూడదు అనేటటువంటి ఒక జి.ఓ.ని తెలుగుదేశం టైములో అమలు పరచడం జరిగింది. దానిని ఇప్పుడు ప్రభుత్వం స్క్రిక్టుగా అమలుపరచి భూస్వాములు దౌర్జన్యముగా ఆక్రమించుకున్నటువంటి భూమిని గవర్నమెంటు స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంచి ఇవ్వాలని చెప్పి మీ ద్వారా మినిస్టరుగారిని కోరుతున్నాను.

రెవిన్యూ శాఖ మంత్రి (డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి):- అధ్యక్షా, 12-10-1957 బి.పి.ఆర్.టి. నెం. 61806లో అప్పటి రెవిన్యూ బోర్డు జారీ చేసిన ఉత్తరువులపై శ్రీ కొల్ల పూడి రత్తయ్య ఇతరులు 1948 ఎస్టేటు రద్దు చట్టములోని 11వ విభాగము

1333 30 సెప్టెంబరు, 1991· రూలు – 304 క్రింది ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) విశాఖపట్నం జిల్లాలోని, కొన్ని గ్రామాలలో ప్రభుత్వ బంజరు భూమిని భూస్వాములు ఆక్రమించుకొనుటను గురించి·

మినహాయింపు నిబంధన క్రింద ప్రభుత్వ సమక్షంలో 3–2–1970వ తేదీ గల రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు· అప్పటి రెవిన్యూ బోర్డు దాఖలు చేసిన ఉత్తరువులో విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట మండలము అప్పటి ఎలమంచిలి తాలూకా కుమారపురం గ్రామం నుంచి పాత సర్వే నంబరు 54లోని భూమికి సంబంధించి రెవెన్యూరీ పట్టా మంజూరు నిమిత్తం క్లెయిమును నిరాకరించడం అయినది· అధికార పరిధి లేనందున 7–5–1978వ తేదీ గల రెవిన్యూ శాఖ నం· 1487 ప్రభుత్వ మెమోలో ప్రభుత్వం రివిజన్ పిటిషన్ నిరాకరించింది· అయినా 7–7–1978వ తేదీ గల రెవిన్యూ శాఖ నంబరు· 1487 ప్రభుత్వ మెమోలో జారీ అయిన సదరు ప్రభుత్వ ఉత్తరువుల ద్వారా నష్టపోయిన కొల్లపూడి రత్తయ్య, శ్రీ విద్యారాఘవయ్యగారు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో డబ్ల్యు·పి·నం· 3041 దాఖలు చేశారు· దాని మీదట ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 28–12–1983వ తేదీన ఇచ్చిన తీర్పులో కొల్లపూడి రత్తయ్య ఇతరులు దాఖలు చేసుకున్న రివిజన్ పిటిషన్‌ను అంగీకరించి చట్ట ప్రకారం తగు ఉత్తర్వులను జారీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది· ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన సదరు ఆదేశం ప్రాతిపదికగా 12–10–57వ తేదీగల బి·పి·ఆర్· టి·నెం· 6180లో అప్పటి రెవిన్యూ బోర్డు జారీ చేసిన ఉత్తర్వుపై కొల్లపూడి రత్తయ్య ఇతరులు 1948 ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రాంతం ఎస్టేటుల రద్దు రెగ్యులరీలోకి మార్పు చట్టములోని 11 విభాగము మినహాయింపు నిబంధన క్రింద ప్రభుత్వ సమక్షంలో 14–3–1984వ తేదీ గల రివిజన్ పిటిషన్‌ను మరల దాఖలు చేశారు· రివిజన్ పిటిషన్‌పై తుది ఉత్తర్వులు పెండింగులో ఉన్నందున పైన పేర్కొన్న భూములకు సంబంధించి ఎలమంచిలి తాసీల్దారుగారు ఇచ్చిన తొలగింపు ఉత్తర్వులను సస్పెండు చేయవలసిందిగా సదరు రెవిన్యూ పిటిషనరులు అంటే కొల్లపూడి రత్తయ్య ఇతరులు ప్రభుత్వాన్ని కోరారు· తుది ఉత్తర్వులు పెండింగులో ఉన్నందున ఎలమంచిలి తాసీల్దారు ప్రారంభించిన వ్యాసీడింగ్సు ఇందు మూలముగా సస్పెండు చేయడమైనది అన్న ఉ·కు విశాఖపట్నం కలెక్టరుకి 4–6–1984వ తేదీగల ప్రభుత్వ టెలిగ్రాం నం· 552లో ఉత్తర్వులు జారీ అయ్యాయి· అందుచేత వివాదములోని భూములు రివిజన్ పిటిషనర్ల స్వాధీనంలో ఉన్నాయి· సర్వే సెటిల్‌మెంటు కార్యకలాపాలు నిర్వహించినపుడు పాత పట్టా నంబరు 54లోని కుమారపురం సర్వే నం· 310లోను, శ్రీరామపురం సర్వే నం· 317, 18లోను, కేశవరాం గ్రామ సర్వే నెంబరు 118/2లోను వ్యాపించి ఉన్నట్లు పేర్కొనడం అయింది· భూమిని ఈ దిగువ వివరించినట్లుగా వర్గీకరించడం కూడ జరిగింది· కుమారపురం గ్రామ సర్వే నం· 318లో 300 ఎకరాలు విస్తీర్ణం ఉంది· దానిని పనికిరాని మెట్ట భూమిగా నిర్ధారించడం అయింది· శ్రీరాంపురం గ్రామ సర్వే నం· 317లో 29 ఎకరాల 3 సెంట్లు విస్తీర్ణం ఉంది· దానిని పనికి రానిదిగా నిర్ధారించలేదు· శ్రీరామపురం గ్రామ సర్వే నెం· 318లో 16 ఎకరాల 58 సెంట్లు విస్తీర్ణము ఉంది· దానిని పనికి రానిదిగా నిర్ధారించలేదు· కేశవరం గ్రామ సర్వే నం· 118/2లో 237 ఎకరాలు 5 సెంట్లు విస్తీర్ణం ఉంది· దానిని పనికిరాని మెట్ట భూమిగా నిర్ధారించడం అయింది· 1991 ఆగస్టు మాసము ఒక ప్రక్క పైన పేర్కొనబడిన భూమిలో ఉన్న సరుగుడు చెట్లను పడగొట్టి తీసుకుపోవడానికి పిటిషనరులు శ్రీ కొల్లపూడి రత్తయ్య ఇతరులు ప్రయత్నించగా మరో ప్రక్క భూములు లేని స్థానిక ప్రజలు ఈ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించారు· అందుచేత గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది·

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన 30 సెప్టెంబరు, 1991. 1337
విషయములు: (1) విశాఖపట్టణం జిల్లాలోని, కొన్ని
గ్రామాలలో ప్రభుత్వ బంజరు భూమిని భూస్వాములు
ఆక్రమించుకొనుటను గురించి.

గ్రామంలోని ఉద్రిక్తతను తగ్గించడానికై నర్సీపట్టణం రెవిన్యూ డివిజన్ అధికారి క్రిమినల్ ప్రొసీజర్ కోడు 144/2 క్రింద ఉత్తరువులు జారీ చేశారు. సదరు భూమిలో ఉన్న సరుగుడు చెట్లతో సహా సదరు ఆస్తిని జప్తు చేయడానికి పాయకరావుపేట మండల రెవిన్యూ అధికారికి అధికారం ఇస్తూ క్రిమినల్ ప్రొసీజరు కోడులోని 146 విభాగము క్రింద ఆయన ఉత్తరువులు జారీ చేశారు. శ్రీ కొల్లపూడి రత్తయ్య ఇతరులు దాఖలుచేసిన రివిజన్ పిటిషన్ ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ కేసును 5-10-1991న అంతిమ విచారణకు వాయిదా వేయడమైనది. తప్పకుండా 5-10-1991న ఒక నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, ఈ భూముల యొక్క మొత్తం వివరణ మంత్రిగారు మన ముందు ఉంచారు. ఇది వాస్తవంగా ఇనామ్ ఎబాలిషన్ చట్టము ప్రకారంగా లేదు. ఈనాడు ఉన్నటువంటి మిగులు భూముల చట్ట ప్రకారంగా కూడ ఏ విధంగా పరిశోధించినప్పటికిని ఇప్పుడు ఏదైతే భూమి కావాలని కోరుతూ ఉన్నాడో అయనకి అర్హత లేదు. అర్హత లేనటువంటి భూమిని 600 ఎకరాల భూమిని ఇంకా తిరిగి అయనకి తిరిగి కట్టబెడదాము అనే ఉద్దేశంతో 22 సంవత్సరాలుగా పెండింగు ఉన్నటువంటి కేసును సరే ఇప్పటికైనా ఏదో 5-10-1991 నాడు హూర్తి చేస్తాము అంటున్నారు. 5-10-1991 నాడు హూర్తి చేసే దాంట్లో కూడ మొత్తం భూమిని స్వాధీనం చేసుకొని భూమి లేనటువంటి పేదలకు పంచడానికి ప్రభుత్వం సిద్ధముగా ఉందా?

శ్రీ ఎం. ఓంకార్:– కీలకమైన సమస్య సర్ ఇది. నాది మూడు ఉపప్రశ్నలే. మొదటిది వేస్టు లాండుకి అయితే గుంటూరు జిల్లా నుంచి ఇంత పెద్ద భూస్వాములు వచ్చి హైకోర్టు నుంచి ఇక్కడ దాకా ఎందుకు పోరుతున్నారండి. పనికి రానిది అయితే చాలు: ప్రభుత్వ దృష్టిలో ఒకటి పనికి రాకుండా పోతే అనుభవించే వాడికి పనికి వస్తుంది. రెండవది ఏమిటంటే ప్రజలు, అక్కడ భూమిలేనటువంటి పేదవారు వచ్చి భూస్వామి అక్రమంగా దాంట్లో ఉన్న సంపదను తీసుకొని పోతున్నాడు అని ఎదిరించే దాకా ప్రభుత్వం కళ్లు తెరవదు అన్న మాట. పైగా దానికి కూడ ఏమీ చేశారు? ప్రభుత్వం స్వాధీనంలో పెట్టుకుంది అయితే 86లో వాళ్లకు ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేశారు? ఈ రోజు వరకు మీరు దానిని స్వాధీనం చేసుకోకుండా రైతులు తిరగ బడ్డందుకు మీరు మెచ్చుకుని భూమిని స్వాధీనం చేసుకునే బదులుగా దానిని ఏదో 142 క్రింద కోర్టు వారెంటు జారీ చేయించడం పైగా ఈ రోజు వరకు దానిని తొలగించకుండా ఉంచడం మంచిది కాదు. మీరు నిర్దుష్టముగా మాకు ఇవ్వండి. భూమిని స్వాధీనం చేసుకోండి. వారిని బే దఖలు చేయండి.

శ్రీ కె. నూకరాజు:– అధ్యక్షా, ప్రభుత్వము వారు ఆ భూమిని స్వాధీనం చేసుకునే లోపల ప్రస్తుతం ఆ భూమిలో సరుగుడు తోటలు మొదలైనటువంటి వృక్షాలు ఉన్నాయి కాబట్టి వాటిని భూస్వాములు ఈ లోపులో దౌర్జన్యముగా అవి అపహరించుకుపోయేందుకు అవకాశం ఉంది కాబట్టి మన కలెక్టరుగారి ద్వారా ఆ భూమిలోనికి వారు ప్రవేశించకుండా నిబంధన ఏర్పాటు చేయాలి. అక్కడ ఉన్నటువంటి స్థానికమైనటువంటి రైతులు ముఖ్యంగా

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (2) రాష్ట్రములోని చెరకు రైతులకు కొనుగోలు పన్ను చెల్లింపును గూర్చి. ఆ సదుపాయాన్ని ప్రైవేటు యూనిట్ల క్రింద గల రైతులకు కూడా విస్తరింప జేయుటను గూర్చి.

మత్స్య కార్మికులు, వాడ బల్లలు ఉన్నారు. వారిని అనేక విధాలుగా వారు బాధలు పెట్టేసి రాత్రికి రాత్రి లారీల మీద ట్రాక్టర్ల మీద ఈ సరుగుడు కర్రలు పట్టుకు పోతున్నారు.

శ్రీ సిపాచ్. విరల్‌రెడ్డి:– ఇప్పుడు 5-10-1991 నాడు విచారణ ఉన్నది అని అన్నారు. నేను కోరేది ఏమిటంటే అప్పుడు 1984లో తిరిగి ఆ రాఘవులకు కబ్జా ఎందుకు కానిచ్చారు? గౌరవనీయులైన ఓంకార్‌గారు చెప్పారు. నేను ప్రత్యేకంగా కోరేది ఏమిటంటే మీరు డిస్‌పోజల్ చేయండి, కేసు డిస్పోజలు చేయకముందే ఆ భూమిని తిరిగి అధీనంలోనికి తీసుకునేందుకు స్పష్టమైన ఆదేశాలు కలెక్టరుకు ఇచ్చి మళ్లీ మీరు డిస్పోజలు చేయండి, కేసు బాగుంటుంది. లేకపోతే హైకోర్టుకి పోయి సేవ్ తెచ్చే ప్రమాదం ఉంటుంది.

డా. డి ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్టుగా సదరు భూమిలో ఉన్న సరుగుడు చెట్లు అన్నిటినీ రెవిన్యూ డివిజనల్ అధికారికి స్వాధీనం చేయడం జరిగినది. తప్పకుండా కేసు డిస్పోజలు కాగానే ఆ భూమిని స్వాధీనం చేసుకుని బీదలకు పంచుతాము. ఇప్పటికే రెవిన్యూ డివిజనల్ అధికారికి ఆదేశాలు ఇచ్చాము. ఆ భూమి ప్రభుత్వ అధీనంలో ఉంది.

(2) రాష్ట్రములోని చెరకు రైతులకు కొనుగోలు పన్ను చెల్లింపును గూర్చి. ఆ సదుపాయాన్ని ప్రైవేటు యూనిట్ల క్రింద గల రైతులకు కూడా విస్తరింప జేయుటను గూర్చి.

శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాద్):– అధ్యక్షా, చాల ఇంపార్టెంటు ఇష్యూ. మూడు రోజుల నుంచి నేను నిరీక్షిస్తున్నాను అధ్యక్షా. ప్రతిసారి పోస్టుపోన్ అవుతూ పోయింది. అధ్యక్షా, పర్చేజీ టాక్సు జీ.ఓ.ఎం.ఎస్. 144 ద్వారా 16 రూపాయల నుంచి 30 రూపాయల వరకు బాగారెడ్డి కమీషన్ రికమెండేషన్ పెన పెంచినారు. అది ఈ సంవత్సరం జనవరి నుంచి ఇస్తామని చెప్పారు. దాని బదులు మేము కోరేది ఏమిటంటే జనవరి బదులు సీజను స్టార్టు అయినప్పటినుంచి అంటే అక్టోబరు 90 నుంచి సీజను ఎండింగు వరకు ఇవ్వాలని, అది ఒకటి. ఇంకొకటి ముఖ్యంగా పర్చేజీ టాక్సు పబ్లిక్ సెక్టారు కంపెనీ కోఆపరేటివ్ సెక్టారులో ఇస్తున్నారు. దానితోబాటు ఈ ప్రయివేటు సెక్టారు షుగరు ఫ్యాక్టరీలలో మరి ఖందసారి షుగర్ ఫ్యాక్టరీలలో కూడ ఇది వర్తింప చేయాలి. ఎందుకంటే ముఖ్యంగా రైతులు మొత్తం రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా షుగర్‌కేన్ సమస్యలు ఇవే ఉన్నాయి. మరి ఈ బాగారెడ్డి కమీషన్ రికమెండేషన్సు దాని లాభాలు అందరికి వర్తించాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే షుగర్‌కేన్ కల్టివేటరు మా ప్రాంతంలో ముఖ్యంగా మెదక్ జిల్లాలో గాని రాష్ట్రంలో గాని ఎన్నో విధాల మేము ఏజిటేషను చేసినాము. ధరలు పెంచాలని ఆ తరువాత సౌకర్యాలు ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని ఎన్నో ఏజిటేషనులు చేసి వేలాది రైతులము మేము ఇక్కడకి వచ్చినా కూడ అప్పటి ముఖ్యమంత్రి వివేకానందస్వామి గెటప్‌లో ఉన్న ముఖ్యమంత్రి చెవులకు రుమాలు కట్టుకుని ఉన్న ముఖ్యమంత్రి మా సినాదాలు వినలేదు. మాకు టైము ఇవ్వలేదు. మా సమస్యలు సాల్వు చేయలేదు కనుక ఇప్పుడు మన ప్రభుత్వం ఉంది, మంత్రిగారు పెద్దలు జానీగారు ఎన్నో

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన 30 సెప్టెంబరు, 1991 · 1339
విషయములు: (2) రాష్ట్రములోని చెరకు రైతులకు
కొనుగోలు పన్ను చెల్లింపును గూర్చి· ఆ సదుపాయాన్ని
ప్రైవేటు యూనిట్ల క్రింద గల రైతులకు కూడా –
విస్తరింప జేయుటను గూర్చి·

సౌకర్యాలు కల్పిస్తూ ఉన్నారు, దానితోబాటు ఈ సౌకర్యం కూడ కల్పించి ముఖ్యంగా ఈ సంవత్సరం షుగర్‌కేన్ రైతుల డిపాజిట్ను ఏవైతే ఉన్నాయో, ఇవ్వవలసిన డబ్బు ఏదైతే ఉన్నదో దానికి నిజాము షుగర్ ఫ్యాక్టరీ వాళ్ళు షేర్సు కొనాలి అని బలవంతం కూడ చేస్తూ ఉన్నారు· మంత్రిగారికి మీ ద్వారా మనవిచేస్తూ ఉన్నాను· ఈ సంవత్సరం షేర్స్ కొనమని బలవంతం పెట్టవద్దు· రైతులకు డబ్బు వాపస్ చేయాలని ఎం·డి· గారికి ఆర్డర్స్ ఇవ్వాలి· ఇందులో రూ· 8లు ఎక్సెస్ వస్తున్నది· అందులో రూ· 5లు రోడ్స్ డెవలప్‌మెంట్ కొరకు ఇచ్చారు· రూ· 3లు సోషల్ ఎకనామిక్ డెవలప్‌మెంట్, వోగ్యామ్ కొరకు అని ఇచ్చారు· ఈ వోగ్యామ్స్‌లో ముఖ్యంగా ఈ జోనల్ ఏరియాలో రోడ్స్ డెవలప్‌మెంట్ కొరకు గత 7 సంవత్సరాలలో గతించిన ప్రభుత్వం ఎప్పుడు ఫండ్స్ అలాట్ చేయలేదు· రోడ్స్ డెవలప్ కాలేదు· ఈ రోడ్స్ డెవలప్‌మెంట్ కానందుకు బ్యాక్‌లాగ్ ఎంతో వున్నది· ఆ 7 సంవత్సరాల నుంచీ ఇవ్వని డబ్బు అంతా ఇప్పుడు మరల ఆ షుగర్ కేన్ క్రింద ఈ ప్రాంతాలకు అలాట్ చేసి ఈ జోనల్ ఏరియాలో వున్న రోడ్స్ అన్నీ బాగు చేయించాలని, రైతులకు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను·

శ్రీ కె· రత్నాకర్‌రావు (బుగ్గారం):– అధ్యక్షా, మా నియోజక వర్గం దగ్గర ముత్యం పేటలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ వున్నది· మరి ఇక్కడ పర్‌ఛేజింగ్ టాక్స్ క్రింద రూ· 16ల నుంచి రూ· 30లు యివ్వాలని బాగారెడ్డి కమిటీ సిఫారస్ చేసింది· ఇది గాకుండా జనవరి నుంచి చెరకు ఇస్తున్న వాళ్లనే పర్‌చేజింగ్ టాక్స్ ఇస్తున్నారు· జనవరి కన్నా ముందు గానుగ ఆడడానికి తీసుకువచ్చిన రైతులకు ఈ టాక్స్ యివ్వడం లేదు· అందుచేత మొదటి నుంచీ కూడా ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను· షేర్లు కొనమని ఒత్తిడి చేస్తున్నారు· రూ· 35 లక్షల షేర్లు కొనమంటున్నారు· కొనడానికి రైతులు సిద్ధంగా వున్నారు· కేవలం ముత్యంపేటలో వున్న షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించినంత వరకు· దీనికి సంబంధించిన షుగర్ ఫ్యాక్టరీలు ఎన్నో వున్నాయి· ఆ నష్టం మా మీద పెట్టవద్దనే కోరిక ఆ రైతులకు వున్నది· రెండవది మా ప్రాంతంలో రోడ్లు అన్నీ చెడి పోయాయి· రూ· 40 లక్షలు, రూ· 50 లక్షలు ప్రభుత్వం దగ్గర వున్నది· ఆ నిధులు కూడా మా ప్రాంతంలో ఖర్చు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను· ఈ విషయంలో కలెక్టర్‌గారికి ఉత్తరాలు వ్రాసామని చెప్పారు· కానీ ఇప్పటి వరకు కలెక్టర్‌గారు ఆ మీటింగ్‌కు శాసన సభ్యులను పిలవడం లేదు· దయచేసి మమ్మలను కూడా ఆ మీటింగ్‌కు పిలవడానికి ఒక వుత్తరం వ్రాయవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ ఎ· విఠల్‌రెడ్డి (రామాయంపేట):– అధ్యక్షా, ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ యూనిట్ నా నియోజక వర్గం మంబోజ్‌పల్లిలో వున్నది· అక్కడ చెరకు రైతులకు 11 వేల ఎకరాలకు అగ్రిమెంట్ చేసుకున్న తరువాత కూడా వారికి ఇప్పటికీ లోన్ యివ్వలేదు· మరి హార్‌వెస్టింగ్ సీజన్ అక్టోబర్ 10వ తేదీ నుంచి అంటున్నారు· మరి రైతులకు చాలా ఇబ్బందిగా వున్నది· ఇక ముందు అయినా అలా జరగకుండా మాడాలని ప్రత్యేకంగా చక్కెర పరిశ్రమల శాఖా మాత్యుల వారిని కోరుతున్నాను· అదే విధంగా ఇంతకు ముందు వున్న టాక్స్ 15 ప్లస్ 6కు డబ్బు చెల్లించకుండా దానిని షేర్ అమౌంట్ క్రింద కొనుక్కోవాలనే

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు. (2) రాష్ట్రములోని చెరకు రైతులకు కొనుగోలు పన్ను చెల్లింపును గూర్చి. ఆ సదుపాయాన్ని ప్రైవేటు యూనిట్లు క్రింద గల రైతులకు కూడా విస్తరింప జేయుటను గూర్చి.

మాట అంటున్నారు. ఫర్టిలైజర్స్ కొని రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారు మరి కెపాసిటీని పెంచమంటే 5 సంవత్సరాల వరకు పెంచడం జరగదు అంటున్నారు. 11 వేల ఎకరాలకు అగ్రిమెంట్ అయి వున్నది. కానీ క్రష్ అయ్యేది అనుమానాస్పదంగా వున్నది. అందుచేత దీని కెపాసిటీ పెంచాలని ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ పి. రామయ్య (నిడుమోలు).– అధ్యక్షా, మంత్రిగారు కొంచెము శ్రద్ధతో పరిశీలించి సూచన చేయవలసిన అవసరం వున్నది. చెరకు రైతుల బాగోగుల గురించి, పరిశ్రమల బాగోగుల గురించి ప్రభుత్వం బాగారెడ్డి కమీషన్‌ను వేసింది. కానీ నేను బాగారెడ్డి కమీషన్ చేసిన సిఫారసులనన్నిటినీ చెప్పడం లేదు. పర్‌చేజ్ టాక్స్ గురించి మాత్రమే నేను ఇక్కడ ప్రస్తావిస్తాను ఇంతకు ముందు పర్‌చేజ్ టాక్స్ రూ. 16లు వుండేది. ఆ రూ. 16లలో రూ. 10లు మాత్రమే చెరకు తోలే రైతులకు ఇస్తూ వుండే వారు. 1990–91వ సంవత్సరం సీజన్‌కు గాను ఆ రూ. 16లను రూ. 30లకు పెంచాలి అందులో ఆ పెరిగిన రూ 14లలో రూ. 6లు అంతకు ముందు చెల్లిస్తున్న ఆ రూ. 10 లతో కలిసి రూ. 16లు 1990–91వ సంవత్సరం సీజన్‌కు ఈ ఫ్యాక్టరీల నుంచి కేను గ్రోయర్స్‌కు టాక్స్ చెల్లించాలని బాగారెడ్డి కమీషన్ సిఫారసు చేసింది. ఈ సిఫారసులు అన్నిటినీ కూడా ప్రభుత్వం ఆమోదించింది. దానికి అనుకూలంగానే 1990వ సంవత్సరం నవంబర్ నెలలో సవరణ చట్టాన్ని ప్రభుత్వం తేసుకువచ్చింది. కానీ ఆర్డర్ యివ్వడంలో పొరపాటు జరిగింది. ఆ ఆర్డర్‌ను ఇప్పుడు మార్చవలసిన అవసరం వున్నది. ఆ 1990వ సంవత్సరం నవంబర్ 10వ తేదీ అనేది గాకుండా సీజను ప్రారంభం నుంచే 9వ తేదీ వరకు తోలిన చెరకుకు కూడా టాక్స్ వర్తించేటట్లు ఆ జీ.ఓ.ను సవరించ వలసిన అవసరం వున్నది. ప్రత్యేకించి రైతులు షుగర్ మినిస్టర్ గారికి రిప్రజెంటేషన్స్ ఇచ్చారు కాబట్టి వారు పరిశీలిస్తామని చెప్పారు. తప్పనిసరిగా సానుభూతితో పరిశీలించి 9వ తేదీ వరకు కూడా దీనిని వర్తింప చేయాలి. లేకపోతే 9వ తేదీకి ముందు తోలిన రైతులు ఏమి పాపం చేశారో అర్థం కావడం లేదు. అందువలన ఆ వివక్షతను ప్రభుత్వం సవరించవలసిన అవసరం వున్నది. కృష్ణా జిల్లాలో ఒక్క లక్ష్మీపురం రైతులకే 33 వేల టన్నుల చెరకుకు పర్‌చేజింగ్ టాక్స్ ఈ జీ.ఓ. క్రిందకు రాకుండా పోయింది. ఉయ్యూరు ఫ్యాక్టరీలో 2 లక్షల టన్నుల చెరకుకు పర్‌చేజింగ్ టాక్స్ వర్తింప చేయకుండా పోయారు. అలాగే హనుమాన్ జంక్షన్‌లో 25 వేల టన్నుల చెరకుకు టాక్స్ వర్తించకుండా పోయింది. అందు వలన ఈ వివక్షతను ప్రభుత్వం సవరించాలని, సీజను నుంచి 9వ తేదీ వరకు అనేది ఆ జీ.ఓ.లో చేర్చాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను రెండవ అంశము ఈ ఫ్యాక్టరీ ప్రాంతాలకు రోడ్లు మరమ్మత్తు, చెరకు సాగు అభివృద్ధి, తరువాత సాంఘిక కార్య క్రమాలు షేరీ కోసం దీనిలో నుంచి రూ. 8లు కోఆపరేటివ్ ఫ్యాక్టరీలకు, ప్రభుత్వ
10 30 ఫ్యాక్టరీలకు ఇస్తున్నారని జీ.ఓ.లో వున్నది. అసలు ప్రైవేటు ఫ్యాక్టరీలు ఉండే ఏరియాల
ఉ. లోని రోడ్లు అన్నీ సజావుగా, బ్రహ్మాండముగా ఉన్నాయని ప్రభుత్వం ఏమైనా భావిస్తోందో ఏమిటో అర్థం కావడం లేదు. కాబట్టి, దానిని కూడా సవరించి అది ప్రైవేటు ఫ్యాక్టరీల ఏరియాలలో వర్తింపజేసే పద్ధతిగా ఆ రోడ్లు బాగు చేసే దానికి, సాంఘిక కార్యక్రమాలు నిర్వర్తించే దానికోసం రూ 8 ఇచ్చేటటువంటిది ప్రైవేటు ఫ్యాక్టరీల ఏరియాలలో కూడా

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన 30 సెప్టెంబరు, 1991. 1341
విషయములు: (2) రాష్ట్రములోని చెరకు రైతులకు
కొనుగోలు పన్ను చెల్లింపును గూర్చి. ఆ సదుపాయాన్ని
పెరిఫెరీ యూనిట్ల క్రింద గల రైతులకు కూడా
విస్తరింప జేయుటను గూర్చి.

వర్తింపచేయాలని నేను కోరుతూ ఈ రెండు విషయాలు ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రమాకాంత్ (బోధన్):– అధ్యక్షా, ఈ పర్చేజ్ టాక్స్ ఎదయితే ఉందో మరి ఎస్.ఎస్.ఎఫ్. యూనిట్స్‌లో యిస్తున్నట్లుగా ఖండసారి పరిధిలో ఉన్నటువంటి రైతులకు కూడా లభించేటట్లు నిర్ణయం తీసుకొని వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఖండసారి పరిధిలో ఉన్నటువంటి రైతులకు కూడా ఈ పర్చేజ్ టాక్స్ లభించే విధముగా మార్పు తీసుకురావలసిన అవసరం ఉంది. అదే విధంగా జనవరి 1వ తేదీన జరూ చేసిన జీ.ఓ. ప్రకారంగా పెండింగులోవుంటే పర్చేజ్ టాక్సును ఆ జీ.ఓ. ఇవ్వక ముందు నుంచే రైతులకు లబించేటట్లుగా మరి ఆ జీ.ఓ.లో పేర్కొన్నారు. అట్లా కాకుండా గ సంవత్సరం సీజన్‌లో చెప్పినటువంటి చెరకు రైతులకు ఈ మార్పినది, వారికి ఏదయితే డిఫరెన్స్ ఎమౌంట్ ఉందో అది అందరికీ లభ్యం అయ్యేటట్లుగా చూడవలసిన అవసరం ఉంది. అదే విధంగా గత సీజన్‌లో -- సూర్య, ప్రభాకర్, గత సంవత్సరములో సప్లయి చేసిన రైతులకు ఈ ఎమౌంట్ ఇంతవరకు పేమెంట్ చేయకుండా ఈ బోధన్ ఎస్.ఎస్.ఎఫ్. పరిధిలో ఉన్నటువంటి రైతులకు ఈ ఎమౌంట్ ఇంకా పేమెంట్ చేయకుండా ఆపారు. దానిని పే చేయవలసిన అవసరం ఉంది. వచ్చే సెప్ 9వ తారీఖు నుంచి క్రషింగ్ సీజన్ స్టార్ట్ అవుతుంది. మరి ఆ టైమ్‌కు ఎస్.ఎస్ ఎఫ్. అక్కడ బోధన్ పరిధిలో ఉన్నటువంటి రైతులకు డిఫరెన్స్ ఎమౌంట్ ప్లస్ రూ. 15 ఎమౌంట్ డ్యూగా ఉంది. దానిని చెల్లించవలసిన అవసరం ఉంది. అక్కడ రైతులు చాలా బాధపడుతున్నారు. మరి సీజన్ స్టార్ట్ అయ్యే లోపల వారికి చెల్లించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిపాన్ వితల్‌రెడ్డి:– ఇది పర్చేజ్ టాక్స్‌కు సంబంధించిన విషయం. అప్పటి గవర్నమెంట్, మాజీ గవర్నమెంట్ నాన్ – జోన్, జోన్‌లో ఉన్న ఖండసారి పరిశ్రమలకు పర్చేజ్ టాక్స్ రూ. 10 రైతులకు ఇచ్చినట్లయితే మేము మీనహాయిస్తామని ప్రకటించడం జరిగింది. దాని ప్రకారంగా మళ్లీ ఈ ప్రభుత్వం రూ 10 వసూలు చేయమని మళ్లీ జీ.ఓ. తిరిగి 1989–90లో కూడా రైతులకు ఇచ్చినట్లయితే రూ. 10 మేము వసూలు చేయము. పర్‌చేజ్ టాక్స్ అన్నారు. రైతులకు ఇచ్చినారు. వారి బిల్లులలో ఇవ్వడం జరిగింది. మళ్లీ దానిని తిరిగి చెల్లించవలసిన ఇప్పుడు వసూలు చేస్తున్నారు. రెండవది, 1990–91లో కూడా అదే పరిస్థితి ఈ ప్రభుత్వం వచ్చినాక కూడా ప్రకటించారు. మేరు రైతులకు ఇచ్చినట్లయితే మేము ఎగ్జంప్షన్ ఇస్తామని చెప్పారు. ఇప్పుడు ఆ రైతులకు ఇవ్వడం లేదు. ఇంకొకటి అధ్యక్షా – మన బాగారెడ్డిగారి రిపోర్టు ప్రకారం రూ. 30 టాక్స్ అని ప్రకటించారు. అందులోకి వెళ్లి రూ. 16 రైతులకు చెల్లించడం జరిగింది. కాని మళ్లీ రూ. 30 చెల్లించమని వారికి జీ.వో. ఇచ్చారు దీని పర్యవసానంగా నాన్–జోన్‌లో, జోన్‌లో ఉన్న ఖండసారి పరిశ్రమలు మూతపడతాయి. తదుపరి వేల ఎకరాలలోని షుగర్‌కేన్‌ని కాల్చి పెట్టవలసిన పరిస్థితి వస్తుంది. కాబట్టి, మీరు వాగ్దానం చేసిన ప్రకారంగా వెంటనే మీరు జీ.ఓ. ఇష్యూ చేయవలసి ఉంది. ఎగ్జంప్షన్ చేయవలసి ఉన్నది. లేకపోతే నాన్–జోన్, జోన్‌లో ఉన్నటువంటి ఖండసారి పరిశ్రమలు మూతపడినట్లయితే అసలు అక్కడ వేల

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (2) రాష్ట్రములోని చెరకు రైతులకు కొనుగోలు ధరను చెల్లింపును గూర్చి. ఆ సదుపాయాన్ని ప్రైవేటు యూనిట్లు క్రింద గల రైతులకు కూడా విస్తరింప జేయుటను గూర్చి.

ఎకరాలలోనిది టన్నుల కొద్ది కాల్చిపెట్టుకోవలసి వస్తుంది. ఇదీ చాలా ప్రమాదకరంగా ఉన్నది. వారు గవర్నమెంటుకి కూడా లెటర్ వ్రాశారు. మేము ఈ సంవత్సరం నడిపివ్వమని స్పష్టంగా చెప్పారు. కాబట్టి, మంత్రిగారు ఈ జి.ఓ.ల గురించి స్పష్టముగా ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి.ఎస్. చలపతిరావు (ఉయ్యూరు):– అధ్యక్షా, మన రాష్ట్రములో ఉన్న 33 షుగర్ ఫ్యాక్టరీలలో 18 కోఆపరేటివ్ సెక్టార్‌లోను, 8 పబ్లిక్ సెక్టార్‌లోను, 7 ప్రైవేట్ సెక్టార్‌లోను ఉన్నాయి. ఇందులో కోఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్న 18 షుగర్ ఫ్యాక్టరీలకు, పబ్లిక్ సెక్టార్‌లో ఉన్నటువంటి 8 షుగర్ ఫ్యాక్టరీలకు ఎస్సెన్షియల్ పర్పేజ్ టాక్స్ నుంచి రూ. 8లలో ఒక రూ. 5 రోడ్ల క్రింద ఖర్చు పెట్టినట్లయితే టన్నుకు రూ. 3 డెవలప్ మెంటల్ ఏక్టివిటీస్ ఇన్‌క్లూడింగ్ సోషియో ఎకనామిక్ ఏక్టివిటీస్‌కి ఖర్చు చెట్టుకోడానికి మళ్లీ తిరిగి ఆ ఏరియాలో సీ.డీ.ఎస్.కి గాని, ఫ్యాక్టరీకి గాని ప్రభుత్వం ఇస్తుంది. అలాంటిది ఈ ప్రైవేటు ఫ్యాక్టరీల విషయములో మాత్రము వివక్షత చూపించారు. ఈ చెరకు రైతులు అక్కడ కూడా – మాకు కూడా రోడ్లు బాగుపడవలసిన అవసరం, అక్కడ కూడా అభివృద్ధి జరగవలసిన అవసరం ఉందని చెప్పి ప్రభుత్వానికి మనవి చేసుకుంటూ దీనికి అయ్యే ఖర్చు ఈ ఏరియా షుగర్ ఫ్యాక్టరీలకు గాను 25 లక్షల టన్నులకు రూ.8 చొప్పున రూ. 180 లక్షలు అవుతుంది అయితే ఇది ప్రభుత్వం ఉచితముగా ఇచ్చేది కాదు. ఇది ఇన్‌సెన్‌టీవ్ కాదు, సబ్సిడీ కాదు. ఇది రోడ్ల కోసం ఖర్చు పెట్టేది. అక్కడ సోషియో ఎకనామిక్ ఫ్యాక్టార్స్‌కి ఖర్చు పెట్టేది. మేము ఆ ఏరియా డెవలప్ చేసుకోవడానికి మీరు మాకు కూడా సహకరించి, ఈ వివక్షత లేకుండా మీగతా ఫ్యాక్టరీలకు ఇచ్చినట్లే మాకు కూడా అది ఎక్స్‌టెండ్ చేయమని చెప్పి కోరుతూ, తరువాత కేన్ క్రషింగ్ టైమ్ నుంచి కాకుండా ఆ ఎసెన్షియల్ పర్పేజ్ టాక్స్ రూ. 30 చొప్పున జనవరి 10 తేదీ నుంచి అని జి.ఓ. ఇచ్చారు. అది క్రషింగ్ సీజన్ స్టార్ట్ అయినకాడి నుంచి – కొన్ని చోట్ల అక్టోబరులో, కొన్ని చోట్ల నవంబరులో, కొన్ని చోట్ల డిశంబరులో స్టార్ట్ అయినవి. రైతులు అప్పటివరకు, జనవరి 10 వరకు తోలిన రైతులు నష్టపోతారు కాబట్టి ఈ వివక్షత గమనించి రైతులు నష్టపడకుండా ఈ విషయం కూడా పరిశీలించి మంత్రిగారు చెరకు రైతులకు – మనకు తీపి తినిపించే చెరకు రైతులకు చేదు తినిపించవద్దని చెప్పి విజ్ఞప్తి చేసుకుంటూ, మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– నా నియోజకవర్గములో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ఉంది. నాకు ఒక క్వశ్చన్ అడగడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది దాదాపు 7 సంవత్సరాల నుంచి ఏదో పద్ధతిలో మేము అడుగుతూనే ఉన్నాము. వివరకు రూ. 30లకు ఎస్సెన్స్ చేశారు. రూ. 16 పర్‌చేజ్ టాక్స్ మీరు రైతులకు రిటర్న్ చేస్తాము అంటున్నారు. మీగతా రూ. 14 ఏ రూపములో, ఏ విధంగా ఖర్చు పెడతారో ఆ వివరాలు ఇవ్వండి అది ఒకటి. రెండవది, ప్రతి ఫ్యాక్టరీలో ఒక జి.ఓ. ఇష్యూ చేశారు. ఇందులో రోడ్ల కోసం కలక్ట్ చేస్తున్నారు. ఆ డబ్బును సంబంధిత షుగర్ ఫ్యాక్టరీ జోన్‌లోనే ఖర్చు పెట్టాలని జి.ఓ. ఉంది. కాని ఇంతవరకు దానికి

విషయములు. (2) రాష్ట్రములోని చెరకు రైతులకు
కొనుగోలు ధరను చెల్లింపును గూర్చి. ఆ సదుపాయాన్ని
ప్రైవేటు యూనిట్ల క్రింద గల రైతులకు కూడా
విస్తరింప జేయుటను గూర్చి.

భిన్నముగా జనరల్ బడ్జెట్‌లో ఈ ఎమౌంట్ పూల్ చేసి పంచాయితీ రాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్స్ ద్వారా మీరు ఖర్చు చేస్తున్నారు. ఇది షుగర్ ఫ్యాక్టరీ జోన్‌కు భిన్నంగా ఆవలి ప్రాంతాలలో మీరు ఖర్చు పెడుతున్నారు. కాబట్టి, ప్రభుత్వం ఏ విధంగా ఈ డబ్బును ఆ షుగర్ ఫ్యాక్టరీ జోన్‌లోనే ఖర్చు పెట్టడానికి చర్యలు తీసుకుంటుంది? షుగర్ కేన్ సెస్‌లో రోడ్ల మరమ్మత్తు కోసం కేటాయించబడ్డ ఎమౌంట్, అది ఇవ్వబోతున్నారు ఎన్ని రూపాయల్లో అన్నది వారు. రూ 14 ఏరియాతే ఉందో ఆ డబ్బును ఆ సంబంధిత షుగర్ ఫ్యాక్టరీ జోన్‌లోనే ఉన్న రోడ్లను డెవలప్ చేయడానికి ఏ విధంగా ఖర్చు పెడతారు? అది జీ.ఓ. తెస్తారా, లెజిస్లేషన్ తీసుకువస్తారా, మరి ఏవిధంగా చేస్తారో చెప్పాలని మనవి చేస్తున్నాను. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ఎక్స్‌పాండ్ అవుతుంది. కానీ అక్కడ ఉన్నటువంటి అధికారులు ఏమంటున్నారు అంటే ఈ పర్‌చేజ్ టాక్స్, ఏరియాతే రూ. 16 పేమెంట్ చేయాలని, షేర్స్ రూపములో మేము తీసుకుంటామని రైతులకు టోపీ వేసే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి, ఆ ఎక్స్‌పేన్షన్‌కి ఎంత ఖర్చు పెడుతున్నారు. రైతుల దగ్గర షేర్స్ అని మీరు తీసుకోకండి, రైతులకు వెంటనే వాపసు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, నాకు రెండు ముఖ్యమైన సమస్యలు. ఈ పర్చేజ్ 10 40
టాక్స్ అనేది అన్ని ప్రైవేట్, ఇండస్ట్రీస్‌కు వర్తింపజేస్తున్నారా, లేదా? వర్తింపజేయకుంటే ఈ వర్తింపజేసేందుకు చర్యలు తీసుకొంటారా? ఇక రెండవది తెలంగాణా, రాయలసీమ ఖండసారి షుగర్ మానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్‌వారు మా సభ్యులకు ఒక మెమొరాండం ఇచ్చారు. వారు అందులో ఏమన్నారంటే మొదట షుగర్ కేన్ గ్రోయర్స్‌కు 10 రూపాయలు ఇవ్వమంటే ఇచ్చాం, అదేవిధంగా దానిని 16 రూపాయలకు పెంచమంటే అదేవిధంగా చేశాం, అంత డబ్బు ఇచ్చాం, అయితే ఈ బిల్లులు సరిగా పెట్టలేదన్న టెక్నికల్ కారణంచేత ఇవన్నీ మేము ఇవ్వనట్టుగా భావించి మానుంచి మళ్ళీ వసూలు చేయడానికి పూనుకొంటున్నారు ఇలాంటివి జరగనీయవద్దని అన్నారు. ఈ రెండు విషయాలు స్పష్టం చేయండి.

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, చెరకు రైతుల సమస్యల మీద సూచనలు ఇవ్వవలసిందిగా బాగారెడ్డిగారి నాయకత్వాన ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ ప్రభుత్వానికి రిపోర్ట్‌ను ఇస్తూ ప్రధానంగా పర్చేజ్ టాక్స్‌ను పెంచాలని ప్రభుత్వానికి సూచించింది. దానికి అనుగుణంగా మెట్రిక్ టన్నుకు 16 రూపాయలు వసూలు చేస్తున్న దానిని 30 రూపాయలకు పెంచడం జరిగింది. ఇది 10-1-1991 నుంచి అవరణలోకి రావడం జరిగింది. ఫ్యాక్టరీలు కూడా 10-1-1991 నుంచి 30 రూపాయల చొప్పున పర్చేజ్ టాక్స్‌ను ఇస్తున్నాయి. ఏనాటి నుంచి అయితే ఫ్యాక్టరీ దగ్గర నుంచి 30 రూపాయలు పర్చేజ్ టాక్స్ వస్తున్నదో ఆనాటి నుంచే చెరకు సరఫరా చేస్తున్న రైతులకు ఇంతకు ముందు 10 రూపాయలు పర్చేజ్ టాక్స్ రాయితీ ఇస్తుంటే దానిని 16 రూపాయలకు పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అట్లాగే ఈ పెంచిన పర్చేజ్ టాక్స్ 30 రూపాయలలో 16 రూపాయలు రైతుకుపోతే 14 రూపాయలు మిగులుతాయి. అందులో 8 రూపాయలు రైతు సంక్షేమం కొరకు అంటే ఆయా ఫ్యాక్టరీ జోన్లలోగల రోడ్ల నిర్మాణంకోసం

1244 30 సెప్టెంబరు 1991 రూల్ – 30 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు (2) రాష్ట్రములోని చెరకు రైతులకు కొనుగోలు పన్ను చట్టంపరు గూర్చి ఆ సదుపాయాన్ని ప్రైవేటు యూనిట్ల క్రింద గల రైతులకు కూడా విస్తరింప జేయుటను గూర్చి

5 రూపాయలు, 3 రూపాయలు కేవలం రైతు సంక్షేమం కొరకు వెచ్చించడం కోసం కేటాయించడం జరిగింది ఇంకో 5 రూపాయలు రోడ్స్ సెస్ అనేది, కలక్టరుతో ఒక కమిటీని ఏర్పాటుచేసి, సంబంధిత శాసన సభ్యులను కూడా ఇందులో సభ్యులుగా చేసి, వారితో చర్చించి నిర్ణయం తీసుకొన్న పిమ్మట అయా సహకరీల జోనులలో రోడ్లు నిర్మాణం జరగాలని ప్రభుత్వం నిర్ణయించింది మొత్తం ఒక్క రూపాయి మాత్రం రాష్ట్ర ఎక్చ్ఛెకర్ను వస్తుందని మనవిచేస్తున్నాను మొదటి విషయం 10-1-1991కి ముందు కూడా ఈ సీజన్లో ఎవరైతే రైతులు చెరకు సరఫరా చేశారో వారందరికీ పర్చేజ్ టాక్స్ చెల్లించాలని సభ్యులంతా కోరడం జరిగింది ఆ జి ఓ 10-1-1991న ఎచ్చింది కాబట్టి అంతకు వెనక్కి పోయి అమలు చేయడమనేది కష్టతరమని మనవి చేస్తున్నాను అయినా రైతు సంక్షేమం దృష్ట్యా అధికారులతో గత 4, 5 రోజులుగా దీనిపై చర్చ జరుపుతున్నాం. దీనిలో కాస్త లీగల్ వారిడిల్స్ కూడా వున్నాయి కాబట్టి వాటిని కూడా సరిచేసి ఈ కార్యక్రమం చేయడానికి ప్రయత్నిస్తున్నాం అస్యూరెన్స్ మాత్రం ఇవ్వలేను లీగల్ ఒపీనియన్ కూడా తీసుకోవాలి ఇక రెండవది 5 రూపాయలు ఇవ్వడం గురించి అడిగారు నిజాం షుగర్ ఫ్యాక్టరీస్ పరిధిలో వున్న వాటికి మాత్రం ఆ 8 రూపాయలు ఎర్చు పెట్టేందుకు జి ఓ ఇచ్చారు, అలాగే రైతు సంక్షేమం ప్రయోజనాల్ ప్రైవేట్ ఫ్యాక్టరీలకు కూడా ఆ రాయితీని ఎక్స్టెండ్ చేయాలన్నారు నేను తమ ద్వారా తెలియజేసేది ఏమిటంటే ప్రభుత్వ యాజమాన్యంలో వున్న ఫ్యాక్టరీల విషయం తీసుకొంటే వాటిని ప్రభుత్వం ఎక్కువ కేపిటల్ చెల్లి నడుపుతోంది కాబట్టి, ఆ ఫ్యాక్టరీలను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం ఇచ్చే రాయితీ గతంలో ఫ్యాక్టరీలకు ఎంతో ఆ రాయితీ కన్నడ ఇవ్వడం జరిగింది ఈ రాయితీ ప్రైవేట్ ఫ్యాక్టరీల విషయానికొస్తే ఈ బాధ్యతను వారి యాజమాన్యమే వహించాలని తెలియ చేస్తున్నాను

శ్రీ ఎ రంగారెడ్డి (చేవెళ్ల) – అధ్యక్షా, మంత్రిగారు జవాబు చెపుతూ 10-1-1991 అనంతరం సరఫరా చేసిన రైతులకు 16 రూపాయలు, అంతకు ముందు సరఫరా చేసిన రైతులకు 10 రూపాయలు ఇస్తున్నామంటున్నారు అలాకాకుండా అందరికీ కామన్ పేపర్ 16 రూపాయలు ఇస్తే బాగుంటుంది. అంతేకాక జి ఓ ఇచ్చినప్పటి నుంచి ఇంప్లిమెంటేషన్ డిఫరెన్షియల్ ఎమవుంట్ గురించి చెప్పలేదు సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి రాయితీ ఇచ్చినట్లయితే రైతులకు రాయితీ ఇచ్చినట్టు అవుతుంది సీజన్ అక్టోబర్ నుంచి ప్రారంభమైంది కాబట్టి జనవరి నుంచి మేరు జి ఓ. ఇస్తే అంటే 5 మాసాల తరువాత ఇచ్చినందున రైతులకు నష్టం చేసినవారు అవుతున్నారు. అలాకాకుండా సీజన్ ప్రారంభమైన నాటినుంచి ఇస్తే బాగుంటుంది. అంతేకాకుండా రాష్ట్రంలో వున్న ఎన్ ఎస్ ఎఫ్., ఆంధ్ర షుగర్స్ వంటి మేజర్ పబ్లిక్ సెక్టార్ ఫ్యాక్టరీలే కాకుండా అనేక ఖండసారి ఫ్యాక్టరీలు ఉన్నాయి ఆ ఫ్యాక్టరీలవారు రైతులను దోపిడీ చేస్తున్నారు అందు వల్ల నిజాం షుగర్ ఫ్యాక్టరీకి ఏదైతే రాయితీ ఇచ్చారో అదేవిధంగా ఖండసారి కర్మాగారాలకు కూడా ఇవ్వి రైతాంగాన్ని ఆదుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ మహమ్మద్ జానీ:– ఇందారెడ్డిగారు అడిగిన అంశానికి సమాధానం చెప్పాను· ఇందులో లీగల్ హార్డిల్స్ ఉన్నాయి· 10–1–1991న జి·ఓ· ఇస్తే అంతకు ముందే అంటే అక్టోబర్ నుంచే సీజన్ ప్రారంభమైన విషయం ప్రభుత్వానికి తెలుసు· వారందరికీ అందించాలంటే లీగల్ హార్డిల్స్ తొలగించే ప్రయత్నం చేస్తున్నాం· 10–1–1991న జి·ఓ· ఇవ్వడం జరిగింది· ఎనాక్ట్మెంట్ 10–11–1990న జరిగింది· నోటిఫికేషన్‌లో మార్పు చేయాలంటే లీగల్ ఎడ్వయిజ్ కూడా తీసుకోవలసిన బాధ్యత ఉంది·

శ్రీ పి· ఇందారెడ్డి:– లీగల్ హార్డిల్స్ ఏమీ లేవు· కామన్ ప్రైస్ 16 రూపాయలు ఇచ్చినందువల్ల లీగల్ హార్డిల్స్ రావు· లీగల్ హార్డిల్స్ అని రైతాంగానికి ధ్వనించకుండా చేస్తే ఎట్లా? కంపెనీల యజమానులకు మేలుచేసే బదులు రైతాంగానికి మేలు చేయాలంటున్నాం·

శ్రీ మహమ్మద్ జానీ:– నేను ఎడ్వకేట్‌ను కాను, అందువల్ల లీగల్ అడ్వయిజ్ తీసుకుంటామనే మాట తమ ద్వారా మనవిచేస్తున్నాను·

శ్రీ జె· రత్నాకర్‌రావు:– అధ్యక్షా, మా దగ్గర ముత్యంపేటలో వున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీ 12,500 టన్నుల చెరకు గానుగ ఆడిస్తుంది· దాని కెపాసిటీని 25,000 టన్నులకు పెంచుతామన్నారు· అందుకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో డబ్బు కేటాయించారా? ఇక అక్కడి రైతులు కంపెనీలో షేర్స్ కొనేందుకు సిద్ధంగా వున్నారు· అక్కడ వున్న రైతులకే దానిని పరిమితంచేసి వారికి షేర్స్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని అడుగుతున్నాను·

శ్రీ మహమ్మద్ జానీ:– రత్నాకర్‌రావుగారు చెప్పినట్టు వారి నియోజకవర్గంలో వున్న మెట్‌పల్లి షుగర్ ఫ్యాక్టరీ ఎక్స్‌పాన్షన్ కొరకు కార్యక్రమం జరుగుతున్నది· దాని కెపాసిటీని పెంచేందుకు నీజాం షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం కార్యక్రమం తీసుకోవడం జరిగింది· ఇక ఎన్‌హేన్స్ చేసిన పర్చేజ్ టాక్స్‌ను రైతులకు ఇవ్వడంలేదు కాని వారినుంచి షేర్ కేపిటల్ అడుగుతున్నారనే మాట వారు చెప్పారు· అది ఎక్స్‌పాన్షన్ అవుతున్నదీ కాబట్టి, చాలా హ్యాజ్ ఎమవుంట్‌తో కూడుకొన్నది కాబట్టి రైతులు కూడా భాగస్వాములు కావాలన్న ఉద్దేశంతో వారిని యాజమాన్యం షేర్స్ కొనాలని అడగడం వాస్తవమే· ఇది రైతుల లీదర్శీకి సంబంధించిన సమస్య· కంపల్షన్ లేదు· వారు కూడా తోడ్పడాలని మాత్రం చెపుతున్నాం·

శ్రీ పి· రామయ్య:– ఇక్కడ రెండు విషయాలు వున్నాయి· 'మేము చెప్పిన విషయాలు న్యాయం' అని ఆయన మనసులో ఉంది· కాని ఇక్కడ తీరకాసు పెట్టి కూర్చున్నారు· 19–11–1990న ఎనాక్ట్మెంట్ జరిగింది· అనాటి నుంచి వర్తింపజేయాలని వారికి తెలుసు· అయితే తరువాత జి·ఓ· ఇచ్చింది 10–1–1990 నుంచి అన్నారు· ఇది ఎక్కడి వివక్షత? అసలు సీజన్ ప్రారంభం నుంచి వారికి ఇవ్వాలన్నది మర్చిపోతున్నారు· దీనిని సరిదిద్దాలి· వారు చేసిన పొరపాటుకు రైతాంగం నష్టపోవాలనడం ఏమిటి? వారు లీగల్ పాయింట్ అంటున్నారు· ఇక పంచదార లెవీ ధర నిర్ణయించేటప్పుడు పర్చేజ్ టాక్స్‌ను దృష్టిలో పెట్టుకొని నిర్ణయించడం జరుగుతుంది· ప్రైగా సీజన్ అంతటికీ ఇది వర్తించేట్టు నిర్ణయించబడుతుంది· అందువల్ల మంత్రిగారు దానిని కూడా దృష్టిలో పెట్టుకొని అందరు రైతులకు ఒకేవిధంగా ఇచ్చేట్టు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను·

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు: (2) రాష్ట్రములోని చెరకు రైతులకు కొనుగోలు పన్ను చెల్లింపును గూర్చి. ఆ సదుపాయాన్ని ప్రైవేటు యూనిట్ల క్రింద గల రైతులకు కూడా విస్తరింప జేయుటను గూర్చి.

0.50

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– సీజన్ ప్రారంభం నుంచి ఇవ్వండి.

శ్రీ పి. రామయ్య:– 10–1–1991 నుంచి ఏమిటండి?

శ్రీ మహ్మద్ జానీ:– అధ్యక్షా, నేను ఇంద్రారెడ్డిగారికి చెప్పాను. వారి అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– సీజన్ మొదటి నుంచి రైతుకు న్యాయం జరుగుతుంది.

శ్రీ మహ్మద్ జానీ:– 10–1–1991 నుంచి జి.ఓ. ఇష్యూ చేశారు. రూ. 30 పర్చేజ్ టాక్సు వసూలు చేస్తున్నాము. వారు ఇస్తే గాని మేము ఇవ్వడానికి వీలులేదు. దీ. 10–1–1991 నుంచి గవర్నమెంటు వసూలు చేస్తున్నది. ఆ డేట్ నుంచి అదనంగా రైతులకు యివ్వడానికి ఇప్పుడు నిర్ణయం తీసుకున్నది. ముందుకు వెళ్లాలంటే యీ జి.ఓ.ను సవరణ చేయాల్సి వుంటుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మంత్రిగారిని కోరేది ఏమిటంటే, 1977–78లో 237 ఖండ సారి ఫ్యాక్టరీలు వుండగా కేవలం 52 మాత్రమే నడుస్తున్నాయి. అవి నష్టపడుతున్నాయి. మూతపడిపోతున్నాయి. అక్కడి ప్రాంతంలో వుండే రైతులకు ఇబ్బంది కలుగుతుంది. 16 రూపాయలు పర్చేజ్ టాక్సు వుందో దానిలో 10 రూపాయలు అప్పుడు చెల్లించారు. రూ. 30 నుంచి రూ. 16 వరకు చెల్లించారు. యివన్నీ గవర్నమెంటుకు పే చేయాలంటే ఖందసారి ఫ్యాక్టరీలు మూతపడే పరిస్థితి వున్నది. యీ ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? 'మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు'గా వుంది. మూసివేస్తే రైతులకు నష్టం – నడిపించాలంటే యజమానులకు నష్టం – మూస్తే మూడు నష్టం, నడివిస్తే ఆరు నష్టం. రాయితీలు ఏవి అయితే ఇచ్చారో అవి కలకు్ట చేయకుండా వుండాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎస్యూరెన్సు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ జానీ:– ఖందసారి ఫ్యాక్టరీ సబ్జెక్టు వేరు. ఎందుకంటే, వారికి చాలా రాయితీలుంటాయి. లెవీ కూడా వుండదు. మిగతా కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు, పబ్లిక్ సెక్టార్ ఫ్యాక్టరీస్ వగ్రైరా వారు లెవీ యివ్వాలి. వారికి, వీరికి ఫంక్షనింగులో చాలా తేడా వున్నది. వీరికి యిచ్చే రాయితీలు యివ్వాలంటే అక్కడికీ, అవుట్‌స్టెడ్ ఫ్యాక్టరీ జోన్ వున్నా ఖందసారి ఫ్యాక్టరీకి ఇవి ఇస్తున్నాము. ఇన్‌స్టెడ్ జోన్ ఆఫ్‌ది ఫ్యాక్టరీ. వాటికి మాత్రం ఇవ్వడం లేదని తెలియజేస్తున్నాను. అవుట్‌స్టెడ్ వారికి ఇస్తున్నాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఖందసారి ఫ్యాక్టరీలు మూతపడతాయి.

శ్రీ పి. నారాయణరెడ్డి (మెదక్):– ఇది మునిసిపల్ శాఖకు సంబంధించింది. 304 నోటీసు.....

మిస్టర్ స్పీకర్:– నో... నో... The matter is over. The basic point is, we must hear what is going on in the House.

శ్రీ పి· నర్సింహారెడ్డి:– ఖందసారి ఫ్యాక్టరీస్ తరఫున చాలా వకాలత్ చేస్తున్నారు· వారు యిచ్చిన మెమోరాండంలో వ్రాసింది వున్నది – 10 రూపాయలు యిచ్చినా రైతులకు యివ్వలేదు అని, బోగస్ పేమెంటు చేస్తున్నారు అని దానికి సమర్పిస్తున్నారు మా ప్రతిపక్ష సభ్యులు· చాలా శోచనీయమైన విషయం అని మంత్రిగారితో మనవి చేస్తున్నాను· గత సంవత్సరం ప్రభుత్వం వారే ఇచ్చింది· లోకల్ జోన్ ఏరియాలో రోడ్స్ సెలెక్షన్ చేసేటప్పుడు కలక్టరు దగ్గర ఎం·ఎల్·ఏస్ మెంబరుగా వుండి, సెలెక్షన్‌లో పార్టిసిపేట్ చేస్తారని వారే ఇచ్చారు· అటువంటి ఆర్డర్స్ రాలేదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను· అటువంటి ఆర్డర్స్ కలక్టరుకు పంపిస్తారా? కన్సరన్డ్ ఎం·ఎల్·ఏస్‌ను ఇన్‌వాల్వు చేస్తారా? సోషియో ఎకనమిక్ ప్రోగ్రామ్ కొరకు రూ· 3 ఇస్తే ఎడ్యుకేషన్, మెడికల్ ఫెసిలిటీస్, చిల్డ్రన్ ఎడ్యుకేషన్, కిసాన్ షెల్టర్స్, హౌసెస్, క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి యీ డబ్బును ఉపయోగిస్తారా? అటువంటి డైరెక్షన్ ఎన్·ఎస్·ఎఫ్·కు, మేనేజ్‌మెంటుకు ఇస్తారా అని మంత్రిగారికి మనవి చేస్తున్నాను·

శ్రీ మహ్మద్ జానీ:– ముందుగానే అన్నీ ప్రధానమైన సమాధానంలో వారికి జవాబు చెప్పడం జరిగింది· రూ· 8లో 5 రూపాయలు, వారికి వచ్చే మూడు రూపాయలు రైతు సంక్షేమం కోసం, సోషియో ఎకనమిక్ డెవలప్‌మెంటు కోసం మాత్రమే వీటిని ఖర్చు చేయాలి·

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– మంత్రిగారు అర్థం చేసుకుని జవాబు యివ్వాలి· 5 రూపాయలు డెవలప్‌మెంటుకు జోన్ ఏరియాలో వుంది, ఇన్‌క్రీజ్ చేయలేదు, పాతదే వుంది· షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో వున్నటువంటి ఆ ఏరియాకే ఖర్చు చేయాలనేటటువంటి జి·ఓ· వున్నది· దానికి భిన్నంగా ఖర్చుపెడుతున్నారు· ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ, నా కాన్‌స్టిట్యూయెన్సీలో 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టవలసి వుంది· మీరు వాటికి చెందనటువంటి ఏరియాలో ఖర్చు చేశారు· ఎగనెస్టు జి·ఓ· రూ· 50 లక్షలు మళ్లీ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ఏరియాలో రినోవేట్ చేయడానికి చర్య తీసుకుంటారా? భవిష్యత్తులో ఖర్చు చేయదలచుకున్నారా? జోన్ బడ్జెట్ పూల్‌లో వేస్తున్నారు· అది కాకుండా చట్టాన్ని తీసుకువస్తున్నారా? జి·ఓ· ఏవిధంగా వుంది? డబ్బు ఖర్చు చేస్తున్నారు· జోన్ బడ్జెట్‌లో పూల్ అవుతుంది కాబట్టి, On the name of sugarcane, they re constructing roads somewhere else, other than zone area. కాబట్టి, ఏవిధంగా చర్య తీసుకోబోతున్నారు?

శ్రీ మహ్మద్ జానీ:– అధ్యక్షా, విద్యాసాగరరావు చెప్పినట్లుగా·····

Mr. Speaker:- There are two taxes. There is cess, which should be spent on the road development? దానికి మీ క్లారిఫికేషన్ ఇవ్వండి·

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు: (2) రాష్ట్రములోని చెరకు రైతులకు కొనుగోలు ధరను చెల్లింపును గూర్చి. ఆ సదుపాయాన్ని ప్రైవేటు యూనిట్లు క్రింద గల రైతులకు కూడా విస్తరింప జేయుటను గూర్చి.

శ్రీ మహ్మద్ జానీ:– షుగర్ సెస్సు ద్వారా ఖర్చు చేయవలసిన వాటిలో జోన్‌లో రూ. 50 లక్షలు ఖర్చుపెట్టలేదని శ్రీ విద్యాసాగరరావు చెప్పారు. మేము అయితే కలక్టరుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఫ్యాక్టరీ జోన్‌లో మాత్రమే ఖర్చు చేయాలని అలా కాని పక్షంలో నేను నా డైరెక్టరుగారిని పంపించి విచారణ చేసి ఆ డబ్బులు ఖర్చు చేయడానికి చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే, ఈ మధ్య జి.ఓ. కాబోతున్నది. కమిటీని కలక్టరుగారి అధ్వర్యంలో వేసి దాంట్లో ఫ్యాక్టరీకి సంబంధించిన ఛైర్మన్, రైతు ప్రతినిధి ప్లస్ అక్కడున్న ఎం.ఎల్.ఏస్ సభ్యులుగా వుంటారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రధానంగా 5 రూపాయలు జనరల్ ఫండ్స్‌లో పెట్టారు. ఫ్యాక్టరీ మేనేజర్ చేతిలో పెడతారా? కలక్టరుగారి చేతిలో పెడతారా? ఏ హెడ్ క్రింద పెడతారు?

మిస్టర్ స్పీకర్:– కలక్టరు చేతిలో పెట్టడానికి వర్యలు తీసుకుంటారా? ఏ హెడ్ కింద పెట్టడానికి.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– యాడ్‌పర్ రూల్సు ఏమవుతుందంటే, జోన్ బడ్జెట్‌లో పూల్ అయి, 30 శాతం పంచాయతీరాజ్, మిగతా ఆర్. అండ్ బి., మునిసిపాలిటీ పద్దుల కింద వచ్చాయి కాబట్టి, జోన్ బడ్జెట్‌లో ఫ్యాక్టరీ జోన్‌లో ఖర్చు చేయడం లేదు. వేరే ఏరియాలో ఖర్చు చేస్తున్నారు. అప్పుడు ఇది అందరు సెక్రటరీలతో కూర్చుని పెట్టాము. ఎన్.టి. రామారావుగారు వర్య తీసుకున్నారు. రాఘవన్ కమిటీ వేశారు. రోడ్డుకు ఆ ఎమౌంటు యివ్వడం లేదు. ఇది పరిష్కారమార్గం కనుక్కోలేదు. దయచేసి, రూ. 5 టన్నుకు వసూలు చేసిన డబ్బు యీ ఫ్యాక్టరీ మేనేజర్ డిస్‌పోజల్‌లో పెడుతున్నారా? లేక కలక్టరుగారి డిస్‌పోజల్‌లో పెడుతున్నారా? స్పష్టంగా చెప్పండి?

11.00 ఉ. శ్రీ మహ్మద్ జానీ:– ఇది రోడ్లకు సంబంధించినది. రెండు రకాలు అయిదు రూపాయలున్నాయి. అంతకు ముందు పర్చేజ్ టాక్స్‌లో రోడ్ల నిర్మాణం కోసం రూ. 5, ఇది జనరల్ పూల్‌లో ఉంది. టాక్స్‌లో రూ. 5. కలెక్టర్ నిర్ణయం ప్రకారం కమిటీ కలెక్టర్ అధ్వర్యంలో ఉంది. ఆ ప్రకారం చెయ్యాలి. టన్నుకు రూ. 5 వసూలు చేసేది ఫ్యాక్టరీ జోన్‌లో రోడ్ల కోసం ఉంటుంది. ఇప్పుడు రెండు అయిదు రూపాయలు కలపి మొత్తం రూ. 10 చొప్పున ఫ్యాక్టరీ జోన్‌లో ఖర్చు చెయ్యడానికి గాను కలెక్టర్ అధ్వర్యంలో రైతు ప్రతినిధులు, సంబంధిత ఎం.ఎల్.ఏలు, ఫ్యాక్టరీకి సంబంధించిన వారూ అంతా కూర్చుని, ఆ డబ్బు ఎక్కడ ఖర్చు చెయ్యాలనేది, ఎట్లా చెయ్యాలనేది పరిశీలించడానికి కమిటీ ఏర్పడబోతున్నది.

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస):– మంత్రిగారు ప్రత్యేకంగా కమిటీ అన్నారు. కానీ కేన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్స్ ఉన్నాయి. విద్యాసాగరరావుగారు చెప్పినట్లు కేన్ సెస్‌ను ఆయా ఫ్యాక్టరీల కౌన్సిల్‌లో కాకుండా, ఇతరత్రా ఖర్చు చేస్తున్నారు. షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్‌ని అయినా, కేన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్‌ని అయినా, జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన 30 సెప్టెంబరు, 1991 · 1349
విషయములు: (2) రాష్ట్రములోని చెరకు రైతులకు
కొనుగోలు పన్ను చెల్లింపును గూర్చి · ఆ సదుపాయాన్ని
ప్రైవేటు యూనిట్ల క్రింద గల రైతులకు కూడా
విస్తరింప జేయుటను గూర్చి ·

సమావేశానికి ఎక్స్ అఫిషియో మెంబర్‌గా వేయాలి · లేదా వారు ప్రపోజ్ చేసి వాటిని అమలు చేయడానికి సిద్ధంగా ఉండాలి · అందుకు అభ్యంతరం ఉందా? ఆ రకంగా చేస్తే జోన్ పరిధి కాకుండా ఖర్చు చెయ్యడం జరగదు · మాకు ఇంటిమేషన్ కూడా ఉండదు · కేన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్మన్‌కి కానీ, షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్‌కు కానీ తెలియదు · వారు ప్రపోజల్స్ ఇచ్చే విధంగా నిర్దిష్టమైన ఆదేశాలిచ్చి, వారు చెప్పిన ప్రకారం చేస్తారా?

శ్రీ మహ్మద్ జానీ:– సీతారాంగారు చెప్పినట్లు సమగ్రంగా ఆలోచించి, వారి ప్రపోజల్స్ కూడా తీసుకునేట్లు కార్యక్రమం చేస్తారు ·

శ్రీ టి · సీతారాం:– ఎక్స్ అఫీషియో మెంబర్లుగా వేస్తారా? వారి అభిప్రాయాలు చెప్పడానికి వీలుంటుంది ·

శ్రీ మహ్మద్ జానీ:– అది నా పరిధిలో లేదు · జిల్లా ప్రజా పరిషత్‌వారు చెయ్యాలి · పంచాయతీరాజ్‌కి వస్తుంది ·

గౌరవ సభ్యుడు:– 1983వ సంవత్సరానికి పూర్వం పర్చేజ్ టాక్స్ జిల్లా పరిషత్తుల ద్వారా ఆ ఫ్యాక్టరీ జోన్‌లో మాత్రం ఖర్చు చేసేవారు · జిల్లా పరిషత్ ఛైర్మన్, మెంబర్లు కలసి, ఆ ఫ్యాక్టరీ పరిధిలోని రోడ్లకు, ముఖ్యంగా షుగర్ కేన్ గ్రోయర్స్ కేన్‌ను ఫ్యాక్టరీకి తెచ్చే విషయంలో ఇబ్బందిగా ఉండే రోడ్లకు మాత్రం ఖర్చు చేసేవారు · 1983వ సంవత్సరం తరువాత నుంచీ రాష్ట్ర ఖజానాలో కలిసింది · మంత్రిగారు చెప్పారు · కలెక్టర్ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ జోన్‌లోని రోడ్ల విషయంలో రూ · 10 ప్రకారం వసూలు చేసేది ఖర్చు చేస్తామన్నారు · అట్లా కాకుండా గతంలో జిల్లా పరిషత్‌ల ద్వారా జరిగిన విధంగా ఇప్పుడు కూడా చెయ్యాలి · బాగారెడ్డి కమిటీ రిపోర్టు ఆధారంగా ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు, కటింగ్ ఛార్జీలు ఇంప్లిమెంట్ చేసే విషయంలో ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఇస్తామన్నారు · మా జిల్లాలో హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీలో ఆ విధంగా ఇవ్వడం లేదు · త్వరగా ఇవ్వాలి ·

శ్రీ మహ్మద్ జానీ:– ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ కోఆపరేటివ్ ఫ్యాక్టరీలకు ఇస్తున్నాము · హనుమాన్ ఫ్యాక్టరీ విషయంలో విచారణ చేసి, తగిన చర్య తేసుకుంటాము ·

గౌరవ సభ్యుడు:– ముఖ్యమంత్రిగారు మా బాధ వినాలి · వేలాది మంది రైతుల సమస్య · పర్చేజ్ టాక్స్‌లో 8 రూపాయల చొప్పున చేసే దానిలో ఆయా ఫ్యాక్టరీలకు సంబంధించిన రోడ్లను డెవలప్ చేస్తారు · 7 ఫ్యాక్టరీ జోన్స్‌లో మా ఏరియాలో రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించడానికి వీలు లేదు · రైతులకు ఇబ్బందిగా ఉంది · షుగర్ ఇండస్ట్రీ మినిస్టర్‌గారు నిర్ణయం చెయ్యలేకపోతున్నారు · ముఖ్యమంత్రిగారు మా రైతులకు కూడా న్యాయం చెయ్యాలి · ఇది ఇన్‌సెన్సివ్ కాదు · ఫ్యాక్టరీ మేనేజిమెంటు కలెక్ట్ చేసిన డబ్బు నుంచి టన్నుకు రూ · 8 చొప్పున మా ఏరియా డెవలప్‌మెంట్‌కు అడుగుతున్నాము · 7 ఫ్యాక్టరీల జోన్స్‌లో దాదాపు 20 నియోజకవర్గాలలో ఉపయోగించడానికి నిర్ణయిస్తే, రైతులకు సంతోషంగా ఉంటుంది ·

శ్రీ మహ్మద్ జానీ:– డెసిషన్ తీసుకోలేక కాదు· ఆర్థికపరమైన అధికభారం ఎక్స్ చెకర్ మీద పడుతుందనే ఆలోచన· ఈ ప్రభుత్వం చెరకు రైతుల సంక్షేమానికి కృషి చెయ్యాలనే ఉద్దేశంతోనే ఉంది· కోఆపరేటివ్ సెక్టారులోని రైతులకు, నీజాం షుగర్ ఫ్యాక్టరీ రైతులకు ఇచ్చేవి ప్రయివేటు వారికి కూడా ఇవ్వాలనే భావన, చింత ఉంది· దానికే చెప్పాను· ఆర్థిక భారం అయినా ఆలోచిస్తున్నాము· రైతు ఎక్కడయినా రైతే కనుక రైతు సంక్షేమం, షుగర్ ఇండస్ట్రీతో ముడిపడి ఉంది· రైతు శ్రేయస్సు దృష్ట్యా ఆలోచించి, కార్యక్రమం చేయాలనే ఉద్దేశం ఉంది·

సభా సమక్షములో వుంచిన పత్రము

Copy of the list of names of Religious Institutions affected in road widening and also the details of the cases relating to Religious Institutions pending in Courts, in pursuance of an assurance given while answering L.A.Q.No.5355 (Starred) on 16-9-1991.

సభా సమక్షములో పెట్టిన పత్రము

Sri K. Bapiraju:- With your kind permission on behalf of the Minister for Endowments I beg to lay on the Table a statement in pursuance of the assurance given on 30-8-1991, while answering L.A.Q. No. 4704, given notice of by Sri P. Nageswara Rao and other Hon'ble Members.

వెనుకబడిన తరగతుల సంక్షేమ సమితి నివేదిక సమర్పణ

First Report of the Committee on Welfare of Backward Classes for the year 1990-91.

సభా హక్కుల సమితి నివేదికల ఆమోదము

Dr. B. Sundara Rami Reddy:- Sir, I beg to move:

"That the first, second and third reports of the Committee of Privileges presented to the House on 28th September, 1991 be taken into consideration.

Mr. Speaker:- Motion moved.

The question is:

"That the first, second and third reports of the Committee of Privileges presented to the House on 28th September, 1991 be taken into consideration."

The motion was adopted.

Dr. B. Sundara Rami Reddy:- I beg to move:

"That the House agrees with the recommendations contained in the Reports."

Mr. Speaker:- Motion moved.

The question is:

"That the House agrees with the recommendations contained in the Reports."

The motion was adopted.

పంచాయతీరాజ్ శాఖా మంత్రి ప్రకటన

జారీ చేయబడిన జి.ఓ.లు, హైకోర్టులో సవాళ్లు, ప్రస్తుత పరిస్థితిపై వివరణ గురించి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జలగం ప్రసాద రావు):- అధ్యక్షా, 24వ తేదీన జరిగిన జిల్లా ప్రజాపరిషత్తుల, మండల ప్రజాపరిషత్తుల అధ్యక్షుల అధికారాలకు సంబంధించిన చర్చలలో ప్రభుత్వం జారీ చేసిన వివిధ ఉత్తర్వుల విషయం పరిశీలిస్తామని అన్నాను. జిల్లా ప్రజాపరిషత్తులు, మండల ప్రజాపరిషత్తుల అధ్యక్షులు సవరించిన చట్టాలతో సహా, వివిధ ఆదేశాలను సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కొన్ని రిట్ పిటిషన్స్ దాఖలు చేశారు. రిట్ పిటిషన్స్, ప్రభుత్వ ఉత్తర్వులు పరిశీలించిన తరువాత, ఈ ప్రభుత్వ ఉత్తర్వులన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రిట్ పిటిషన్‌లో ఉన్నాయి. ఇవి హైకోర్టు పరిశీలనలో ఉన్నాయి కనుక ప్రభుత్వ ఉత్తర్వులను ఉపసంహరించుకోడానికి వీలు పడదు. దీనిపై చర్చను అనుమతించడానికి వీలు లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- మేమేమీ అనడం లేదు.

శ్రీ జలగం ప్రసాద రావు:- కోర్టులో ఉంది కనుక దాని మీద చర్చ అనవసరం.

శ్రీ పి. నాగేశ్వరరావు:- కోర్టులో లేని వాటి గురించి చెబుతారా?

శ్రీ జలగం ప్రసాదరావు:- దానికి కూడా.....

Mr. Speaker:- There is no argument. It is only a clarification he has given.

ప్రభుత్వ బిల్లులు

(1) 1991, ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛనుల చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు

Chief Minister (Sri N. Janardhana Reddy):- Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1991 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

11·10 శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్కెకల్):- అధ్యక్షా, రాష్ట్రంలో ఒక వైపున చేనేత పనివాళ్లు పనిపోతున్నారు· మీగతా వాళ్లు ఇబ్బంది పడుతున్నారు· మనం మన జీతాలు పెంచుకోవడం, వాళ్లకు డబ్బులు లేవని చెప్పడం ఏమాత్రం బాగుంటుంది? నా అభిప్రాయం నేను చెబుతున్నాను·

మిస్టర్ స్పీకర్:- ఇది పెంచుతూ వాళ్లకు కూడా సాల్వ్ చేయమనండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- దీనివల్ల ప్రజలలో అపార్థం కలిగే అవకాశం ఉంది·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- ఆ మాట ఎమినిటీస్ కమిటీలో చెప్పి ఉంటే నాకీ గొడవే లేదు· తమరు అప్పుడు ఈ మాట చెప్పి ఉంటే బాగుండేది· Sir, with your kind permission, I will move some official amendments.

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా,

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:- అఫీషియల్ ఎమెండ్‌మెంట్స్ మూవ్ చేసిన తరువాత చెప్పండి· ఏమయినా ఉంటే·

Sri N. Janardhana Reddy:- Sir, I beg to move:

1) "That in Clause 2 of the sub-clause (a) for clause (e) substitute:-

(e) in respect of telephone facility:

(i) an allowance of rupees one thousand five hundred per mensum inclusive of rentals;

(ii) installation charges."

2) Sir, I beg to move:

"That in Clause 2 of sub-clause (b) for "Ten thousand", substitute "Fifteen Thousand."

Mr. Speaker:- Amendments moved.

Now, discussion please. Sri N. Raghava Reddy please.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఈ 500 కంటే మందులే ఉపయోగంగా ఉంటుంది. అది అనవసరం.

Mr. Speaker:- There is option also.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, సభ్యుల జీతభత్యాల గురించి ఎమినిటీస్ కమిటీలో వచ్చినప్పుడు తమరు కూడా అధ్యక్షత వహించారు. అన్ని పార్టీలకు చెందిన వాళ్లం, మేము కూడా చర్చలో పాల్గొన్నాము. మినిట్స్ కూడా రికార్డయ్యాయి. రాఘవ రెడ్డిగారు వ్యక్తపరచినట్లు మనకు బాధ కలిగినప్పటికీ, వివిధ రాష్ట్రాలలో మహారాష్ట్ర, బీహార్ మిగతా రాష్ట్రాలలో శాసన సభ్యులకు ఏ విధంగా సదుపాయాలున్నాయో, కనీస సౌకర్యాలు శాసన సభ్యులకు తన యొక్క బాధ్యతను సక్రమంగా ఎవరి వత్తిడికీ లొంగ కుండా ఎవరితో ఏ విధంగా డబ్బు ఆశించకుండా సమర్థవంతంగా తన కర్తవ్యాన్ని నిర్వ హించాలంటే కనీస సౌకర్యాలు అవసరం అని భావించి మా మద్దతునిచ్చాము. ఇప్పుడు రాఘవరెడ్డిగారు అన్నారు. ఒకవేళ దీనిలో ఎవరయినా సభ్యులకు అభ్యంతరం ఉంటే వారు ఈ జీతాలు తీసుకోకపోతే మాకేమీ అభ్యంతరం లేదు. కానీ మేము మాత్రం సమర్థిస్తు న్నాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– సర్, సంప్రదాయంగా ఒక లెజిస్లేచర్ సెక్రటరీ ఉన్నారు. అన్ పార్ విత్ అదర్ సెక్రటరీస్ ప్రోటోకాల్, ఎమాల్యుమెంట్స్ ఇవన్నీ ఉంటాయి. మన దగ్గర అటువంటిది లేదని తెలుస్తున్నది. మన లెజిస్లేచర్ సెక్రటరీకి కూడా అన్ పార్ విత్ అదర్ సెక్రటరీస్ ప్రోటోకాల్, ఎమాల్యుమెంట్స్ అవన్నీ కూడా తీసుకువచ్చే దానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:– ఈ ఫెసిలిటీస్ బిల్లులో ఉన్నా సభ్యులకు ఒకమారు తెలియజేయాలని నా కోరిక. సాలరీ రూ. 750 ఉంది. అది అలాగే ఉంటుంది. కాన్స్టి ట్యుయన్సీ ఎలవెన్సు రూ. 1500 ఉంది అది కూడా ఇన్క్రీజ్ కాలేదు. సి.ఏ. రూ. 1500 ఉంది. అది అట్లాగే ఉంది. టెలిఫోన్ అలవెన్సెస్ – టెలిఫోన్ బిల్లులు, రెంట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పెంచినందువల్ల, కాల్స్‌కి పెంచినందువల్ల ఇప్పుడు ఉన్నది రూ. 750 ప్లస్ రెంటల్స్ ఇచ్చే సంప్రదాయం ఉంది. ఇప్పుడు రెంటల్ అన్నీ కలిపి రూ. 1500 చేయడం జరిగింది. ఎకామడేషన్ ఎలవెన్సు ఫర్నిష్డ్ హౌసు తీసుకున్నప్పుడు, గవర్నమెంటు ఇచ్చే వసతి కానప్పుడు రూ. 1000లు ఉంది. దానిని రూ. 2000లకు చేయడం జరిగింది. ఇప్పటి వరకూ లేనిది ఎం.ఎల్.ఏ. అప్పటికప్పుడు ఏదయినా టెంపు చేయించుకోవాలంటే, టెంపు టిటీగా ఉండి ఇబ్బంది ఉంటుంది. అందువల్ల తనకు తానుగా రీఫ్రెంట్ చేయడానికి అవకాశం ఉండే విధంగా ఒక పి.ఏ.ను పెట్టుకోవడానికి గవర్నమెంటు నిబంధనలతో నిమిత్తం లేకుండా, రిట్నెరయిన వాళ్లను కానీ ఎవరిని కానీ నియమించుకోవడానికి, క్లరికల్ అసిస్టెన్సు పెట్టుకోవడానికి రూ. 1200/– ఆయన ఏ విధంగా ఉపయోగించు కున్నా ఆ కార్యక్రమం ఉంటుంది. కంటింజెన్సీ అలవెన్సు రూ. 500 ఉంది. అది అలాగే ఉంటుంది. పోస్టల్ ఛార్జెస్ – నాకు బాగా జ్ఞాపకం ఉంది. 1952లో శ్రీ బెనగల్ శివరావ్ ఎం.పి.గా లోక్‌సభకు కర్నాటక నుంచి ఎన్నికయినప్పుడు – ఆయన బర్నలిస్టు కూడా – ఆయన ఒక ఆర్టికల్ రాస్తూ నాకు వచ్చే జీతం నా పార్లమెంటు నియోజక వర్గం నుంచి

నా ప్రజలు వ్రాసిన ఉత్తరాలకు జవాబులు వ్రాయడానికి పోస్టల్ ఖర్చులకు సరిపోతుంది అన్నారు. అలాగే ఈ రూ. 500లు కూడా చాలదు పెంచినా కూడా చాలదు. కేవలం 60, 70 వేలతో ఉన్న నియోజక వర్గం ప్రజలు ఈరోజు ఒకో నియోజక వర్గంలో ఒకటిన్నర, మూడు లక్షల వరకూ ఉన్నారు. వీళ్లు వోటు వేసిన తరువాత ఎం.ఎల్ ఏ. ఎక్కడ ఉన్నారో అన్నది గతంలో అయితే కనుక్కునే వాళ్లు కాదు. ఇప్పుడు ఎం.ఎల్.ఏ.ను సిలబీసి అడిగి వాళ్ల కార్యక్రమాల వైపు వారి దృష్టిని మరలించేట్లు చేస్తున్నారు. ప్రజలు చైతన్యం అయ్యారు దానివల్ల కార్యక్రమ భారం పెరిగినందువల్ల దీనిని పెంచుతున్నాము కానీ ఇది ఏదో ఎం ఎల్ ఏ.కు ఇచ్చే పరిస్థితి ఉందని కాదు. ఇది ఎంత పెంచినా కూడా కార్యభారం నెరవేర్చడానికి కష్టమే. ఇంతకు ముందు హైదరాబాదుకు వచ్చి ఎం ఎల్.ఏ లతో మాట్లాడి వారి కార్యక్రమాల గురించి అధికారులతో చెప్పడానికి లేకపోతే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి జరిగేది చాలా తక్కువ. ఇప్పుడు అలా కాదు. కాన్‌స్టిట్యూయన్సీలో డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సులో, రాష్ట్ర హెడ్ క్వార్టర్సులో శాసన సభ్యుల మీద పని వత్తిడి ఉంది. వారు వచ్చినప్పుడు నిరాకరించకుండా పని చేయాలి కనుక ఆటో వేసుకుని పోవడమో కారు వేసుకుని పోవడమో చేయాలి వీటి అన్నిటి దృష్ట్యా కార్యక్రమాలు సక్రమంగా జరిగి అందరు శాసన సభ్యులు సక్రమంగా వాళ్ల విద్యుక్త ధర్మం నిర్వహించడానికి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం కాబట్టి ఈ పెంపుదలు రూపొందించబడ్డాయి కానీ శాసన సభ్యులకు ఇచ్చేది కాదు. రాఘవరెడ్డిగారు మెడికల్ ఎలవెన్సు గురించి చెప్పారు. గతంలోనే బాగుందన్నారు. ఇటీజ్ లెఫ్ట్-టు యు. రూ. 500లకు ఆప్షన్ ఇచ్చే పద్ధతి అయితే అది లేదు. హాస్పిటల్‌లో ట్రీట్‌మెంటూ అన్నీ ఉంటాయి. ఔట్ పేషెంట్ క్రింద తీసుకునే మందులు ఉండవు. మనం ఏది కావాలంటే అది తీసుకోవచ్చు. వద్దంటే కూడా ఆక్షేపణ లేదు. యువకులు 40 సంవత్సరాల లోపు వారికి ఆసుపత్రికి పోయే అవసరం ఉండదు. రాఘవ రెడ్డి, విరబ్రెడ్డిగార్ల లాంటి వారు దినాం హాస్పిటల్‌కు పోవలసి వస్తుంది అందువల్ల ఖర్చులు ఎక్కువ ఉండవచ్చు. ఆ భారం కూడా వారి మీదే వదిలిపెడుతున్నాం. రూ 500లు వద్దు, యాక్చ్యయల్ బిల్స్ క్లెయిమ్ చేసుకుంటామంటే ఇటీజ్ లెఫ్ట్ టు యు. పాత పద్ధతి ప్రకారం మందులు కొనుక్కుంటాము బిల్స్ క్లెయిమ్ చేసుకుంటామంటే వేసుకో వచ్చు. లేదా నెలకు రూ. 500లు తీసుకోవచ్చు. మెంబర్ యొక్క డెసిషన్‌కే వదిలివేస్తున్నాము. డి.ఏ. పర్ డే రూ. 100 ఉంది. రూ. 150 చేయడం జరిగింది. రైల్వే కూపన్స్ రూ. 7,500 నుంచి రూ. 15,000లకు చేయడం జరిగింది. టి.ఏ. పర్ కి.మీ. రూ.2లు ఉంది. రూ. 3లు చేయడం జరిగింది. పెన్షన్స్ సరే అదే విధంగా కొనసాగుతోంది. ఆర్.టి.సి. బస్ ఫెసిలిటీ ఉంది. ఎయిర్ ట్రావెల్ ఫెసిలిటీ డ్యూరింగ్ సెషన్ ఉంది. కారు కొనుక్కోవడానికి రూ. 60 వేలు ఇస్తున్నాము. చాలా మంది సభ్యులు నన్ను కలిసారు. రూ. 60 వేలతో కారు కొనలేమన్నారు. దానికి అదనంగా కావలసిన మొత్తం డబ్బును బ్యాంక్ ద్వారా రుణ సౌకర్యం ఏర్పాటు చేయడానికి చర్య తీసుకుంటున్నాము.

తరువాత ఇప్పటికే ఒక లెజిస్లేటర్స్ క్లబ్ ఉంది. అది పేరుకి మాత్రమే ఉంది. అది ఎక్కడ ఉందో తెలియదు. లెజిస్లేటర్స్ అందరూ కూర్చుని, అన్ని పార్టీల వారూ పార్టీ విభేదం లేకుండా, పార్టీ విభేదాలు మర్చిపోయి కూర్చునే స్థాయికి తీసుకు రావాలని నా తపన. ప్రభుత్వం డిన్నర్ ఇచ్చేది. నా ఇంటిలో ఇచ్చే డిన్నర్ కాదు. నా ఇంటి డిన్నర్ అయితే రాకుండా మానేయవచ్చు ప్రభుత్వం డిన్నర్‌కు పిలిచినప్పుడు కూడా మనం ఒకటిగా

కూర్చుని ఉంటే బాగుండేది. గతంలో రాలేదంటే గతాన్ని మర్చిపోమనే నేను చెప్పాను. గతంలోనే క్వశ్చన్ కాదు. గతంలో ఉండే పొరపాట్లు ఏమయినా కానీ గతాన్ని మర్చిపోమని చెబుతున్నాను. కనీసం లెజిస్లేటర్స్ క్లబ్ ఉంటే తరచూ సాయంకాలాలు లెజిస్లేటర్స్ అంతా కలిసి కూర్చుంటే బాగుంటుంది. అధ్యక్షా, తమ అధ్యక్షతన అసెంబ్లీలో ఉంది. తమరికి కూడా తెలియదు అటువంటిది ఒకటి ఉందనీ. అందువల్ల దానిని రివైజ్ చేసి దానికి సెపరేట్‌గా ఒక భవనం, దానికి కావలసిన ఫెసిలిటీస్ చేయాలని, ఒక కుక్‌ను కూడా ఇచ్చి చేయాలనే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– నాకేదో తెలియదన్నారు అదేమిటి?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– క్లబ్ సంగతి. తమరు చూసి ఆనందంగా వింటూ ఉంటే తమరది వింటున్నారనుకున్నాను.

(నవ్వులు)

వేరే స్టేట్స్‌తో పోలిస్తే కొన్నిట్లో ఎక్కువ, కొన్నిట్లో తక్కువ ఉన్నాము. వేరే రాష్ట్రాలతో పోల్చవలసిన అవసరం లేదు. పార్లమెంటుతో పోల్చినా కూడా – నా ఉద్దేశ్యంలో పార్లమెంటులో ఎక్కువ ఉందా, తక్కువ ఉందా అని కాదు. బాధ్యతలు నిర్వహించడానికి శాసన సభ్యులకు ఉండవచ్చు. సబ్జెక్టులు ఎక్కువయినప్పుడు ప్రజలతో ఎక్కువ సంబంధాలు ఉంటాయి. విధి నిర్వహణలో మీకు ఇచ్చే సౌకర్యాలు చాలా తక్కువ అన్న భావంతో నేను ఈ ఎన్‌హాన్స్‌మెంటుకు ఒప్పుకున్నాను. ఈ బిల్లును ఆమోదించవలసిందిగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– రాష్ట్రాలలో ఉన్నవి కానీ ఫంక్షన్ చేయడం లేదని మాత్రం తెలియదు నాకు. దానిని మళ్లీ రివైజ్ చేయాలనుకుందాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చాలా రాయితీలు 11.20 ప్రకటించారు. దానివల్ల ప్రజలలో అభిప్రాయం కలిగితే కలుగవచ్చు. యీ పద్ధతిలో ఉ. మనము పోతున్నాము.....

మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి (డాక్టరు జి. కుతూహలమ్మ):– అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రకటించిన రాయితీలు ఎం.ఎల్.ఏ.లకు, మహిళలకు, పురుషులకు ఒకే రకంగా వుంటాయా? మహిళలకు ఏమ్మైనా ఎక్కువ వుంటాయా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– మహిళలు ఏమీ అనుకోకపోతే చెబుతాను. ప్రతి దానిలో, వ్యవసాయానికి పోయినా, మహిళలకు ఒక రేటు, పురుషులకు ఒక రేటు వుంటుంది. అందుకని పురుషులకు ఎక్కువ. కాని మేము మహిళలకు కూడ సమానంగా ఇస్తున్నాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పురుషులకు, స్త్రీలకు సమానంగా యీ హక్కులు వర్తిస్తాయి. ఇందులో కేవలం ఒకే ఒకరికి వివక్షత చూపించినట్లు వుంది. అధ్యక్షా, ఎన్నో ప్రశ్నలు మేము అడిగినటువంటివి ఎలా చేస్తున్నారు, కొన్ని సందర్భాలలో మీరు ఎలా చేయకపోవచ్చు. కొన్ని సందర్భాలలో మీరు హౌస్ కమిటీని ఎనౌన్స్ చేయమన్నా,

ప్రధాన పక్షం అయిన ప్రభుత్వ పక్షం వ్యతిరేకించవచ్చు. కొంత మనస్పర్ధలు వుండ వచ్చు. ఉన్నంత మాత్రాన స్పీకరుగారి పట్ల వివక్షత చూపడం మంచి పద్ధతి కాదు. ఇప్పుడు స్పీకరు గారిని చెట్టు క్రిందకు యీడ్చడం కూడ మంచి పద్ధతి కాదు. వారికి వున్న ఇల్లును కూలగొడుతున్నారు రీకన్‌స్ట్రక్షన్ కొరకు. వారికి ఏదైనా పర్మనెంటు హౌస్ వుందా? ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను మీద్వారా – వారికి ఏమి చేయబోతున్నారో అది కూడ చెప్పండి. వారిని కూడ కొంత సంతోషపరచండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఇప్పటి వరకు నేను అనుకుంటున్నాను, తమరు అక్కడ కూర్చుంటే అందరికి సమానంగా వుంటారని – నేను ఆ మధ్యన అన్నాను, కరీంనగర్ వారిది ప్రత్యేకత అని. ఇప్పుడు కరీంనగర్ ఆయన తమరి గురించి ప్రత్యేకంగా మనవి చేస్తున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్షా, ఈ ఎం.ఎల్.ఏ.లకు యిచ్చినటు వంటి కన్సెషన్సు ఏవైతే వున్నవో, యీ అదనంగా పెంచినటువంటి రోజువారీ భత్యంగాని, వీటి అన్నిటి విషయములో మొట్టమొదట యీ ప్రతిపాదన వచ్చిన నాడు నేను లేను దానిలో, ఆ కమిటీకి నేను హాజరు కాలేదు, ఒకటి. రెండవది, తమరు వున్నారు – ఈ మొత్తానికి మేము వ్యతిరేకం, స్థలాలకు కూడ వ్యతిరేకము అని చాలా స్పష్టంగా చెప్పాను. మరి నా పేరు ఆ రకంగా వచ్చింది. నేను యిప్పటికి కూడ వాటికి వ్యతిరేకము. గౌరవనీయ సభ్యులు.....

ఒక గౌరవ సభ్యుడు:– తీసుకోకండి.....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– తీసుకోకపోయినా మా అభిప్రాయాలు చెప్పాలి గదా, మా పార్టీ అభిప్రాయం చెప్పాలి గదా. అది వాస్తవం. మా పార్టీ దీనికి వ్యతిరేకము. నా పేరు వచ్చిందని నాకు తెలిసింది గాబట్టి చెబుతున్నాను. అనాడు నేను లేను. పోతే మెడికల్ బిల్లుకు సంబంధించినంత వరకు మాత్రము అయిదు వందలు అని పెట్టినటువంటి దానికి ఆప్షన్ యివ్వండి.

Mr. Speaker:- Option is given, Chief Minister has replied.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– వీటి మొత్తానికి వ్యతిరేకం – మా పార్టీ వ్యతిరేకం అని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– స్థలాలకు వ్యతిరేకము, రాయితీలకు ఒప్పందం.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, స్థలం కూడ అమ్మడానికి వీలు లేకుండా – స్థలం యిస్తే, గిస్తే, నాకు తెలియదు ఫైనల్ పొజిషన్ ఏమిటో – చేయాలి. గతములో వున్నవారికి యివ్వకూడదనీ నా అభిప్రాయం. నేను ఇందాక లెజిస్లేచర్ సెక్రటరీ గురించి చెప్పాను. అట్లాగే మాకు బాధ అనిపిస్తున్నది. స్పీకరు గారికి, డిప్యూటీ స్పీకరు గారికి యిల్లు కూడ లేదు – ఎన్నిక అయిన తరువాత ఫలానా యింటిలోకి స్పీకరుగారు వెళ్లాలి

అనే విధంగా వుండాలి. ఇంతవరకు ఇల్లు కేటాయించలేదంటే కొంత బాధాకరంగా వుంది. పర్మనెంట్‌గా వసతి అనేది వుండాలి. ఎవరు స్వీకరు అయినా సరే either from this side or that side or from any side, ఫలానా యిల్లు యిచ్చారనే పరిస్థితి వుండలనేది నా అభిప్రాయం. ఆ విధంగా స్పీకర్ హౌస్ అనేది కన్‌స్ట్రక్ట్ చేయాలి. స్పీకరు హౌస్, డిప్యూటీ స్పీకరు హౌస్ కన్‌స్ట్రక్ట్ చేయాలి, అట్లాగే మన లెజిస్లేచర్ సెక్రటరీని ఆన్ పార్ విత్ అదర్ సెక్రటరీస్ ప్రోటోకోల్‌లో గౌరవించాలని అభిప్రాయిం. ఈ బిల్లు తెచ్చారు, మంచి చెడ్డల జోలికి పోవడం లేదు. నాకు సంబంధించినంత వరకు నేను ప్రైవేట్ కల్ మెండ్‌తో, సిన్న కూడ పత్రికల వారికి చెప్పాను. ఈ బిల్లును సమర్థించడం వ్యతిరేకించడం కంటే కూడ – ఒక లెజిస్లేటరు సమర్థవంతంగా పని చేయడం కొరకు అతడు తప్పుడు మార్గాలు అన్వేషించకుండా పని చేయడం కొరకు – లెజిస్లేటరుగా వున్న పీరియడ్‌లోనే వస్తాయి, మిగతా టైములో రావు, అందరం పోయేవారమే ఎన్నికలలో గెలువకపోతే – ఆ పీరియడ్‌లో సమర్థవంతంగా పని చేయడానికి ఏ ఎమినిటీస్ అవసరం అయితే అవి క్రియేట్ చేయడానికి, ప్రాక్టికల్‌గా వున్నటువంటి ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయడం కొరకు, నేను అనుకూలం – ఏడ్తే 1200 రూపాయలు యిస్తామని చెబుతున్నారో, అవి సరిపోతాయో లేవో గాని క్లర్కు పేర యిచ్చింది క్లర్కు కొరకు ఖర్చు పెట్టాలి, అతనిని రెగ్యులరైజ్ చేయమని చెప్పడం లేదు మేము ఫలానా వారిని నియమించామని ఆ పేరును ప్రభుత్వానికి చెప్పే పరిస్థితి వుండాలి. లేకపోతే పెట్టుకోకుండా డబ్బు తీసుకునే పరిస్థితి ఉంటే దుర్వినియోగం కాబడుతుంది. అట్లాగే, మాకు వచ్చేది, పేరుకు రూ 7,400/–లు, సిన్న కూడ లెక్క చెప్పాను పత్రికల వారికి. నాకు 1450 రూపాయలు మిగులుతాయి. అవి కూడ డీజిల్ ఖర్చులు కలపకపోతే. టెలిఫోను బిల్లు గురించి వారేదో అన్నారు. నాకు అయితే రెండు నెలలకు నాలుగు నుండి నాలుగున్నర వేల రూపాయల బిల్లు వస్తుంది. బహుశ: నేను ఎక్కువ వేస్తానని చెబుతారేమో – నేను రేషనల్‌గా వుంటాను. టెలిఫోను బిల్లు యాజ్ యిటీజ్‌గా ఎంత అయితే అంత పే చేసి వుంటే నాకు అభ్యంతరం లేదు. ఇదే మాకు నష్టం. నాకు తెలిసినంతవరకు నేను అయితే అదనంగా పే చేయవలసిన పరిస్థితి వస్తుంది. అట్లాగే లెజిస్లేచరు పార్టీకి లెవీ 1500 రూపాయలు కట్టాలి. తరువాత డ్రైవరుకు, కారు వుంటే – నాక్కైతే వుంది పార్టీ యిచ్చింది – ఆ కారు డ్రైవరు ఎలౌన్స్ మేము కట్టాలి, మీరు ఏమీ యివ్వడం లేదు. వేయి రూపాయలు యివ్వాలి. అట్లాగే మాకు గన్‌మన్‌ను యిచ్చారు. అడిగినా అడగకపోయినా దయతో యిచ్చారు. లేకపోతే అవసరం లేదని వాపసు యివ్వమన్నారు. అవసరం లేదని వాపసు యిస్తే ఏడ్నైనా రిస్కు వస్తే, మా రిస్కు అంటారు. అందుకని వారికి భోజనం పెట్టాలి గదా మా యింటి దగ్గర వున్న తరువాత. అట్లాగే డ్రైవరుకు పెట్టాలి. Nobody is covering this aspect. అందుకని వీరికి కూడ నాకు తెలిసినంతవరకు 1200 రూపాయలు నెలవారీ మేము యిస్తున్నాము – భోజనకు 30 రూపాయల చొప్పున – నా వద్ద వున్న వారికి యిస్తున్నాను. అందుకని యా క్లర్కును కూడ పెడితే మిగిలేది 1450 రూపాయలు – డీజిల్ ఖర్చు కలుపుకోకుండా – ఒకటి మనవి చేస్తున్నాను. ఏదో పెంచుకోవాలి, పెంచుకోకూడదు అనేది అపార్థం ప్రజలలో కలుగకూడదు. ఎట్ ది సేమ్ టైము, లెజిస్లేటరు మంచిగా ఫంక్షను చేయడానికి ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు – ప్రజల యాస్పిరేషన్సు వేరుగా వున్నవి, పెంచకటి కంటే లెజిస్లేటరుల్ మీద ప్రెషరు పెరుగుతూ వున్నవి – దుర్వినియోగం గాకుండా సద్వినియోగం అయ్యే

విధంగా, ప్రతి దానికి రెస్పాన్సిబులిటీ వుండే విధంగా ఏది అవసరమైతే అది వుండాలి· ఎం·ఎల్·ఏ· పదవి అనేది వంశపారంపర్యంగా వుండేది కాదు· జనరల్‌గా ఏది అవసరమో ఆ అవసరాలకు ఆ అవసరాలకనుగుణంగా ప్రివేశపెట్టిన యీ బిల్లును బలపరుస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– మీరు ఒక గన్‌మన్‌కు అన్నం పెడుతున్నారు, అంతే·

శ్రీ పి· నాగేశ్వరరావు.– జనరల్‌గా చెప్పాను, నాకు ఒక గన్‌మన్‌నే యిచ్చారు· ఆ గన్‌మన్‌కు అయ్యే ఖర్చు చెబుతున్నాను· ఇవి అన్నీ మమ్ములనే భరించుమంటున్నారు· వారు భరించి, మాకు యివ్వకపోయినా ఫర్వాలేదు· ఇద్దరు వుంటే యిద్దరికి పెట్టు కోవాలి· ఈ సందర్భంగా ఇంకొక మాట· పాత తరాల వారు చాలా త్యాగాలు చేశారు· We must be grateful to them. వారి స్వంత ఆస్తులను కూడ అమ్మి స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్న వారు వున్నారు· వారి యినిస్పిరేషన్‌తోనే మనలాంటి వారము వచ్చాము· ఆ పాత తరాల వారు చేసిన త్యాగాల మాదిరి ఆస్తులు అమ్ముకొని చేయడానికి యీనాడు ఎవరు సిద్ధంగా లేరు· నాకు తెలుసు, నేను కూడ సిద్ధంగా లేను· ఎందుకంటే వున్నవి అమ్ముకోడానికి పెళ్ళాంపిల్లలు ఒప్పుకోరు· దీనిని వుపయోగించుకొని కొత్తగా సంపాదించుకోకుండా యిచ్చినటువంటి ఎమినిటీస్‌ను వుపయోగించుకొని శాసన సభ్యులు తమ బాధ్యతలను నిర్వహించడానికి పరిమితం అయితే మంచిది· పెద్ద పెద్ద త్యాగాల గురించి అడగడం లేదు· ఇవాళ వున్న పరిస్థితులలో యిది బాగుందని మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల):– అధ్యక్షా, ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– వ్యతిరేకిస్తే అన్నీ వచ్చినట్లే?

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య.– ప్రభుత్వం ప్రవేశపెట్టిన యీ బిల్లు ద్వారా నూటికి నూరు పాళ్ళు కంటే ఎక్కువే శాసన సభ్యులందరికి పెరుగుతుంది· ఇది ఎక్కువ అని కాదు· కాని యీనాడు దేశములో వున్నటువంటి పరిస్థితులలో, ఎన్·జి·ఓ·లు గాని, టీచర్సుగాని, మిగతావారు గాని ఆందోళన చేస్తూ వుంటే పది పర్సంటు కూడ వారికి పెంచడానికి అంగీకరించని ప్రభుత్వం కేవలం అసెంబ్లీ సభ్యులకు నూటికి నూరు పాళ్ళు పెంచడం అంటే అది ప్రజలలో తీవ్రమైనటువంటి విమర్శకు గురి అవుతుంది· అందుకని నేను దీనిని వ్యతిరేకిస్తున్నాను·

Mr. Speaker:- The question is:

"That the Andhra Pradesh Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1991 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. ఓల్డ్ 11-30 ఎం.ఎల్.ఏ. హాస్టల్ బి బ్లాక్‌లో ఒక భాగం డీమాలిష్ చేశారు. పెద్దగా కడతామని ఉ. సుమారు 15 సం.ల క్రితం పునాదిరాయి వేయడం జరిగింది. ఎప్పుడు ప్రారంభించుతారు. పూర్తి కావడం దేవుడికెరుక.

మిస్టర్ స్పీకర్:- గవర్నమెంట్ నోట్‌కు పోయింది. ఇది పరిశీలనలో వుంది. I shall now put the clauses to vote. After passing the bill, I will give you opportunity.

CLAUSE 2

Sri N. Janardhana Reddy:- Sir, I beg to move:

"That in Clause 2 of sub-clause (a) for Clause (e) substitute:

"(e) in respect of telephone facility:-

(i) an allowance of rupees one thousand five hundred per mensem inclusive of rentals;

(ii) installation charges."

Mr. Speaker:- Amendment moved.

Now, the question is:

"That in Clause 2 of sub-clause (a) for Clause (e) substitute:

"(e) in respect of telephone facility:-

(i) an allowance of rupees one thousand five hundred per mensem inclusive of rentals;

(ii) installation charges."

(Pause)

The amendment was carried and Clause 2 was amended.

Sri N. Janardhana Reddy:- Sir, I beg to move:

"That in Clause 2 of sub-clause (b) for 'ten thousand' substitute 'fifteen thousand'."

Mr. Speaker:- Amendment moved.

Now, the question is:

"That in Clause 2 of sub-clause (b) for 'ten thousand' substitute 'fifteen thousand'."

The amendment was carried and Clause 2 was amended.

Now, the question is:

"That Clause 2, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

Clauses 3 to 5. Clause 1. Enacting Formula and Long Title:

Mr. Speaker:- There are no amendments to Clauses 3 to 5, Clause 1, Enacting Formula and Long Title.

Now, the question is:

"That Clauses 3 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 3 to 5, Clause 1, Enacting Formula and Long title were added to the Bill.

Sri N. Janardhana Reddy:- I beg to move:

"That the Andhra Pradesh payment of Salaries and Pension and Removal oi Disqualifications (Second Amendment) Bill, 1991 be passed.

Mr. Speaker:- Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1991 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(2) 1991, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయము (సవరణ) బిల్లు

Sri N. Janardhana Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Open University (Amendment) Bill, 1991 be taken into consideration."

Mr. Speaker:- Motion moved. Now discussion.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, on this Bill, I would also like to speak two sentences.

Mr. Speaker:- Now discussion has to be started.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- నేను మొదట మాట్లాడుతాను. తరువాత వారిని మాట్లాడ మనండి.

అధ్యక్షా, యుగపురుషుడు, డాక్టర్ అంబేద్కర్ ఒక మహనీయ నాయకుడు. ఈ సంవత్సరం వారి శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నందున వారికి ప్రభుత్వంలో కానీ, ప్రజలలో కానీ, ఏమి చేసినా, ఎవరు చేసినా వారికి అది తీరదు. ఆయన జ్ఞాపకార్థం, ఆయన చేసిన సేవలు మన రాష్ట్ర ప్రజలందరూ జ్ఞాపకం ఉంచుకోవాలని కొన్ని కార్య క్రమాలు చేపట్టాము. అందులో భాగంగానే, మన రాష్ట్రంలో మనం ఓపెన్ యూనివర్సిటీ పేరు, ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీగా ఉన్నది. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివ ర్సిటీగా మార్చాలని నిర్ణయించామని మీకు అందరికీ తెలుసు. చాలా రోజుల నాడే నిర్ణ యించాము. ఈ నిర్ణయం, బహుశా, భారతదేశంలో, బహుశా రాష్ట్రంలో యూనివర్సిటీకి పేరు పెట్టాలని నిర్ణయించాము. అది భారతదేశం మొత్తం మీద మొదటి నిర్ణయం అని మీకు తెలియజేస్తున్నాను. ఈ మహనీయుడు ఈ రోజు భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో మహత్తరమయిన కృషి చేసిన వ్యక్తి. అట్టడుగు ప్రజల కుటుంబంలో పుట్టినా, తన స్వశక్తితో, పట్టుదలతో, ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి, విద్యాధికుడై, పట్టభద్రుడై, చాలామందికి తెలియదు. అయన 1918లో విదేశాలలో విద్యాభ్యాసం చేసి వచ్చిన విషయం. తరువాత బాంబేలో కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఆర్థికశాస్త్రంలో, తరువాత 1935లో గవర్నమెంట్ లా కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. 1945లో పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీని ఔరంగాబాద్‌లో స్థాపించి, ఎన్నో విద్యా సంస్థలు నిలబెట్టారు. అలాగే 1951లో ఒక కళాశాలను, 1952 సం.లో సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఎకనమిక్స్‌ను స్థాపించారు. 1956లో సిద్ధార్థ కాలేజ్‌ను బాంబేలో ప్రారం భించారు. ఈ దేశంలో విద్య వలనే అందరిలో ఒక సమసమాజ స్థాపనకు వీలవుతుంది అని గుర్తించిన ఈ మహనీయుడు ఎన్నో విద్యా సంస్థలను స్థాపించడమే కాకుండా వాటి ద్వారా ఎంతో సేవ చేశారు. అందువలన నేను మనవి చేసేది ఏమిటంటే, చాలామందికి రాజ్యాంగ నిర్మాతగానే అంబేద్కర్‌గారు తెలుసు. కానీ విద్యావేత్తగా, విద్యను ప్రతీ ఒక్కరికీ అందించా లనే మహనీయుడుగా, విద్య కోసం అంకితం అయిన వ్యక్తిగా తెలియదు. అందుకని తెలియజెప్పడానికి ఈ రాష్ట్రంలో పూర్తిగా విద్యాసేవ చేస్తూ ఉత్తమ సేవలను అందిస్తున్న ఓపెన్ యూనివర్సిటీ, బహుశా ఈ దేశంలోనే ఓపెన్ యూనివర్సిటీ ప్రారంభించింది మన రాష్ట్ర ప్రభుత్వమే. దీని తరువాతనే కేంద్రం మరో ఓపెన్ యూనివర్సిటీని ప్రారంభించింది.

ఇటువంటి ఓపెన్ యూనివర్సిటీ సామాన్య మానవుడు ఏ పని చేసుకుంటూ, తను గుమాస్తా పని కానివ్వండి చేసుకుంటూ, వారు వీలున్నప్పుడల్లా చదువుకోడానికి దీనివలన అవకాశం కలుగుతుంది· ఈ రోజు విప్లవాత్మకమయిన ధోరణిలో ఓపెన్ యూనివర్సిటీ పనిచేస్తున్నది· హార్డ్‌కల్చర్ ఏవిధంగా చేయాలని టి·వి·ల ద్వారా ఓపెన్ యూనివర్సిటీ క్లాసెస్ నిర్వహించి మాపుతున్నారు· చిన్న చిన్న డిప్లమో కోర్సులు, టెక్నికల్ ఎడ్యుకేషన్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాము· ఇతర రకాలయిన విద్యను కూడా దాదాపు 60% of the education is being imparted through the Open University. ఇది ఖర్చు తగ్గించి సామాన్య మానవుడికి అందుబాటులో ఉన్న ప్రక్రియ· ఇటువంటి విశ్వ విద్యాలయాన్ని సామాన్యుడు విద్య నేర్చుకోడానికి, ప్రతి వ్యక్తికి అందుబాటులో ఈ విశ్వ విద్యాలయం ఉంది· వారి అభ్యుదయం కోసం కృషిచేసిన మహనీయుడుగా ఆయనకు అంకితం చేయడానికి, వారి పేరు పెడుతున్నామని మనవిచేస్తున్నాను· అందువల్ల,
11·40 వారి శతజయంతోత్సవాలు జరుగుతున్న సందర్భములో ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక
ఉ· మైనటువంటి యీ నిర్ణయాన్ని యీ సభ ఏకగ్రీవంగా ఆమోదించి మన యొక్క ప్రగాఢ దృఢ విశ్వాసాలను అయన పట్ల ప్రకటించడానికి ముందుకు రావాలని అందరికీ మనవి చేస్తూ, యీ బిల్లును అందరు ఏకోన్ముఖంగా ఆమోదించాలని, మీరు ఏవైనా సలహాలు యిస్తే స్వీకరించడానికి యీ ప్రభుత్వం సిద్ధంగా వుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, after the experiment of the Open University has proved a resounding success in the State it is heartening to note that the Government made such an announcement and by honouring this great son of our soil, we are honouring ourselves.

Sir, we all know that Ambedkar was a great educationist. In fact, he was such an educationist who wanted education to be universal. Our Constitution also speaks of free and compulsory education to all the children upto the age of 14 years. His role in all these was tremendous. Our Country had tremendous discrimination and his life was dedicated to see that this discrimination ended and moving the whole Country towards an egalitarin society.

I congratulate this Government for taking this decision and our party enmass support this decision of this Government.

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఓపెన్ యూనివర్సిటీకి పెద్దలు అంబేద్కర్ పేరుతో మార్చడానికి మా పూర్తి సహకారము, తోడ్పాటు వుందని మనవి చేస్తున్నాను· ముఖ్య మంత్రిగారిని కూడ అభినందిస్తున్నాను· అంబేద్కర్ గారి శతజయంతి సందర్భములో కొన్ని రాయితీలు కల్పించమని అడిగాను· జైలులో వున్న ఖైదీలకు అంబేద్కర్ గారి పైన వున్న గౌరవం కొద్ది ఓపెన్ యూనివర్సిటీ పేరు మార్చడమే కాదు, మానవతా దృక్పథముతో

ఖైదీలకు సంబంధించి రాయితీలు ప్రకటిస్తే, వారిని మార్చడానికి వుపయోగపడుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):– అధ్యక్షా, ఈ బిల్లును మేము సమర్థిస్తున్నాము. అంబేద్కర్‌గారు దళితుల గురించి, హరిజనుల గురించి, గిరిజనుల గురించి, వారి హక్కుల గురించి పోరాడారు ఆ కాలములో – ఈనాడు కేవలం వారి పేరును యూనివర్సిటీకి పెట్టి నంత మాత్రాన ఆ బడుగువర్గాల వారి సమస్యలు పరిష్కారం కావు. అయ్యా, మీ ప్రభుత్వం 40 ఏండ్లకు పైగా యీ దేశాన్ని పరిపాలిస్తున్నది. అయినా హరిజనుల సమస్యలు పరిష్కారం కాలేదు. వ్యవసాయ కూలీలుగా వున్న హరిజనులు యింకా అత్యాచారాలకు గురి అవుతున్నారు. దాని గురించి మీరు ఎటువంటి యాక్షను తీసుకుంటారనేది పరిశీలించాలి. ఈ బిల్లు మీద మా అభిప్రాయం ఏమంటే – యీ బిల్లు పెట్టినంత మాత్రాన హరిజనుల సమస్యలు పరిష్కారం కావు. ఈనాడు హరిజనులు అత్యాచారాలకు గురి కావడమే గాకుండా వ్యవసాయ కార్మికులకు పని లేకుండా యిబ్బందుల పాలు అవుతున్నారు. అందుకని భూమిని పంచడానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టండి. మేము బలపరుస్తాము. అట్లా చేసి అమలు జరిపినట్లయితే హరిజనుల గురించి అంబేద్కర్‌గారు ఆశించిన దానిలో కొంత మేలు జరుగడానికి అవకాశం వుంటుంది. కాబట్టి అది ప్రవేశపెట్టి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. జయపాల్ (పర్కాల్):– అధ్యక్షా, దేశములో కోట్లాది మందిగా వున్న బలహీన వర్గాల వారికి ఆశాజ్యోతిగా నిలిచిన డాక్టరు అంబేద్కర్‌గారి పేరును ఓపెన్ యూనివర్సిటీకి పెట్టినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. దానికి వారి పేరు పెట్టినందుకు నేను సంతోషిస్తున్నాను. పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా ఎంతో మంది యీనాడు జైళ్లలో శిక్షలు అనుభవిస్తున్నారు. కొంత మందికి 8 సంవత్సరాలు, కొంత మందికి 10 సంవత్సరాలు శిక్షపడి అనుభవిస్తున్నారు. అందుకని డాక్టరు అంబేద్కర్‌గారి శతజయంతి సందర్భంగా కొంత మంది ఖైదీలను విడుదల చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

श्री मोहम्मद अमानुल्लाह खान :– चीफ मिनिस्टर साहब जो यह बिल लाये हैं कि ओपन यूनिवर्सिटी के नाम को बदल कर अम्बेडकर यूनिवर्सिटी के नाम मौसूम कर रहे हैं। मैं इस बिल की सदफीसद ताईद करता हूं और इसके साथ यह ख्वाहिश करूंगा कि अम्बेडकर साहब ने दलितों और हरिजनों को ऊपर लाने का जो तरीका बतलाये थे उस पर भी अमल करें।

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తున్నాను. కానీ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్‌గాని, రిజిస్ట్రారుగాని యిద్దరిలో ఎవరైనా ఒకరు హరిజనుడు విధిగా ఎల్లకాలము వుండేటట్లుగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రెండవది, కుల విద్వేషాలు విపరీతముగా పెరుగుతున్నటువంటి వాతావరణములో కాస్త బడుగు వర్గాలలో వున్నటువంటి వారందరిని మిగిలినటువంటి వారితో పాటు సమానంగా తీసుకురావడానికి చేసే ప్రయత్నాలలో సామరస్యపూర్వక వాతావరణం కల్పించడానికి ప్రభుత్వం అన్ని రంగాలలో యిదే చేయాలి. అదే సమయములో మిత్రులు నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా ఖైదీలకు ఏదైనా క్షమాభిక్ష పెట్టండి. జగజ్జీవన్‌రాం కళాశాల కూలిపోతున్నది. అంబేద్కర్ శత జయంతి సందర్భంలో దానికి కూడ న్యాయం చేయండి.

శ్రీ కోనేరు రంగారావు (తిరువూరు):– అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ సవరణ బిల్లును ప్రవేశపెట్టినందుకు గౌరవనీయ ముఖ్యమంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను· బి·ఆర్· అంబేద్కర్ అని ఏడ్చెతే సవరణ చేయ బడుతుందో, దానికి బదులుగా బాబా సాహెబ్ డాక్టరు బి·ఆర్· అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం అని అంటే బాగుంటుందని, ముఖ్యమంత్రిగారు బాబా సాహెబ్ అనే పదాన్ని కూడ చేర్చాలని మనవి చేస్తున్నాను· ఈనాడు, ఒక మహా ప్రవక్త, విద్యావేత్త, విప్లవ మూర్తి అయిన బాబా సాహెబ్ బి·ఆర్· అంబేద్కర్‌గారి పేరు పెట్టినందుకు ఆ విశ్వ విద్యా లయం వుద్దేశము నెరవేరిందని తమ ద్వారా మనవి చేస్తున్నాను· తమకు తెలుసు· ఆయన మూడే మూడు విషయాలు చెప్పారు· ఈ దేశములో వున్నటువంటి ప్రజలందరు విద్యావంతు ల్నెనప్పుడే వారి న్యాయం కొరకు, వారి సమస్యల పరిష్కారం కొరకు పోరాడి శాంతి యుతంగా న్యాయం పొందగలుగుతారని· అందుకే ఎజిటేట్, ఎడ్యుకేట్ అండ్ ఆర్గనైజ్ అనే మూడు పదాలను వారు నినాదాలుగా తీసుకొని దేశమంతటా పర్యటన చేయడం జరిగింది· భారత దేశములో వున్నటువంటి ప్రజలందరు కూడ విద్యావంతులు కావాలనేదే ఆయన ధ్యేయం· విశ్వవిద్యాలయం యొక్క వుద్దేశము కూడ అదే· అందుచేత ముఖ్యమంత్రిగారిని మరొకసారి అభినందిస్తున్నాను· బాబా సాహెబు బి·ఆర్· అంబేద్కర్ అనే నామకరణం పూర్తిగా వుంటుంది గాబట్టి బాబా సాహెబు అనే పదాన్ని చేర్చాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ జె·కె· రెడ్డి (నెల్లూరు):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు యీనాడు ఆంధ్ర ప్రదేశ్ ఓపెన్ యూనివర్సిటీకి మహనీయుడు, రాజ్యాంగ రచయిత బాబా సాహెబు అంబేద్కర్ గారి పేరు పెట్టడానికి నిర్ణయం తీసుకొని బిల్లును ప్రవేశపెట్టినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను· ఈనాడు సమాజములో వున్న అట్టడుగు వర్గాల వారి పరిస్థితి ఏ విధంగా వుందనేది మనము గమనిస్తున్నాము· ఈనాడు సమాజములో కులం పేరుతో మరొక పేరుతో పేరుపడిపోయే ప్రమాదం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో యీ మధ్యన జరిగిన సంఘటనలు చూస్తే చాలా ప్రమాదకరమైనటువంటి పరిస్థితులలో వున్నామని అనుకుంటు న్నాను· అందుకు పరిష్కారం – ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి పేద వర్గాల ప్రజలను పైకి తీసుకువచ్చే కార్యక్రమాలలో వారిని భాగస్వాములుగా చేసి యీ వైషమ్యాలను తగ్గించడానికి గట్టి కృషి చేయాలని యీ సందర్భములో మనవి చేస్తూ సెలవు తీసుకుంటు న్నాను·

శ్రీ డి· నర్సయ్య (అసిఫాబాద్):– అధ్యక్షా, ఈనాడు ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి సార్వత్రిక విశ్వవిద్యాలయం యొక్క సవరణ బిల్లును సమర్థిస్తున్నాను· ఎవరైతే భారతదేశంలో వున్న నిమ్న జాతుల వారి కొరకే గాకుండా అన్ని జాతుల అభివృద్ధి కొరకు పోరాటం జరిపి చరిత్రలో పేరు తెచ్చుకున్నారో, అటువంటిమహనీయుడి పేరును యూనివర్సిటీకి పెట్టడం అభినందనీయం· ఈ సాహస కార్యాన్ని నిర్వహించిన ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను· అంబేద్కర్‌గారు ఏ రాష్ట్రములో అయితే పుట్టారో, ఏ రాష్ట్ర ములో అయితే విద్యాబుద్ధులు నేర్చుకున్నారో, ఏ రాష్ట్రములో అయితే మిలంద్ యూనివర్సిటీని స్థాపించి అక్కడి ప్రజల విద్యాభివృద్ధి కొరకు తోడ్పడినారో, ఆ రాష్ట్ర ములో వున్న మరాఠ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టినప్పుడు, ఆ మహారాష్ట్రలో రక్తపాతం జరిగి, ఆయన పేరు పెట్టకూడదని అక్కడ ఎన్నో పోరాటాలు జరిగినవి· కాని

భారతదేశములోనే మన ముఖ్యమంత్రిగారు ఎవరు సాహసించని పనిని చేశారు గనుక ఏ విధంగా అయితే అంబేద్కర్ గారి పేరు చరిత్రలో వుంటుందో, అదే విధంగా మన ముఖ్య మంత్రి గారి పేరు కూడ చరిత్ర పుటలలో సువర్ణాక్షరాలతో లిఖించబడి వుంటుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.టి. చౌహాన్ (దేవరకొండ):– అధ్యక్ష, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన యీ బిల్లును బలపరుస్తున్నాను. అంబేద్కర్‌గారి శతజయంతి సందర్భములో ముఖ్యమంత్రిగారు సదుద్దేశంతో, విశాల దృక్పథముతో యీ బిల్లును పెట్టారు. అయితే మొదటి మెట్టు ఎక్కకుండా రెండవ మెట్టు ఎక్కలేము. ఓపెన్ స్కూల్స్‌ను ప్రవేశపెడుతామని రాష్ట్ర పత్రికలలో ప్రకటించింది. కాబట్టి యీ అంబేద్కర్ శతజయంతి సందర్భములో ఓపెన్ స్కూల్ విద్యను కూడ ప్రారంభించి దానికి కూడ డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ స్కూల్స్ అని పేరు పెట్టాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ బి. ఆరోగ్యం (ఘనాపూర్):– అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు వారిని అభినందిస్తున్నాను. ఈ ఓపెన్ యూనివర్సిటీకి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టినందుకు ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. నరసింగరావు (నికిందరాబాద్):– అధ్యక్ష, గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును బలపరుస్తున్నాను. ఆ ఓపెన్ యూనివర్సిటీకి భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ అని పేరు పెడితే చాలా బాగుంటుందని మనవిచేస్తున్నాను. అందులో చదువుకున్న విద్యార్థులందరికీ కూడా బాబాసాహెబ్ మాదిరిగా విద్వాంసులు కావాలనే ఉత్సాహం ఉంటుంది. ముఖ్యమంత్రిగారు ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు వారికి అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. సుదర్శన్ (సూర్యాపేట):– అధ్యక్ష, ఈనాడు ఓపెన్ యూనివర్సిటీకి డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీగా నామకరణం చేసినందుకు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. అంబేద్కర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ శాశ్వతంగా హరిజనుడు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కూడా మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టరు పి. శంకర్‌రావు (షాద్‌నగర్):– అధ్యక్ష, భారతదేశానికి ఇద్దరు ఫాదర్స్ ఆఫ్ నేషను ఉన్నారు. ఒకరు ఫాదర్ ఆఫ్ ది నేషను – మహాత్మాగాంధీ. ఫాదర్ ఆఫ్ ది కానిస్టిట్యూషను – బి.ఆర్. అంబేద్కర్. డాక్టరు బి.ఆర్. అంబేద్కర్‌గారు ఎంతో విద్యా వేత్త. దేశంలో ఎక్కడా వారి పేరుమీద యూనివర్సిటీ లేనటువంటి సందర్భంలో మన ప్రభుత్వం ముందుకు వచ్చి, మన ముఖ్యమంత్రి శ్రీ జనార్ధనరెడ్డిగారు ముందుకు వచ్చి ఈ చర్య తీసుకొని డాక్టరు బి.ఆర్. అంబేద్కర్‌గారి పేరుతో యూనివర్సిటీ ఏర్పాటు చేసారు. దానికి నేను భారతదేశంలో ఉన్నటువంటి దళితుల తరపున, ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి దళితుల తరపున ముఖ్యమంత్రిగారికి అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ టి· వెంకయ్య (తాడికొండ):-- అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి ఈ బిల్లును హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను· బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మంచి విద్యావేత్త· దళితులపట్ల ఆయన చేసినటువంటి సేవను గుర్తించి ముఖ్యమంత్రి గారు ఈనాడు ఓపెన్ యూనివర్సిటీకి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం చాలా సముచితం· ఆ నిర్ణయం చాలా గొప్పదని మనవిచేస్తున్నాను· ఇప్పుడు బాబాసాహెబ్ ట్రస్టుకు – ఆ అకాడమీకి 250 ఎకరాలు ముఖ్యమంత్రిగారు శాంక్షను చేసినట్లు తెలిసింది· దానికి కూడా ముఖ్యమంత్రిగారికి అభివందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎన్·గణపతిరావు (నగరం).– అధ్యక్షా, ఈ యూనివర్సిటీకి బి·ఆర్·అంబేద్కర్ గారి పేరు పెట్టినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను· బి·ఆర్· అంబేద్కర్‌కు ముందుగా బాబాసాహెబ్ అని చేర్చడం మంచిదని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను· ఆయన పుట్టినటువంటి మహారాష్ట్రంలో ఒక యూనివర్సిటీ అంబేద్కర్ యూనివర్సిటీ అని పేరు పెడితే అక్కడున్నటువంటి అగ్రవర్ణస్థులు దానిపైన ఎంతో అలజడిని లేపారు· ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన ఈ యూనివర్సిటీకి బి·ఆర్· అంబేద్కర్ అని పేరు పెట్టడం ఎంతో సంతోషించవలసిన విషయం· ఈ యూనివర్సిటీకి వారి పేరు పెట్టినందుకు ముఖ్య మంత్రిగారికి అభివందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ డి· ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు)·-- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఓపెన్ యూనివర్సిటీ పేరును డాక్టరు బి·ఆర్· అంబేద్కర్ పెరుగా మార్చడమనేది అనందించవలసిన విషయం· ఈ సందర్భంలో ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను· మనకు స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 46 సంవత్సరాలు అయింది· ఇప్పుడు గుర్తించారు· అంబేద్కర్‌గారు దళితులకు రిజర్వేషన్లు పెట్టి వెనుకబడిన వర్గాలవారినందరినీ పైకి తీసుకొని రావడానికి, సమాజంలో అందరితో సమానంగా తీసుకొని రావడానికి కృషి చేసారు· మీకు తెలుసు· మొన్న నేషనల్ ఫ్రంటు గవర్నమెంటు అంబేద్కర్‌గారికి భారతరత్న ఇవ్వడం జరిగింది· సెంట్రల్‌లో – అంబేద్కర్‌గారి చిత్రపటాన్ని సెంట్రల్ హాలులో [illegible]డం జరిగింది· ఆ ఘనత శ్రీ వి·పి·సింగ్ గారికే దక్కింది· మొట్టమొదట శ్రీ వి·పి· సింగ్‌గారే అంబేద్కర్‌గారికి అన్ని విధాలా గుర్తింపు తెచ్చారు· అందుకు శ్రీ వి·పి· సింగ్‌గారిని కూడా అభినందించవలసిన అవసరం ఉంది· ఇక్కడ అలస్యంగా అయినాసరే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారు అంబేద్కర్ గారి పేరు పెట్టినందుకు అభినందిస్తున్నాను· మీకు తెలుసు హరిజనుల మీద అత్యాచారాలు జరగనీయకుండా చేస్తే మంచిది· ఎందుకంటే అంబేద్కర్‌గారు హరిజనులకోసం పాటు పడ్డారు· ఈ రోజున కాంగ్రెస్ పరిపాలనలో హరిజనుల మీద అత్యాచారాలు ఎక్కువ అయినాయి· అత్యాచారాలు జరగకుండా హరిజనులకు అన్ని విధాలా రక్షణ కల్పిస్తే చాలా మంచిది· హరిజనుల పేరు చెప్పుకొని ఓట్లు సంపాదించుకునే కాంగ్రెస్ పార్టీ కనీసం అంబేద్కర్ శతజయంతి సందర్భంగా అయినా వారికి రక్షణ కల్పిస్తే మంచిదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

డాక్టరు పి· సుబ్బయ్య (పలమనేరు):– అధ్యక్షా, ప్రభుత్వానికి ఇన్ని రోజులకు అయినా అంబేద్కర్‌పైన అభిమానం వచ్చి ఓపెన్ యూనివర్సిటీకి ఆ మహానుభావుని పేరు పెట్టడం ఎంతైనా ఆనందదాయకం· ఇందుకు ప్రభుత్వానికి హరిజన శాసనసభ్యుల తరపున, ఈ రాష్ట్రంలోని హరిజనుల తరపున నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను· ఆరోజున

అంబేద్కర్‌గారు హరిజనులను, గిరిజనులను ఉద్ధరించాలని రిజర్వేషన్లును రాజ్యాంగంలో పొందుపరచడానికి ఎంతో కృషి చేసారు. కానీ ఆయన ఉద్దేశాలు ఈ రాష్ట్రంలో వాలా వరకు నెరవేరడం లేదు. చివరకు ఓపెన్ యూనివర్సిటీలో కూడా హరిజన, గిరిజన వారికు కేటాయించవలసిన ఉద్యోగాలు సక్రమంగా కేటాయించబడలేదు. దాని విషయంలో ముఖ్య మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అంబేద్కర్ గారు ఆశించిన ఆశయాలు పలించేట్లు ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని డివార్ట్‌మెంట్లులో హరిజన, గిరిజనులకు కేటా యించిన ఉద్యోగాలు వెంటనే భర్తీ చేసే విధంగా ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు కొన్ని సలహాలు ఇచ్చారు. అందులన్ని తమ అనుమతితో రెండు మాటలు చెబుతాను. శ్రీ పి. నాగేశ్వర రావుగారు అంబేద్కర్ శత జయంతి సందర్భంగా జైల్‌లో ఉన్నటువంటి – వయసు మీరిన వారికి కొంతమందికి ఏదైనా రిలాక్స్ చేసే బాగుంటుందని చెప్పారు నేను గతంలో కూడా చెప్పాను. It is under active consideration of the Government. It will be taken care of. ఇంకొకటి మిత్రులు చెప్పారు. ఓపెన్ స్కూలు పేరు చెప్పారు కాని ఇంతవరకు చేయలేదని శ్రీ చౌహాన్‌గారు చెప్పారు. ఓపెన్ స్కూలు సిస్టం ఎప్పుడో ప్రారంభం అయింది. అందులో 10 వేల మంది విద్యార్థులు చదువుకున్నారు. దీనికి ఎనోసియేషను పెట్టాము. ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వి. రావుగారు దానికి అధ్యక్షుడుగా పని చేస్తున్నారు. ఇది బాగా పని చేస్తున్నదని కూడా గమనించేస్తున్నాను. బాబాసాహెబ్ అనేది కూడా దీనిలో చేరిస్తే బాగుంటుందని సలహా ఇస్తున్నారు. నాకు ఏమీ అభ్యంతరం లేదు కానీ మామూలుగా ఎవరు ఇచ్చినా – క్వొటేషన్లును ఆ పేరుకు యాడ్ చేయరు. ఇది సాంప్రదాయం. ఇటువంటివి ఏమైనా సాంప్రదాయాలు ఉంటే ఈ విషయంలో ఒక అడుగు ముందుకు వేసేప్పుడు నలుగురితో మాట్లాడి చేయడం జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. బాబాసాహెబ్ వారి క్వొటేషన్ అసలు వారి పేరు భీమరావుగారు బి.ఆర్. అంటే భీమరావు. అంబేద్కర్ అనేది ఆయన పుట్టిన ప్రదేశం అనుకుంటాను. అందువల్ల ఆ ప్రదేశ ప్రజలకు అంబేద్కర్‌గా గుర్తించబడ్డారు. అసలు సున్ను అడిగితే మన ఆంధ్ర రాష్ట్రం ఎంతో పుణ్యం చేసుకున్నది. ఎప్పుడో 1953లోనే మన ఉస్మానియా యూనివర్సిటీ వారికి గౌరవ డాక్టరేట్ ఇచ్చి సన్మానించింది. ఆయనకు మొట్టమొదట డాక్టరేట్ ఇచ్చింది మన ఉస్మానియా యూనివర్సిటీ. అలాగే ఈ రోజున మన రాష్ట్ర ప్రభుత్వమే – మనమందరం కలిసే ఒక యూనివర్సిటీని ఆయనకు అంకితం ఇచ్చి ఆయన పేరు పెడుతున్నాము. అందు 12.00
వలన మనం న్యాయం చేసినవాళ్లము అవుతాము. సుబ్బయ్యగారు ఆలస్యము చేసినారనిమ. అన్నారు. ఆలస్యము చేయలేదు. గతములో ఉన్న వారికి ఆలోచన రాలేదు. మాకు వచ్చింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– గతములోనే వి.పి. సింగ్ గారు చేసినారు.....

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– వాదము ఎందుకు? యిది నిర్వివాదాంశము. దీంట్లో తప్పు ఏమీ లేదు. అసెంబ్లీ చేస్తున్నట్లుగా భావించుదాము. ఆలోచన రాలేదని మాట్లాడడం సుబ్బయ్యగారు ఆ విధముగా మాట్లాడవద్దు. ఉద్యోగాల గురించి చెప్పినారు. The G.O.

has been issued. It is being monitered by senior officers to fill up not only the required posts but the back-log also. To over-see these reservations and include the back-log, I have appointed an Officers' Committee to look into it. పూర్తి చేయాలనే విధంగా జీ.ఓ.లు వున్నాయి. అన్ని జీ.ఓ.లు సరిగా ఇంప్లిమెంటు అయ్యే విధంగా లెజిస్లేచరు బాడీ కమిటీ చూస్తున్నారు. They are looking into it. అందువల్ల ఈ సంవత్సరము శతజయంతి సంవత్సరం, we will take all steps in this regard. We have to see the social justice. ఎక్కడైనా సంఘటనలు జరుగుతూ ఉంటే జరగకుండా చూడాలి. అవిధముగా జరగనీయకుండా కృషి చేస్తామని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- The question is:

"That the Andhra Pradesh Open University (Amendment) Bill, 1991 be taken into consideration."

(Pause)

The Motion was adopted. The Bill was considered.

Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title of the Bill.

Mr. Speaker:- The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting formula and Long Title were added to the Bill.

Sri N. Janardhana Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Open University (Amendment) Bill, 1991 be passed."

Mr. Speaker:- Motion moved.

The question is:

"That the Andhra Pradesh Open University (Amendment) Bill, 1991 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

శ్రీ ఎం· ఓంకార్:– నేను ఒక్కటే మాట రిక్వెస్ట్ చేస్తున్నాను· వైస్ ఛాన్సలరును గాని, రిజిష్ట్రారును గాని ఈ రెండు పదవులలో ఏ ఒక్క పదవిలో ఒక హరిజనుడిని నియమించండి· ఏదో ఒక పోస్టులో హరిజనుడిని నియమించి రెండవ పోస్టులో నాన్ హరిజనుడు కొనసాగేటట్లు చూడండి· రెండు పోస్టులలో ఒక పోస్టులో హరిజనుడు కొనసాగే విధానం చూడండి·

Sri N. Janardhana Reddy:- I cannot bring a religion or caste for an autonomous body.

సభా కార్యక్రమము

శ్రీ ఎం·బి· చౌహాన్ (దేవరకొండ):– అధ్యక్షా,·····

మిస్టర్ స్పీకర్:– ఈ విధముగా ఒకటి, రెండు, మూడు అని అడుగుతూ పోతే ఎట్లాగు? No Zero Hour. I will only allow petitions. యిద్దరో, ముగ్గురో పిటీషన్లు ఉంటే పంపించండి·

శ్రీ కె· చంద్రశేఖరరావు (సిద్దిపేట):– మొన్న అసెంబ్లీలో చర్చ జరిగింది· సింగూరు ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వ భూముల సేకరణ విషయంలో అనేకమైన అవకతవకలు జరిగినాయని సభలో చెబితే కమీషనరు ఫర్ లాండు రెవిన్యూ చేత ఎంక్వైరీ చేయించుతానని చెప్పడం జరిగింది·

Mr. Speaker:- Please send the Petition.

Sri K. Chandrasekhara Rao:- There is an assurance, Sir.

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్ కాదు – పిటిషనుకు ఎస్యూరెన్సు యివ్వమంటే ఎట్లాగు? కన్సర్న్డ్ డిపార్టుమెంటుకు పిటీషను పంపుతాను·

శ్రీ చంద్రశేఖరరావు:– జీరో అవర్ కాదు· యిదివరలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు రిపోర్టు టేబుల్ ముందు పెడతాను అని చెప్పినారు· ఈ రోజు చివర రోజు· సేకరించిన భూముల విషయంలో అవకతవకలు జరిగితే రిపోర్టు పెట్టిస్తాను అని హామీ యిచ్చారు· ప్రభుత్వమే స్పష్టంగా హామీ యిచ్చినారు· మొన్న ఈ విషయం రెయిజ్ చేసినప్పుడు డిప్యూటీ స్పీకరుగారు పెట్టాలని ఆదేశాలు యిచ్చారు·

Mr. Speaker:- I will tell them.

Sri K. Chandrasekhara Rao:- Sir, let me.....

మిస్టర్ స్పీకర్:– డిప్యూటీ స్పీకరు గారు ఆదేశిస్తే – చేస్తారు····· తెలుసుకుంటాను·

శ్రీ డి· వీరభద్రరావు (అనకాపల్లి):– అధ్యక్షా, యిది కాలింగు ఎటెన్షను రూపములో రావలసి ఉంది· పిటీషను రూపములో మీకు పంపుతున్నాను· కాశింపేటలోని ఆర్·ఇ·సి·యస్·యం·డి· గారి ఆరోపణలు రుజువు అయినట్లుగా యం·డి· గారికి సంబంధించి మినిష్టరుగారు సమాధానం యిచ్చారు· పిటీలెన్సు ఎంక్వైరీ యం·డి·ని సస్పెండు చేసి కొనసాగించవలసిందిగా కోరుతున్నాను· సస్పెండు చేస్తున్నారా? రెండవ పిటీషను అనకాపల్లి మార్కెట్ యార్డు నిర్మాణం విషయంలో సేల్ యిస్తే ఆ సేల్ వెకేట్ చేయించుతానని ముఖ్యమంత్రిగారు, మార్కెటింగు మినిష్టరుగారు ఎస్యూరెన్సు యిచ్చినారు· ఎస్యూరెన్సు ఫుల్‌ఫిల్ చేయించుతారా?

మిస్టర్ స్పీకర్:– వారికి పంపిస్తాను·

శ్రీమతి ఇ· సీతారామమ్మ (కూచినపూడి):– గురుకుల పాఠశాలలోని ముగ్గురు అధ్యాపకులు అమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు· సోషల్ వెల్‌ఫేరు మినిస్టరు గారు యిక్కడనే ఉన్నారు· వారికి మనవి చేయడం జరిగింది· సమస్య పరిష్కారం చేయలేదు· శ్రీధరరావు అనే హిందీ పండితుడు 30 సంవత్సరాలు ఉన్నాయి· సాంఘిక సంక్షేమ శాఖలో పని చేస్తున్నాడు· ఆయన వయస్సు దాటిపోతున్నది· ముఖ్యమంత్రిగారి కాళ్లు మీద పడినారు· పిటీషను వారు తీసుకోలేదు· సమస్యను పరిష్కరించలేదు·

Mr. Speaker:- I shall not take the Petition. If you give long speech.

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– హిందీ, తెలుగు, సంస్కృతం ఉంటే యివ్వకండి – అని అంటున్నారు· అవి కూడా డిగ్రీతో సమానమే· బి·ఇడి·తో సమానమే·

Mr. Speaker:- Send the Petition.

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– సోషల్ వెల్‌ఫేరు మినిస్టరు గారు యిక్కడనే ఉన్నారు·····

Mr. Speaker:- Send the Petition.

12·20 మ· శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:– ఎరువులను భారత దేశములో మన రాష్ట్రము ఎక్కువగా వుపయోగిస్తున్నది· ఎరువులకు కేంద్ర ప్రభుత్వము ధరలను తగ్గించినప్పటికి కూడా, రాష్ట్ర ప్రభుత్వము రైతులకు సబ్సిడీ ఇవ్వడానికి ముందుకు రావడం లేదు· పెంచిన ధరలకే రైతులు ఎరువులను కొని నానా బాధలు పడుతున్నారు· భారతీయ జనతా పార్టీ పాలిత రాష్ట్రాలలో సబ్సిడీ ఆ ప్రభుత్వాలు భరిస్తున్నాయనేది వార్తల్లో చూస్తున్నాము· ఆ ప్రభుత్వము·····

(ఇంటరప్షన్స్)

ఇది చాలా ముఖ్యమైన విషయం· కేంద్ర ప్రభుత్వము పెంచిన ధరలను తగ్గించామని ప్రకటించినప్పటికి, పెంచిన ధరల ప్రకారమే రైతులు ఎరువులను కొంటున్నారు· ఆ రశీదులను వుంచుకుంటే, భవిష్యత్తులో ఎప్పుడో మరల రీయింబర్స్ అవుతుందని రాష్ట్ర

ప్రభుత్వము చెబుతున్నది· ఇది చాలా బాధాకరమైన విషయం రాష్ట్రంలో రైతులు పోరాటం జరిపారు· రాష్ట్ర ప్రభుత్వము సబ్సిడీ ప్రకటించి, ఎరువులను, పెంచిన ధరలకు కాకుండా, ఇంతకు ముందున్న ధరలకే ఇచ్చేట్లు నిర్ణయం చేయాలి· దేశములో మూడు రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ·····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– పిటిషన్ ఇవ్వండి చాలు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– పిటిషన్ ప్రతిరోజూ ఇస్తే, మీరు పిటిషన్ కమిటీకి రిఫర్ చేస్తారు· పిటిషన్ కమిటీలో పడిపోతుంది· ఇది చివరి రోజు· కాబట్టి, ఈ పిటిషన్ మీద జవాబు ఇస్తే, బాగుంటుంది· I am giving this Petition as per your directions. పోలీసుల ఫయిరింగ్‌వల్ల రైతులు చనిపోయారు· లాటీ ఛార్జీకి ఎంతో మంది రైతులు గురయ్యారు· వాళ్లకు దెబ్బలు తగిలాయి· వందలాది రైతులు జైళ్ల పాలయ్యారు· కనుక రాష్ట్ర ప్రభుత్వము స్పందించవలసిన అవసరముంది· మీగతా రాష్ట్రాల నయినా చూచి అయినా బుద్ధి తెచ్చుకొని·····

(ఇంటరప్షన్స్)

ఇది లాస్ట్ డే రిక్వెస్ట్ చేస్తున్నాను·

Mr. Speaker:- There cannot be any reply on the Petition. Let me inform the Chief Minister. ఇప్పుడు ఆన్సర్ చేసేది లేదు· ఇట్లా వచ్చింది, ఏమైనా సమాధానము వుందా అని అడుగుతాను· కూర్చోండి·

(పిటిషన్ కాపీని పంపించారు)

శ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, రాష్ట్రాభివృద్ధికి కావలసిన ప్రధాన మైన కీలకమైన సమస్య ఇది· అందులో స్పీకరుగారి మన్ననలు పొంది రెండు రోజులుగా చర్చకు వస్తుందనే సందర్భంలో పోయింది· మొత్తం రాష్ట్రంలో వున్న జీవ నదులను కలిపే స్కీము ఇది· దీనికి సంబంధించిన మొత్తం స్కీము అవి పెండింగులో వున్నాయి· వాటిని చర్చిస్తామని అన్నారు తమరు· పెండింగులో వున్న ప్రాజెక్టుల సమస్యలను చర్చించ కుండా, వాటిని చర్చించి న్యాయం చేయడానికి·····

మిస్టర్ స్పీకర్:– పిటిషన్ ఇవ్వండి·

(పిటిషన్ అందజేశారు)

శ్రీ ఎం· ఓంకార్:– రోడ్లు అండ్ బిల్డింగ్స్‌కు సంబంధించిన సమస్య ఇది· పౌడ్ క్వార్టర్లు సర్కిల్స్‌లో ఎస్·ఇ· గారు మరి కొందరు ఇ·ఇ·లు చాలా తీవ్రమైన ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినటువంటి నేరం చేశారు· దయచేసి దీన్ని కన్సిడర్ చేయండి·

(పిటిషన్ అందజేశారు)

శ్రీ వి. జయపాల్:- ఈ పిటిషన్ ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంటు క్లాస్ ఫోర్ ఉద్యోగస్తులకు సంబంధించింది. రాష్ట్రంలో వీళ్ళ ఆఫీసులు 900 వున్నాయి. అందులో స్వీపర్స్ వాళ్ళే, అటెండర్స్ వాళ్ళే, నైట్ వాచ్‌మెన్ వాళ్ళే. అన్ని పనులు వాళ్ళే చేస్తున్నారు. వీళ్ళ గ్రీవెన్సెస్‌కు సంబంధించిన పిటిషన్ కాపీని తమరికి పంపిస్తున్నాను.

(పిటిషన్ అందజేశారు)

శ్రీ సయ్యద్ సజ్జాద్:- జనాబ్ స్పీకర్ సాహబ్ ఆప్ కే తవస్సుత్ సే చీఫ్ మినిస్టర్ సాహబ్ కీ తవజ్జహ్ మబ్జూల్ కరానా చాహతా హూఁ కి హుజూర్ నిజామ్ నే ఏక్ చేరిటేబుల్ ట్రస్ట్ ఖాయిమ్ కియా థా. ఇస్కే అగ్రాజ్ ఓ మఖాసిద్ యహ్ థే కి రియాసత్ హైదరాబాద్ కే హుదూద్ మేఁ జో భీ గరీబ్ లోగ్ రహతే థే ఉన్ లోగోఁ కీ మదద్ కరనా. ఉన్ లోగోఁ కో మదద్ కరనే కే బాద్ జో భీ రఖ్‌మ్ బచ్ జాతీ థీ ఉస్ రఖ్‌మ్ కో హిందుస్తాన్ కే దూసరే ఇలాకోఁ కే గరీబ్ లోగోఁ కీ మదద్ కరనా థా. లేకిన్ ఇస్ ట్రస్ట్ కే అర్కాన్ లూట్ ఖసూట్ ఔర్ ఇస్ ఇదారా కే పైసే కా ఇస్తేసాల్ కే జిమ్మేదార్ హైఁ. ఇస్ ఇదారా కే సెక్రటరీ అమ్జద్ అలీ ఖాన్ హైఁ జో ఏక్ ఏ.ఎఫ్.ఎస్ ఆఫీసర్ హైఁ. వో ఇస్ ఇదారా మేఁ బద్‌ఉన్వానియాఁ ఔర్ ధాంధలియాఁ కర్ రహే హైఁ. ఇస్ ఇదారా కో తబాహ్ ఓ బర్బాద్ కర్ రహే హైఁ. ఇస్ ఇదారా కే అర్కాన్ కో 2 హజార్ రూపయే ఔర్ మోటర్ కారేఁ దీ జా రహీ హైఁ. ఇస్ ఇదారా కే సెక్రటరీ సాహబ్ కా మాహానా ఖర్చ్ 25 హజార్ రూపయే హై.

మిస్టర్ స్పీకర్:- ఆప్ కో తీన్, చార్ మినట్ వక్త్ దియా హూఁ అబ్ ఆప్ బైఠ్ జాయిఏ.

శ్రీ సయ్యద్ సజ్జాద్:- ఇస్ ట్రస్ట్ కే అర్కాన్ జో మిస్టర్ ఇందిరా గాంధీ ఔర్ పండిత్ జవాహర్‌లాల్ నెహ్రూ కే ఖాస్ లోగ్ థే లేకిన్ ఉన్హోఁ నే ఇన్ ధాంధలియోఁ కో దేఖ్ కే ఇస్ ఇదారా సే ఇస్తీఫా దే దియా హై. మిస్టర్ మహమ్మద్ యూనస్ సాహబ్ ఐ.పి.ఎస్ భీ ఇస్ ట్రస్ట్ కే రుక్న్ థే ఉన్హోఁ నే భీ అప్నా ఇస్తీఫా ఇస్ ఇదారా సే దే దియా హై. అమ్జద్ అలీ ఖాన్ నే యూనియన్ బ్యాంక్ ఔర్ కమర్షియల్ బ్యాంక్ సే అప్నే బేటే మిస్టర్ జుల్ఫర్ జావేద్ కో 70 లాఖ్ రూపయే లోన్ దిలాయా హై. ఇస్ ట్రస్ట్ సే గరీబ్ లోగోఁ కో కోఈ ఫాయిదా నహీఁ పహుఁచ్ రహా హై. జిన్ జిన్ ఇదారోఁ సే అమ్జద్ అలీ ఖాన్ కా తఅల్లుఖ్ హై ఉన్ హీ ఇదారోఁ కో మదద్ కర్ రహే హైఁ. ఇస్ ఇదారా కే పైసే సే అమ్జద్ అలీ ఖాన్ నే లాల్ షికారీ మేఁ ఏక్ మకాన్ 12 లాఖ్ రూపయే మేఁ ఖరీదే హైఁ.

మిస్టర్ స్పీకర్:- క్యా యహ్ సబ్ నిజామ్ చేరిటేబుల్ ట్రస్ట్ సే తఅల్లుఖ్ రఖ్‌తా హై.

శ్రీ సయ్యద్ సజ్జాద్:- యహ్ సబ్ చీజేఁ నిజామ్ చేరిటేబుల్ ట్రస్ట్ సే తఅల్లుఖ్ రఖ్‌తీ హైఁ. ఇస్ ఇదారా మేఁ వో Indirect ఔర్ Direct తరీఖే సే షామిల్ హైఁ. ఇన్ సబ్ చీజోఁ కీ ఇంక్వైరీ సీ.బీ.సీ.ఐ.డీ కే జరియే కరాయీ జాయే.

మిస్టర్ స్పీకర్:- ఆప్ దరఖాస్త్ భేజ్ దీజియే.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, రాష్ట్రములో సుమారుగా 58 వేలు తలయారీలున్నారు. జి.ఓ. నెం. 779, తేదీ. 3-9-1991లో ఈ రోజు 30-9-1991 నాటికి ఎవరికయితే 60 ఏండ్లు దాటివోయిందో వాళ్లందరిని రిటయిర్ కావలెనని రెవిన్యూ డిపార్ట్‌మెంటు వారు ఆర్డరు ఇష్యూ చేశారు. ఈ రోజు సాయంకాలం 25 వేలు తలయారీలు రిటయిర్ అవుతున్నారు. కాబట్టి, వెంటనే వారికి తాత్కాలిక వుత్తరువులను ఇవ్వాలని కోరుతున్నాను. వారికి ఉపాధి మాపడం లేదు. ఈ పిటిషన్‌ను ప్రభుత్వానికి ఫార్వర్డ్ చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్ అందజేశారు)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, చేనేత కార్మికుల గురించి ఈ ప్రభుత్వము ఈ సభలో ఒక ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు· ఇప్పటికి 18 కోట్ల రూపాయలు కూలి క్రింద చేనేత కార్మికులకు ఇవ్వవలసి వుంది· ఆ డబ్బులు రాకపోవడంవల్ల, మొత్తం వాళ్ళు పస్తులుండే పరిస్థితులు అక్కడ వుంటున్నాయి· అది ఏమైంది? ముఖ్యమంత్రిగారు ప్రకటన చేస్తామని అన్నారు· ప్రతిపక్షాలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని కూడా అన్నారు· ఇంతవరకు ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు· వాళ్ళు పస్తులతో వున్నారు· ప్రభుత్వమిచ్చిన హామీలు దివరి రోజున ఇది కూడా వట్టిగా పోతే ఎట్లానండీ? వయచెసి వారిచ్చిన హామీని·····

మిస్టర్ స్పీకర్:– మీ విషయం గురించి, విద్యాసాగరరావుగారు మాట్లాడిన విషయం గురించి ముఖ్యమంత్రిగారిని అడుగుతాను· కూర్చోండి· I asked you to send the Petition. There cannot be direct answers from the Treasury Benches.

శ్రీ ఎ· మాధవరెడ్డి:– శాసనసభ జరిగేటప్పుడు 23 మంది చేనేత కార్మికులు చని పోయారు· ఎన్నిసారులు చెప్పినా చెవిటివాని ముందు శంఖమూదినట్లుగా వుంది· ప్రభుత్వము ఇంతవరకు స్పందించలేదు· ఫోర్ లీగర్సుతో సమావేశమును ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు·

శ్రీమతి డి· నాగవళి:– భావనపాడు ఫిషింగ్ హార్బరుకు 4 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు· దీనికి రిమెయినింగ్ వాల్ కట్టకపోతే, అది టెక్నికల్ అబ్జెక్షన్ అని అన్నారు· ఇసుక మేటలు వేస్తున్నది· ప్రభుత్వము పనికిరాదని అన్నారు· ఇది ప్రభుత్వము చేయకూడదు· పనికి రాదని చెప్పడం జరిగింది· దీన్ని 50 లక్షల ఎస్టిమేట్స్‌తో పంపించడం జరిగింది· మేము జిల్లా మీటింగులో ముఖ్యమంత్రిగారితో చెప్పుకోవడం జరిగింది· వెంటనే యాక్షన్ తీసుకోవలెనని కోరుతున్నాను·

(పిటిషన్ కాపీని స్పీకరు గారికి ఇచ్చారు)

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– ఇది విద్యకి సంబంధించినది· రాష్ట్రంలో వేలాది మంది భాషా పండితుల, పిండే పండితుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి· వాటిని భర్తీ చేయమని కోరుతూ మువచ్చిన పిటిషన్‌ను మీకు పంపుతున్నాను అధ్యక్షా·

(పిటిషన్ అందజేశారు)

శ్రీ పి· సుబ్బయ్య (పలమనేరు):– అధ్యక్షా, రాజీవ్ గాంధీ హత్య సందర్భంలో పార్లమెంటు ఎన్నికలలో చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో జరిగిన విధ్వంసకాండ బాధితులకు ఆర్థిక సహాయాన్ని గురించిన ఈ పిటిషనును మీకు పంపుతున్నాను·

(పిటిషన్ అందజేశారు)

Smt. Christine Lazarus (Nominated):- There is a petition, Sir.

Mr. Speaker:- Please send the Petition.

Smt. Christine Lazarus:- I submit through you, Sir, a G.O.Ms.No. 43, Social Welfare Department was issued which attracts Article 25 of the Constitution of India. Justice has to be done.

(Petition sent to the Hon. Speaker)

శ్రీ జి చిన్నారెడ్డి – అధ్యక్షా, ఒక పెటిషను.

శ్రీ పి రామచంద్రారెడ్డి.– అధ్యక్షా, పెటిషను అంటే ఏదో ఎసోసియేషన్ నుంచో డెలిగేషన్ నుంచి వారి సంతకాలతో వచ్చిన దానిని తీసుకుంటారు గాని ఏదో ఒక లెటరు పాడ్‌పై వ్రాసి ఇస్తే అది పెటిషన్ అవుతుందా?

మిస్టర్ స్పీకర్ – నిజమే. కాని లాస్టు డే అని పర్మిట్ చేస్తున్నాను అంతే.

శ్రీ జి చిన్నారెడ్డి:– అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి అనేక పేరు ఉన్న విద్యా సంస్థలు బి.యిడి కాలేజీలు ఓపెన్ చేయడానికి పర్మిషన్‌కి అప్లయి చేస్తే ఏదో కొన్నిటికే పర్మిషన్ ఇవ్వడం జరిగిందని, దాని పైన వచ్చిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(పిటిషన్ అందజేశారు)

శ్రీ ఎ. విరట్‌రెడ్డి (రామాయంపేట).– అధ్యక్షా, వెల్దుర్తి మండలములో హల్దీ రివర్ ఉన్నది. దాని ప్రక్క నుంచి ఇసుక తీసుకున్నందువల్ల అక్కడ ఉన్న బ్రిడ్జి కూలీ పోతున్నది అనే భయాందోళన ప్రజలలోను రైతులలోను వ్యాపించినది. ఆ సందర్భంలో వచ్చిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(పిటిషన్ అందజేశారు)

శ్రీ ఎన్. వెంకటరత్నంనాయుడు (రాపూరు) – వ్రాజెక్టుల నిర్మాణ సమయముల లోను పరిశ్రమల స్థాపన విషయంలోను భూములను సేకరించే విధానం ఉంది. ఆ సందర్భంలో కందలేరు జలాశయ నిర్మాణము కొరకు శంఖుస్థాపన అప్పటి ముఖ్యమంత్రి గౌరవ నీయులు చేశారు.

మిస్టర్ స్పీకర్:– పెటిషన్ పంపండి.

(పిటిషన్ అందజేశారు)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్).– అధ్యక్షా, డిగ్రీ కాలేజీలలో ఉన్న లెక్చరర్ పోస్టుల ఖాళీలను పార్టు టైము లెక్చరర్ల ద్వారా భర్తీ చేయమని ఇచ్చిన జీ ఓ.ఎం.ఎస్.నెం 278లో నోటిఫికేషన్ లేకుండా ఎస్.టి., ఎస్.సి., బి.సి.లకు సీట్లు ఇయర్ మార్కు చేయకుండా భర్తీ చేస్తున్నారు. ఎలిజిబుల్ కాండిడేట్సు పోయి వారి అర్హతలను చూపించుకోడానికి అవకాశం లేకుండా చేస్తున్నారు. కాబట్టి వాటిలో ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు సీట్లు కేటాయించాలని కోరుతూ అందిన పిటిషన్‌ను పంపుతున్నాను.

(పిటిషన్ అందజేశారు)

ప్రకటన: క్వాలిఫైడ్ టీచర్ల సమస్యల గురించి.

శ్రీ ఎ. సుభాష్ చంద్రబోస్ (భీమవరం):- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా నుంచి రైతు సంఘం వారు పంపించిన పిటిషన్‌ను తమకు పంపిస్తున్నాను. భీమవరం, ఆచంట, మొగలతుర్రు, వీరవాసరం, ఆకివీడు మండలాలలో పొలాలు మునిగిపోతున్నాయి. దీనిని వెంటనే ముఖ్యమంత్రిగారికి పంపవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ అందజేశారు)

శ్రీ కె. జానారెడ్డి (చెలకుర్తి):- అధ్యక్షా, పిటిషన్ ఇదివరకే పంపాను. అక్కడ గుంటలు, చెరువులు తెగిపోయి కోట్లాది రూపాయలు నష్టము జరిగింది. అనేక ఇంట పొలాలు మునిగిపోయి నష్టము జరిగింది. అక్కడ శాశ్వత నిర్మాణాలకు నిధులను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):- పిటిషన్ వ్రాసి పంపారు.

ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖ మంత్రి ప్రకటన

క్వాలిఫైడ్ టీచర్ల సమస్యల గురించి

శ్రీ పి.వి. రంగారావు:- అధ్యక్షా, మీరు ఆదేశించిన ప్రకారం క్వాలిఫైడు టీచర్ల సమస్యమీద ప్రతిపక్ష నాయకులతో నాలుగుసార్లు చర్చించి ప్రతిసారి రెండు గంటలు, మూడు గంటలు చాల ఓపికగా అన్ని దృక్కోణాల నుంచి రాజ్యాంగ బద్ధమైన, చట్టపరమైన, న్యాయపరమైన అన్ని దృక్కోణాల నుంచి పరిశీలించి మానవతా దృక్పథంతో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ ప్రకటన చదివే ముందు ఒకటి రెండు నిమిషాలు దీని పూర్వాపరాలు సభ ముందు ఉంచే ప్రయత్నం చేస్తాను.

అధ్యక్షా, 1989లో జిల్లా సెలక్షన్ కమిటీ వారు టీచర్ల పోస్టులకు ఇంటర్వ్యూ జరపడం జరిగింది. అందులో 40 మార్కులు వచ్చిన వాళ్లు అందరూ సెలక్షన్ కమిటీ ముందు వారు కటాఫ్ మార్కు క్రింద ఏర్పాటు చేసి ఉన్న ఖాళీలను అప్పటి జిల్లా సెలక్షన్ కమిటీ వారు భర్తీ చేయడం జరిగింది.

అయితే, కొన్ని జిల్లాలలో ఉదాహరణకు 100 పోస్టులు, 100 మందితో పాటు 12.30
1.5 శాతం అంటే 30 మందిని పేనల్‌లో పెట్టాము. వారిని కూడా పూర్తి చేసిన తరువాత మ... ఖాళీలను అనుసరించి 1990-91 తరువాత మరల జిల్లా సెలక్షన్ కమిటీని ఏర్పాటుచేసే అవకాశం లేకుండా పోయింది. అయితే యీ జిల్లా సెలక్షన్ కమిటీ అంతకుముందు జిల్లా పరిషత్తు ఛైర్మన్ అధ్యక్షుడుగా ఉంటూ ఉన్నపుడు దానిని మార్చినందువల్ల వారు హైకోర్టుకు పోయినారు. అక్కడ నుంచి స్టే తీసుకువచ్చారు. అందువల్ల జిల్లా సెలక్షన్ కమిటీ అనేది లేకుండా పోయింది కనుక యీ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హత ఉన్న విద్యార్థులు నిజంగా ఇంతకు ముందు వివరించినట్లుగా క్వాలిఫైడ్ టీచర్సు అంటే నిజంగా వారు అనాటికి క్వాలిఫైడ్ టీచర్సు కాదు కాని తరువాత క్వాలిఫికేషన్ పొందిన తరువాత అంటే శాసనసభలో ఏ శాసన సభ్యుడు అయినా మంత్రి కావడానికి క్వాలిఫై అయి ఉన్నా. ముఖ్యమంత్రి కావడానికి క్వాలిఫై అయి ఉన్నా ప్రతీవారు మంత్రి, ముఖ్యమంత్రి

అయ్యే అవకాశం ఉండదు కాబట్టి అదే విధంగా వీరిని టీచర్స్‌గా అప్పుడు వేసుకోడానికి వీలులేకపోయింది· అదే విధంగా యీ విషయాలన్నీ కూడా చాలా స్పష్టంగా ప్రతిపక్ష నాయకులతో చర్చించడం జరిగిన తరువాత 40 శాతం పాయింటుల మీద ఏకాభిప్రాయానికి రావడం జరిగింది· ఇందుకు దోహదం చేసిన ప్రతిపక్ష నాయకులు విద్యాధరరావుగారు, మాధవరెడ్డిగారు, పువ్వాడ నాగేశ్వరరావుగారు, శ్రీ విద్యాసాగరరావుగారు మొదలైన వారంతా ఎంతో ఓపికతో సమస్యలను అర్థం చేసుకొని ఏకాభిప్రాయ సాధనకు చాలా తక్కువ సమయంలో కృషిచేసి ఒక అభిప్రాయానికి రావడం జరిగింది·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఏకాభిప్రాయానికి మేము వచ్చామని ఎవరు చెప్పారు·

మిస్టర్ స్పీకర్:– ఇపుడు సభ్యులు అందుకు అంగీకరించినదీ లేనిదీ మంత్రిగారు స్టేటుమెంటు యిచ్చిన తరువాత వారి అభిప్రాయాలు వ్యక్తము చేయవచ్చును·

డాక్టర్ పి·వి· రంగారావు:– అధ్యక్షా, యీ సమస్య ఎంతో జటిలమైనది· కొన్ని సమస్యలను పరిష్కారము చేసేటపుడు ఆ సమస్యలను జాగ్రత్తగా ఆలోచించకుండా నిర్ణయాలు చేసినపుడు ఒక సమస్యను పరిష్కరించబోయి పర్యవసానంగా 100 సమస్యలను సృష్టించుకొనినవారము అవుతాము· ఇపుడు యీ వర్చులో పాల్గొనిన ప్రతిపక్ష నాయకులు చాలా ఓపికతో, విశాల దృక్పథంతో యీ సమస్యను అర్థం చేసుకొని పరిష్కారం చేసేందుకు మార్గం సూచించడం జరిగింది· అయితే యీ ఉపాధ్యాయుల కోర్కెలు అన్నింటినీ అంగీకరించలేకపోయినా మానవతా దృక్పథంతో ఆ సమస్యలకు కొన్ని మార్గాలు కనుగొని కొన్ని నిర్ణయాలు చేయడం జరిగింది· వాటికి చట్టపరమైన చర్యలు తీసుకోవలసి ఉంది· మేము అంగీకరించిన వాటిని ఒక వివరణ పత్రము ద్వారా అందించి సభలో యీ క్రింది ప్రకటన చేస్తున్నాను·

'గౌరవనీయులైన సభ్యులకు మనవి చేయునదేమనగా:

1989 సంవత్సరపు క్వాలిఫైడ్ టీచర్ల విషయంలో ప్రభుత్వం ఒక ప్రకటన చేయ తలచింది· విషయమంతా రాజ్యాంగపరమైన, చట్టపరమైన అన్ని కోణాల నుంచి పరిశీలించి నాలుగు మార్లు ప్రతిపక్ష నాయకులతో కూలంకషంగా చర్చించి, క్వాలిఫైడ్ టీచర్ల సమస్యను మానవతా దృక్పథంతో చూసి, వారికి యీ క్రింది సదుపాయాలు కల్పించడానికి అంగీకారం కుదిరిందని తెలియజేయడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను·

1· క్వాలిఫైడ్ టీచర్లను అవసరమైన మేరకు వయ: పరిమితిని సడలించి ఇంకొక్కసారి ప్రభుత్వం నిర్వహించే స్పెషల్ సెలక్షన్లకు అనుమతించడం·

2· వారికి ఆ సెలక్షన్లో వ్రాత పరీక్షలలో ఏడు మార్కులు, మౌఖిక పరీక్షలో ఐదు మార్కులు వెయిటేజీ ఇవ్వడం·

3· హైకోర్టువారి అనుమతితో స్పెషల్ సెలక్షను కమిటీలను త్వరిత గతిని ఏర్పాటు చేయడం·

200 రోజుల నుండి నిరాహార దీక్షకు, 18 రోజుల నుండి ఆమరణ నిరాహార దీక్షకు కారణమైన యీ జటిల సమస్యకు పరిష్కారము కనుగొనడంలో సహనాన్ని ఐకమత్యాన్ని, దూరదృష్టిని ప్రదర్శించిన ప్రతిపక్ష నాయకులకు అభినందనలను అందజేస్తున్నాను. న్యాయశాఖ, విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖ మరియు ఆర్థిక శాఖ అధికారుల సహకారం గమనార్హం. శాసనసభా నాయకులు గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డిగారి కృషికి మా కృతజ్ఞతలు అందజేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మంత్రిగారు యీ విషయంలో మా అభిప్రాయం తీసుకొని ఏకాభిప్రాయానికి వచ్చామని ప్రకటించడం జరిగింది. అది సరైనది కాదు. ఎందుకంటే మేము 11,000 మంది టీచర్సు పోస్టులు ఖాళీలుగా ఉన్నపుడు అందులో 6,000 మంది క్వాలిఫైడ్ టీచర్సుకు ఉద్యోగాలు కల్పించమని చెప్పడం జరిగింది. దానికి మంత్రిగారు అంగీకరించలేదు. 6,000 మంది టీచర్సును వేసుకోకుండా వారికి ఉద్యోగావకాశాలు కల్పించకుండా కేవలం పాఠశాలలు టీచర్సు లేకుండా ఉన్నందువల్ల ఏమీ ప్రయోజనమని మేము చెప్పడం జరిగింది. అయినా మంత్రిగారు ఆ 6,000 మందిని స్పెషల్ టీచర్సుగా తీసుకోలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– మంత్రిగారు మంచి ప్రకటన చేశారు. 1989 సంవత్సరం నుంచి క్వాలిఫైడ్ టీచర్సుకు ఉద్యోగాలు కల్పించకుండా వారిని వేసుకోమంటే మంత్రిగారు ఒప్పుకోలేదు. అందువల్ల యిక్కడ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇపుడు ఒప్పందం జరిగిన మాట వాస్తవం అయినా ఏకాభిప్రాయానికి వచ్చామని మంత్రిగారు ప్రకటన చేసారు. అది సరికాదు. ఎందుకంటే ఇపుడు రాష్ట్రంలో సింగిల్ టీచర్సు స్కూల్సులో ఉపాధ్యాయులు లేనందువల్ల అవి నడవడంలేదు. ఇక్కడ క్వాలిఫైడ్ అయినవారు 6,000 మంది దాకా ఉన్నారు. వారికి వయోపరిమితి దాటిపోతుంది. అటువంటి వారికి ఉద్యోగాలు కల్పించకుండా యీ ప్రభుత్వం తరఫు నుంచి మంత్రిగారు అంగీకరించకపోవడం శోచనీయం. ఇక్కడ ప్రభుత్వ కార్యదర్శులకు యీ విషయం చర్చలలో చెప్పినపుడు చట్టరీత్యా కొన్ని యిబ్బందులు ఉన్నట్లు చెప్పినారు. అందువల్ల యీ పాఠశాలలు మూతపడకుండా చూడడానికి 6,000 మంది టీచర్సును యీ ప్రభుత్వం నియమించుకోవడానికి ఒప్పుకోవాలని కోరుతున్నాను.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్):– అధ్యక్షా, యిపుడు యీ 6,000 మంది టీచర్సు విషయం వారి ఉద్యోగాలు నియామకం విషయంలో ఏది అయితే ముఖ్యమైన విషయమో అది పరిష్కారం కాలేదు. వారికి ఉద్యోగాలు కల్పించమని 6,000 మందితో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయమంటే మంత్రిగారు ఆమోదయోగ్యము కాదని చెప్పడం జరిగింది. ఇపుడు ఒ.సి.లకు ఎట్లాగూ రిలాగేషన్ యివ్వడం కుదరదు. ఇపుడు 6,000 మంది క్వాలిఫైడ్ టీచర్సు ఖాళీగా ఉన్నారు కాబట్టి వారికి పని కల్పించడం మంచిది. సింగిల్ టీచర్సు స్కూల్సులో ఉపాధ్యాయులు లేనందువల్ల మూతబడి ఉన్నాయి. ఇపుడు యీ ఉపాధ్యాయులకు పర్మనెంటు పోస్టులు యివ్వకపోయినా డెప్యూటేషన్

ప్రకారంగా అప్పాయింటుమెంటు చేసుకోమని చెప్పినా కాని ప్రభుత్వం వారు ఒప్పుకోవడం లేదు. వారి సేవలను తీసుకోవడానికి ఎంకదుకు యీ ప్రభుత్వం నిరాకరిస్తున్నదీ? లేకుంటే
12.40 వారు అందరూ బజారున పడతారు. ఈ ఆరు వేల మందిని డెయిలీ వేజెస్ క్రింద మంత్రి
మ గారు అప్పాయింట్‌మెంట్ చేయాలి.

శ్రీ కె సాయిరెడ్డి (హుజూరాబాద్) – ఈ క్వాలిఫైడ్ టీచర్స్‌లో చాలా మంది మ్యాత్స్, సైన్స్ కేండిడేట్స్ ఉన్నారు. మన పాఠశాలల్లో మ్యాత్స్, సైన్స్ టీచర్స్ కొరత ఉంది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– మెరిట్స్, డీమెరిట్స్‌లోకి ఇప్పుడు మనము పోలేము. ఆ అగ్రిమెంట్‌ని మీరు ఒప్పుకున్నారా, ఒప్పుకోలేదా మీ పార్టీ వారు – అవునో, కాదో చెప్పండి

శ్రీ కె. సాయిరెడ్డి:– వారు డెయిలీ వేజెస్ మీద పని చేయడానికి ఒప్పుకోవాలి ఇప్పుడు వారు రెడీగా ఉన్నారు పరీక్ష పాస్ అయి ఉన్నారు డి ఎస్ సీ లో వెయిటేజీ ఆర్డర్ అడ్డము రాదు. దయచేసి మంత్రిగారు ఇప్పటికైనా కన్సిడర్ చేయాలి

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య.– ఇది మాత్రం క్వాలిఫైడ్ టీచర్స్‌ను అవసరమైన మేరకు వయోపరిమితి అంటేనే దానిలో మతలబు ఉంది. ఇది మాత్రం 6 వేల మంది టీచర్స్‌కు ఉపయోగపడేది కాదు. 6 వేల మందిలో ఏదో కొద్ది మందికి ఇచ్చి కొంత మందికి అన్యాయం చేయడం సరయినది కాదు. వారు చాలా దీర్ఘంగా, 200 రోజులు కాదు, 220 రోజుల నుంచి చేస్తున్నారు. ఇంకా కొంతమంది నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ కండిషన్స్ పెట్టకూడదు, టీచర్స్ అవసరం మనకు. అక్కడ స్కూళ్లలో టీచర్స్ లేరు. ఈ పరిస్థితులలో ఇక్కడ మాత్రం మనము శాసనసభలో నూటికి నూరుపాళ్లు వసతులు పెంచుకోవడం, జీతాలు, భత్యాలు పెంచుకుంటే బయట నిరాహారదీక్ష చేస్తున్న వారి విషయములో ఇది అన్యాయం, ఇలా చేయడం సరయినది కాదు. వారికి 6 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వాలి. ఆ రకంగా ఏ ఇబ్బంది రాకుండా టీ.ఓ. మార్చి 6 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి పూనుకోవాలి.

శ్రీ సయ్యద్ సజ్జాద్:– క్వాలిఫైడ్ టీచర్ کو مستقل کرنے کیلئے ہماری پارٹی بھی تائید کرتی ہے۔ اسی طریقہ سے اردو ٹیچرس کو بھی کوالیفائیڈ ٹیچر کے ساتھ گنجائش فراہم کرکے انھیں بھی ملازمت فراہم کریں۔

శ్రీ కె. రామచంద్రారావు (కొల్లాపూర్):– అధ్యక్షా, ఇది అంగీకారం కుదిరినది అంటున్నారు, ఎవరి మధ్య కుదిరింది? క్వాలిఫైడ్ టీచర్స్, ప్రభుత్వం మధ్యనా లేక ప్రభుత్వ పక్షం, ప్రతిపక్షాల మధ్యనా, అది ఏదో వివరణ ఇస్తే బాగుంటుంది.

—

సభా కార్యక్రమము

శ్రీ ఎం. కోదండరెడ్డి:– ఈ రోజు సభ సమావేశం అయినప్పుడు కుడుపూడి ప్రభాకరరావుగారు అధ్యక్ష స్థానములో ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, ఆంధ్ర పత్రిక ఆ సిబ్బందికి సంబంధించిన సమస్య వచ్చింది. మీరు అధ్యక్ష స్థానములో మూడవ వ్యక్తిగా ఉన్నారు. దాని విషయములో.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వేరే సబ్జెక్టు ఇప్పుడు కాదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- స్పీకర్‌గారు ఏదో రకంగా అవకాశం ఇస్తామని చెప్పారు. ఈ పత్రికకు సంబంధించిన 350 కుటుంబాలు రోడ్ల మీద ఉన్నారు. వారికి ఆరు మాసాల నుండి జీతాలు లేవు. దానివల్ల వారి పరిస్థితి, ఈ పత్రిక సిబ్బంది సమస్యలు తీవ్రముగా తీసుకొని మీరు కార్మిక మంత్రి గారికి చెపుతారో లేకపోతే పారిశ్రామిక మంత్రిగారికి చెపుతారో లేక ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతారో ఈ సమస్యను తీర్చవలసినదిగా మీతో మనవి చేస్తున్నాను. ఇది దాదాపు స్వాతంత్ర్య పోరాటము 1913 నుంచి ఈ పత్రిక నడప బడుతూ ఉంది.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కాపీ ఉంటే ఇవ్వండి, గవర్నమెంటుకి పంపుతాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- దీని ప్రతి మీకు కూడా ఇవ్వడం జరిగింది. మీరు దయతో ఈ సమస్యను తీవ్రంగా తీసుకొని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి వారి సమస్యను తొందరగా తేల్చమని తమరిని అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గవర్నమెంటుకి పంపుతాము. సమరసింహారెడ్డి గారు స్టేట్‌మెంట్ చేస్తారా? It is left to your option.

Sri D.K. Samarasimha Reddy:- Most of the Floor Leaders are not present now. I thought it is appropriate when they are present here. I will make a statement.

స్వల్ప వ్యవధి చర్చ

శాంతి భద్రతలు

Mr. Deputy Speaker:- Now we shall go to the discussion on the topic selected. We are going to take up Law and Order subject.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, before we take up Law and Order subject, we want that Rajiv Gandhi's unfortunate post assasination violence is brought up. You have agreed. Let us go on that; then Law and Order.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు ఏమైనా చెపుతారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డిస్కషన్ లేదు. ఇప్పుడు అపోజిషన్ పార్టీలు ఎగ్రీ అయ్యాయంటే మేము ఎగ్రీ కాలేదన్నారు. మంత్రిగారి రిప్లయి దీనికి ఏమీ లేదు.

Minister for Home (Dr. M.V. Mysoora Reddy):- Sir, I invite your attention. ఈ విషయములో గౌరవనీయులైన సభ్యులు రాజుగారు రైయిడ్ చేసిన విషయములో రాజీవ్ గాంధీగారి హత్య తరువాత జరిగిన సంఘటనల మీద

ప్రభుత్వం అల్‌రెడీ రిట్నెర్డ్ సుప్రీంకోర్టు జడ్జితో కమీషన్ వేసింది. ఈ మేటర్ సబ్‌జుడిస్. ఈ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ కూడా వదివి వినిపిస్తాను. తరువాత ఈ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో లేని విషయాలు ఉంటే చర్చించవచ్చు. ఎందుకంటే టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ అందరి దృష్టికి తీసుకువస్తాను. ఈ సంఘటనలపై జి.ఓ.ఎం.ఎస్.నెం. 511 ప్రకారం The Government of Andhra Pradesh had appointed a Commission, under Section 3 of the Commission of Enquiry Act, 1952 (General Act 60/52). Government of Andhra Pradesh had appointed a Commission of Enquiry consisting of a Single Judge, namely Justice M.R. Ansari, Retired Chief Justice Jammu and Kashmir to enquire into the incidents that followed the assasination of Rajiv Gandhi on 21-5-1991. The terms of reference are.....

(a) To findout the circumstances leading to the violence and damage to private and public properties in different parts of the State after the assasination of Rajiv Gandhi on 21-5-1991.

(b) To identify the persons, groups, organisations if any, responsible for the assasination and the precautionary measures taken by the law enforcing authorities to prevent violence and damage to the properties.

(c) To evaluate effectiveness and promptitude of the action taken by the law enforcing authorities to deal with the situation and

(d) The lapses, if any, on the part of any person or authority in dealing with the situation. ఈ టెరమ్స్ ఆఫ్ రిఫెన్స్‌తో కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీ వేసేసారు జస్టిస్ అన్సారిగారు కూడ He assumed charge. He also issued notification that the public may file their affidavits. కాబట్టి ఈ విషయం సబ్‌జుడిస్ అవుతుంది ఇప్పుడు డిసకస్ చేయడం. ఇవి కాకుండా వేరే ఏమైనా ఉంటే మాట్లాడమనండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాజుగారు The terms of reference are so comprehensive and wide that they cover all aspects. You consider that aspect also.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the terms of reference is one part. The second part is, the victims are totally left on the roads. There is no mention in the terms of reference.

Mr. Deputy Speaker:- What compensation he has to be given రీజన్ ఉంది దీనిలో·

Sri P. Ashoka Gajapathi Raju:- That is not part of the Terms of reference.

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- ఉంది సార్· టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో పిక్చిమ్స్, ప్రెపేటు, పబ్లిక్ అన్నీ ఉన్నాయి దానిలో·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాంపెన్సేషన్ ఏస్పెక్ట్ కూడా ఉందా? regarding properties of private persons and public and the compensation అని కూడా ఉంది· కాంపెన్సేషన్ పే చేయడం, పే చేయకపోవడమా, పే చేస్తే ఎట్లా పే చేయాలి– ఆ ఏస్పెక్ట్స్ ఏమైనా·····

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- కాంపెన్సేషన్ గురించి అది వేరే సమస్య· ఇన్సిడెంట్స్ గురించి చర్చించవలసిన అవసరం లేదు·

Sri P. Ashoka Gajapathi Raju:- It is necessary to bring the facts to the notice of this August House.

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- కమీషన్ వేసిన తరువాత ఫాక్ట్స్ తీసుకురావలసిన అవసరం లేదు సభకు· ఈ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో ఉన్న సమస్యలను చర్చిస్తే మాత్రము అది సబ్‌జుడిస్ అవుతుంది· మీ దృష్టికి తీసుకు వస్తున్నాను·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, Here it happened that we in Opposition have been singledout and in fact the role played by the Congreee is the predators.

Mr. Deputy Speaker:- The point is whether it is an organisation responsible or some individuals are responsible.

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- సమస్యలు అన్నీ జుడీషియల్ కమీషన్ ముందు వస్తాయి· వాటిని అన్నిటిని డిస్‌కస్ చేయవలసిన అవసరం లేదు·

(ఇంటరప్షన్)

వారికి ఎక్స్‌పీరియన్స్ ఉంది· నేను చెప్పవలసిన అవసరం లేదు· ఈ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ అన్నీ మీ ముందు పెట్టాను· ఈ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో ఉండే సమస్యలను చర్చించడం జడ్‌జుడిస్ అవుతుంది· ఆ విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను· వారు మాట్లాడే 12·5C
మాటలు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో ఉన్నాయా? వారు మాట్లాడే మాటలన్నీ రికార్డులోకి పోతున్నాయి· మీరు ఎలా చేస్తున్నారా అధ్యక్షా? He is alleging Sir.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌కు సంబంధించినంతవరకే· అసలు డిస్కషన్ ఎలా చేయడం లేదు·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, it is imperative and we feel strongly that this matter may be discussed on the Floor of this House. This is the political action taken by the Ruling Party in our State Sir.

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- మీరు డిస్కషన్‌కు అనుమతిస్తున్నారో లేదో రూలింగ్ ఇవ్వండి· He is alleging. Sir, I am asking to give a Ruling on this matter.

Mr. Deputy Speaker:- About this matter and the terms of reference, I am not going to allow for discussion.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I can understand that this Government is trying to go back Sir. Here, they have.....

Dr. M.V. Mysoora Reddy:- Sir, nobody is going back. We are adhering to the Rule.

Sri P. Ashoka Gajapathi Raju:- They have given a note i.e. by this Minister on 27-9-1991. With regard to this - assasination of Mr. Rajiv Gandhi Sir, here, they have mentioned that in this incidence 1096 were booked and 1356 persons were arrested. This is an example, I am giving you Sir.

Mr. Deputy Speaker:- Those facts - we know and.....

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the D.G.P. gave a statement on 11-6-1991 (I am having copies also and I am sending them to you Sir). They came in many papers also Sir. Therein he has said: Cases registered - 1513 - persons arrested 4836. Sir, the Government is again withdrawing cases on all these arsonists - because they are involved. We have a definite strong feeling on this Sir. We want to raise it Sir.

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- కంపెన్సేషన్ గురించి లా అండ్ ఆర్డర్‌లో డిస్కషన్ చేయవచ్చు· అందుకు ఇబ్బంది లేదు· మీరు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో 'బి' చూడండి· "Identification of persons, groups, organisations if any responsible for this incidence." కాని మీరు డిస్కషన్‌కు అటో చేస్తే ఇవన్నీ రికార్డులోకి పోతున్నాయి·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కోర్టు ముందున్న విషయాలు ఎఫెక్ట్ కాకుండా వేరే విషయాలు మాట్లాడవచ్చు· కాంపెన్సేషన్ విషయం మాట్లాడవచ్చు·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the thing is, this is a very complicated issue.

Mr. Deputy Speaker:- It is a very serious one also. There was sufficient agitation, I mean, there was vast destruction and subsequently agitation took place. A Supreme Court Judge has been appointed and very wide terms and comprehensive terms were given as a result of the agitation and on the demand of the public. Therefore now having kept the matter in the hands of the Supreme Court Judge, and we cannot decide the things here once again.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we are not deciding. We are pointing out the inadequacies of the Government, wherein the Government has willfully and knowingly shielding the culprits.....

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– మీరు రూలింగ్ ఇచ్చినా వారు గవర్నమెంట్ మీద, పార్టీ మీద, అన్నింటి మీదా ఎలిగేషన్స్ వేస్తున్నారు·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, even Hon'ble Members here, Sir, Dr. Jayamma, like that, Macherla Sivaramakrishna Prasad, and Sri V. Chander Rao - they are Hon'ble Members of this House. They have been the victims. This is a matter driving strong feelings also.

Dr. M.V. Mysoora Reddy:- Sir, on technicalities he can discuss. How can he bring all those names and things Sir?

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I would also like to mention the names of the accused.

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– మేటర్ సబ్‌జుడిస్ అయినప్పుడు మీరు డిస్కషన్‌కు అనుమతించడానికి వీలులేదు· He went on accusing everything and whatever he wants.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– గౌరవ మంత్రిగారు టర్న్‌ఓ ఆఫ్ రెఫరెన్స్ సంగతే చెప్పండి, మిగతాది చెప్పవద్దు అంటున్నారు: నాకు అర్థం కానిది ఏమిటంటే కేసులు పెట్టబడ్డాయి· అల్‌రెడీ పర్సన్స్ ఐడెంటిఫై అయ్యారు· కాని మళ్ళీ ఆ వ్యక్తులు ఎవరు అంటే – వారిని తప్పించే ప్రయత్నం జరుగుతున్నదని అనుకొనే పరిస్థితి వస్తుంది· రెండవది, నష్ట పరిహారం ఇస్తానన్నది, ఏమైంది?

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– నష్టపరిహారం విషయం లా అండ్ ఆర్డర్‌పై డిస్కస్ చేసేటప్పుడు చెప్పవచ్చు· ఈరోజు లా అండ్ ఆర్డర్‌పై డిస్కషన్ వుంది·

ఎన్· రాఘవరెడ్డి:– ఇందులో రెండు సమస్యలు వున్నాయి· రాజీవ్‌గాంధీ అసాసినేషన్ తరువాత పెట్టిన కేసులను ఎత్తివేయడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా?

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– జుడీషియల్ ఎంక్వయిరీ జరుగుతోంది· ఎఫిడెవిట్స్ ఫైల్‌చేశారు· జుడీషియల్ ఎంక్వయిరీ అయినాక దానిమీద నిర్ణయం తీసుకోబడుతుంది· జుడీషియల్ ఎంక్వయిరీలో వున్న విషయాలను చర్చించడం సబ్‌జుడిస్ అవుతుంది· కాంపెన్సేషన్ విషయం చెప్పాలంటే లా అండ్ ఆర్డర్ పరిస్థితిపై చర్చ వుంది కాబట్టి అప్పుడు చెప్పవచ్చు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాఘవరెడ్డిగారూ, అంతవరకు మీరు గవర్నమెంట్ నుంచి ఎస్యూరెన్స్ అడగవచ్చు· జుడీషియల్ ఎంక్వయిరీ పూర్తయి రిపోర్ట్ వచ్చే లోపల మీరుపెట్టిన కేసులు ఎత్తివేస్తారా అని అడగవచ్చు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– వారు చెప్పిన టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ చూస్తే అసలు నేరస్తులను తప్పించేందుకు అవకాశం కల్పించేట్లు ఉంది· నేరస్తులను గుర్తించేదాకా వారు నేరస్తులే కాదనే ప్రమాదం ఉంది· ప్రభుత్వమే అలా వారిని తప్పించేట్లు ఉంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో మీరే పెట్టించారు· ఇప్పుడు తీసివేయమంటారా?

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఇది తల్లో విషం పెట్టినట్లుగా ఉంది·

Mr. Deputy Speaker:– "Identification of persons responsible for this destruction" అని కూడా దానిలో ఉంది·

Sri N. Raghava Reddy;– Sir, responsible persons already identified. కాని పార్టీ విషయం వచ్చేటప్పటికి వారిని తప్పించే ప్రయత్నం చేస్తున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హోమ్, పోలీసులు, గవర్నమెంటు ఇంతవరకూ తీసుకొన్న చర్యలు బాగానే ఉన్నాయి· జుడీషియల్ ఎంక్వయిరీ అక్కరలేదంటారా?

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఇంకా కొంతమంది విడిపోయారు అనేది ఉంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జుడీషియల్ ఎంక్వయిరీ వేశాక మళ్లీ ఇప్పుడు చర్చిద్దామంటే ఎట్లా? అల్‌రెడీ బుక్‌చేసిన వాళ్లను ఏమైనా వదిలేస్తున్నారా అని అడగండి· అంత వరకు – you can obtain the assurance from the Government regarding that.

Sri P. Ashoka Gajapathi Raju:– Mr. Speaker Sir, I would like to draw your attention regarding Rule 66 and the proviso

and also Rule 82 and proviso. I will read out Rule 66 - proviso:- "Provided that the Speaker may in his discretion allow such matter being raised in the Assembly as is concerned with the procedure or subject or stage of enquiry if the Speaker is satisfied that it is not likely to prejudice the Commission or Court of Enquiry or a Competent Authority".....

Dr. M.V. Mysoora Reddy:- That rule is meant for Adjournment Motion Sir. విజయవాడ ఇన్సిడెంట్స్ మీద ఆరోజు వేయలేదు అనుకొంటాను·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, cannot I make a submission to you? For that also, am I not going to be permitted Sir? You see the proviso of Rule 82 also. It is said "Provided that the Speaker may, in his discretion allow such matter being raised in the Assembly as is concerned with the procedure or subject or stage of enquiry if the Speaker is satisfied that it is not likely to prejudice the consideration of such matter by the Tribunal or Commission or Court of Enquiry....."

Sir, there are numerous precedents under which, in the rulings also from the Chair, wherein the Speaker have allowed to debate on things under Commission of enquiry Sir. First of all we believe.

Mr. Deputy Speaker:- Even, if we allow such discussion, is it not a bad precedent? Is it not contrary to the rules?

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, when the unfortunate Vijayawada riots were also discussed on this floor of the House, this thing was there. Communal violances were also discussed Sir.

Dr. M.V. Mysoora Reddy:- Sir, I am not telling about the violence. On these things, there is a judicial commission appointed. విజయవాడ ఇన్సిడెంట్స్ మీద ఆరోజు వేయలేదనుకొంటాను·

Sri P. Ashoka Gajapathi Raju:- There are numerous cases. In the Report also it has been given.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అపోజిషన్‌వారే ఎక్కువ సమయాన్ని తీసుకొని సభా సమయాన్ని వృధా చేస్తుంటే అధికార పార్టీవారి టాపిక్స్ కూడా ఉన్నాయి·

శ్రీ పి· అశోకగజపతిరాజు:- చాలా టాపిక్స్ ఉన్నాయి· వాస్తవమే, I am not against that. The problem here is - this is a violence of an unprecedented nature, done by people who are not expected to do any violence.

Mr. Deputy Speaker:- That is why a Supreme Court Judge was appointed at your request.

Sri P. Ashoka Gajapathi Raju:- The Supreme Court Judge was appointed Sir. But our demands are very clear Sir.

Mr. Deputy Speaker:- When the Supreme Court Judge was appointed we cannot by-pass the Judge now. We cannot by-pass the judiciary now.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, we are not by passing. There are only three demands that my leader made at that particular time Sir. Demanding a judicial enquiry and a report to be submitted and made public within 40 days; punishment for all the criminals whatever stage they were in Sir; and identify the victims and fully compensating the victims Sir. Even these demands, after all these months, have not been met Sir. We have been desparately trying to raise this issue from the beginning of this House Sir.

Dr. M.V. Mysoora Reddy:- Whatever their desperation may be, there are some rules Sir.

(Interruptions)

గౌరవంగా మాట్లాడేది నేర్చుకోండి? అది మంచిది కాదు· భాషను సక్రమంగా ఉపయోగించండి? భాషను సక్రమంగా ఉపయోగించకపోతే సరైన రీతిలో నేను కూడా మళ్లీ అడుగుతాను· ఆ ఓపిక ఉంటే ఉపయోగించండి· ఓపిక లేకుంటే కూర్చోండి·

Sri P. Ashoka Gajapathi Raju:- The Minister is going about like a jack in the box Sir.

Mr. Deputy Speaker:- Please don't blame like that.....

(Interruptions)

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- మీరు అనే మాటలకు అర్థం ఉందా? భాషను సక్రమంగా ఉపయోగించండి·

Mr. Deputy Speaker:- Please don't indulge into provocative language unnecessarily. Let us formally and peacefully examine the position. That is all.

Sri P. Ashoka Gajapathi Raju:- The Minister gets up and provokes. Then what can I do Sir?

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామ్‌మోహనరావుగారు దయచేసి కూర్చోండి· పర్మిషన్ ఇవ్వకుండా మీరు మాట్లాడనక్కరలేదు· The loss here is more than crores of rupees.

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- అన్ని చోట్ల నష్టాలు జరిగాయి· ఆ విషయంలో Judicial Commission వేశారు· దానికి కావలసిన terms of reference widerగా ఉన్నాయి·

Sri P. Narasimha Reddy (Zaheerabad):- Sir, Point of Order. Let me read out Rule 82. "No resolution which seeks to raise discussion on a matter pending before any statutory tribunal or statutory authority performing any judicial or quasi judicial functions or any Commission or Court of Enquiry or a competent authority appointed to enquire into or investigate any matter shall ordinarily be permitted to be moved.

Provided that the Speaker may, in his discretion allow such matter being raised in the Assembly as is concerned with the procedure or subject or stage of enquiry if the Speaker is satisfied that it is not likely to prejudice the consideration of such matter by the Tribunal or Commission or Court of Enquiry."

Sir, It is mandatory provision. So, it should not be allowed for discussion here in this matter. This is already referred to the Tribunal - the Court of Enquiry. So these matters cannot be discussed in this House Sir. I want the Chair to give a Ruling on this. There is no clear rule - this may be explained Sir.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the rule which the Hon'ble Member has uoted itself has the basic reason for it. We have had discussions over large number of topics on which

Judicial Enquiries were pending Sir, In this August House, from 1978 onwards - since I have been a Member - I have seen, heard and participated in those discussions. It is not that we have not participated. The idea is that the Judicial Enquiry in this particular case should not be prejudiced. I don't think Sir, that our discussion and discussing the facts are going to prejudice a persons of a renouned status of our Retired Chief Justice of our High Court. So, we would like to discuss this issue here Sir. We would like to point out the Government's failures, Sir and we would like to ask them as to why they are not implementing the Rule of the Land in this State Sir?

Dr. M.V. Mysoora Reddy:- Sir, వారు మాట్లాడే మాటలు రికార్డులోకి పోవడం న్యాయం కాదు· డిస్కస్ చేయవచ్చు; చేయకూడదు అనే మాటలు మాట్లాడండి? గవర్నమెంటు ఫేల్యూర్ అని మాట్లాడవలసిన అవసరం లేదు· He is commenting - alleging against the Supreme Court Judge. సుప్రీం కోర్టు జడ్జిని వేయా లని అడిగారు· Retired Judge of the Supreme Court Sri Ansari గారిని బ్లేమ్ చేస్తున్నారు·

Mr. Deputy Speaker:- All those comments should not go on record.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, నేను ఏమీ కామెంటు చేయడం లేదు అధ్యక్షా· I am not commenting against Sri Ansari. I resent the Minister to speak like this. I did not comment against Sri Ansari. I am not like you.

(Interruptions)

Mr. Deputy Speaker:- Yes, if you have not commented, you need not get angry for that.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, If the Minister misleads - how is it?

Dr. M.V. Mysoora Reddy:- I am not misleading Sir - he has already told Sir.

(Interruptions)

Sri P. Ashoka Gajapathi Raju:- I never commented against Sri Ansari Sir. He is a respectable Retired Senior Judge of

the High Court of Jammu and Kashmir Sir. I am also aware of that. It is not that I am not aware of it. I have never commented on him, neither any Member of my Party commented on him.

Mr. Deputy Speaker:- Then, it is very nice.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– డబ్బు యిందులో ఖర్చు అయినది· సింగరేణి కాలరీస్ మీద స్టేటీ గవర్నమెంటు ఎక్స్‌చెక్కర్ పడలేదు అని చెప్పారు· ప్లానింగు కమీషను ఎన్నో కోట్ల రూపాయలు పడ్డాయని చెప్పింది; రికార్డులు ఉన్నాయి· నేను స్పష్టముగా చెప్పాను ఎన్నో కోట్ల రూపాయలు పడ్డాయని· యిది కోట్ల రూపాయలకు చెందినటువంటి అంశము· భవిష్యత్తులో దీని మీద నిర్ణయము తీసుకోవలసిన అంశము యిది· వారు ఏదైనా వొరపాటుగా చెప్పి ఉంటే అభ్యంతరం లేదు· మాకు వ్రాతపూర్వకంగా యివ్వాలి· దైవ్వు చేయించి మాకు యివ్వండి·

Mr. Deputy Speaker:- No doubt, under the rules, you are entitled to make a statement. కాని లోగడ యిటువంటివి డిస్కషన్‌కు వచ్చినప్పుడు రిటన్‌గా యిచ్చినవి ఉన్నాయి·

Sri D.K. Samarasimha Reddy:- It was only on two issues. I will make a statement before the House. That is what I have stated the other day. I need not repeat it. They have already

moved a privilege motion. Let the Law take its own course. I am prepared to face it. On the two issues, I will make a statement in the House.

(Interruptions)

Let me complete it.

శ్రీ టి· సీతారాం:– ఈ రోజు హౌస్ ఉదయం 9–30 గంటల నుంచి జరుగుతూ ఉంది· ఉదయం ముఖ్యమంత్రి గారి దగ్గర నుంచి మీగిలిన మంత్రులు స్టేటుమెంట్లు యిచ్చినారు· శ్రీ పి·వి· రంగారావుగారు స్టేటుమెంటు రీటన్ పూర్వకంగా యిచ్చినారు· మిగిలిన మంత్రులు కూడా సభ ముందు పెట్టినారు వారు యిదివరలో హోమ్ యిచ్చిన ప్రకారంగా· లా టేక్ ఇన్ ఇట్స్ ఓన్ కోర్సు అని సమరసింహారెడ్డిగారు అంటున్నారు· ఆ సంగతి తెలుసు· సభకు కొన్ని సాంప్రదాయాలు ఉన్నాయి· దయచేసి కొన్ని బెడ్ ప్రిసిడెంట్స్ ఎలా చేయకండి· స్పీకరుగారు మా రెస్క్యూకు రావాలి· భవిష్యత్తులో యిటువంటివి జరగ కుండా ఉండాలంటే రీటన్ స్టేట్‌మెంటు యివ్వాలి·

శ్రీ టి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, అసెంబ్లీలో ఈ సమస్య మీద చాలా తీవ్ర మైన చర్చలు జరిగి సభను ఎడ్జర్న్ చేసి ఫ్లోరు లీడర్సుతో సమావేశము జరపడం జరిగింది యిదివరలో· అంత ప్రాధాన్యత ఈ అంశానికి ఉంది· మంత్రిగారు చెప్పగలుగుతారట· అట్లాంటి సమర్థులైన లా మినిస్టరు గారు·····

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– లా ఎందుకండి·····

4·00 సా· శ్రీ టి· వెంకటేశ్వరరావు:– ఆయన అటుది యిటు యిటుది అటు తిప్పగలిగే సమర్థుడు· మీరు చాలా వివరణమైన చర్చలు జరిగిన తరువాత, దానిలో 3–4 ఇష్యూలు ఇన్వాల్వయి వున్నాయి· (1) జర్మనీ కంపెనీకి సంబంధించినంతవరకు ఆ ఇచ్చిన బొండర్ల విషయంలో హడావిడిపడి బోర్డు ఆఫ్ డైరక్టర్లలో కూడా వివాదం ఏర్పడి మెజారిటీ రాక పోవడంవల్ల, కాస్టింగ్ వోటు కూడా వేశారు· అవిధంగా దాన్ని అక్కడ ఇవ్వడానికి అంగీక రించారు· దానివల్ల ఇక్కడ నష్టముందనేది ఒక భాగము· రెండవది, రెసిడెన్షియల్ ఆఫీసరుగా వున్న సేతురామన్ ఇసుక సింపడానికి వచ్చినటువంటి కోల్ ఇండియా వారు ఇచ్చిన రెండు చెక్కులను తన బ్యాంకులో వెసుకొని తన పేరుతో, తిరిగి సింగరేణి కాలరీస్ వారు అడిగిన తరువాత గానీ, అది నోటీసుకు రానంత సీరియస్ తప్పుకు పాల్పడ్డాడు· బ్యాంకు ఆ రకంగా 10 లక్షలు ఇస్తానని చెప్పింది· ఇలాంటి సమస్యలన్నీ ఇన్వాల్వయి వున్నాయి· దానితోపాటు సింగరేణి కాలరీస్‌కు సంబంధించినంతవరకు ఇచ్చిన రిపోర్టులో మీరు ఇంకా ఒక నోటు ఇచ్చారు· కట్టలకు సంబంధించినంతవరకు సపోర్టు కట్టలు దీనికి సంబంధించినంతవరకు ఫ్రాడ్ జరిగినట్లుగా రుజువయిందని చెప్పారు· దీనికన్నిటికి సంబంధించి నేను సమాధానము ఇస్తాను అని అన్నారు· ఇంత కీలకమైన సమస్యకు ఆయన ఇంత సమర్థవంతంగా ఆన్సర్ చేయగలిగిన మంత్రి ఈ విషయాన్ని రూలు ప్రకారంగా నేను చెబుతాను అన్న మంత్రిగారు దానికి వ్యాతమూలకంగా సమాధానం ఇవ్వడంలో వారికి వచ్చిన ఇబ్బంది ఏమిటో నాకు అర్థం కావడం లేదు· ఇది ఒక రకంగా మా హక్కులను హరించినట్లు అవుతుంది· అది మంచి సాంప్రదాయం కాదు· తమరు

సింగరేణికి చెందిన అంశములపైన·

రూలింగ్ ఇవ్వాలని మా విజ్ఞప్తి· ఇట్లనే మేరు ఇటువైపు వున్నప్పుడు, అటువైపు ప్రభుత్వము ఏదయినా మాట్లాడితే వాయిదా వేయించి, మేరు మరల సమాధానము తెప్పించుకొనేవారు· ఆ చరిత్ర మీకు గుర్తుంటే దయచేసి, వ్రాతమూలకంగా స్టేట్‌మెంట్ ఇప్పించండి· మేము చెప్పిన ఈ మొత్తం సమస్యలమీద వివరమైన స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు· తమరూ వున్నారు; ఆ సందర్భంలో· నేను కొన్ని అనలేదని అంటే మేము వేయగలిగింది ఏమీ లేదు· మా హక్కులను కాపాడే బాధ్యత మీమీదుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సమరసింహారెడ్డిగారూ, ట్రీఫ్‌గా లేక స్మాల్ మ్యాటర్స్ అయితే కాపీలు ఇవ్వడం లేదు కానీ, స్టేట్‌మెంట్ లెంగ్తీగా వున్నప్పుడు, ఇంపార్టెంట్ అయినప్పుడు ఏదయినా కాపీలు ఇవ్వడమనేది రూల్సులో మాండేటరీగా లేకపోయినప్పటికీ, కాపీలు ఇవ్వడమనేది యూజువల్ ప్రాక్టీస్· కాపీ లేదని నేను కుదించమని నేను చెప్పడం లేదు· వారు ఎలాబరేట్‌గా అడుగుతున్నారు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– నేను రెండే ముక్కల్లో చెబుతాను· లెంగ్తీ కాదు·

Sri P. Ashoka Gajapathi Raju:- Personally I agree with my friend. The Minister had given an assurance because there may be some discrepancy in coal allotment for cement and power sectors. What he answered under rule 304 basing on that I am bringing it to your notice. He also mentioned that he would clarify it.

Sri D.K.Samarasimha Reddy:- It is a small matter. I will be very brief.

Mr. Deputy Speaker:- It is the practice of the House.

Sri D.K. Samarasimha Reddy:- If it is a lengthy statement, definitely I will give. But it is not a lengthy one.

Mr. Deputy Speaker:- The precedent is that you have to give.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– సాధారణంగా ఈనాడు పాలసీ స్టేట్‌మెంట్ అనేది కాకుండా– ఏ గొడవ లేనిది కాదు ఇది· పెద్ద గొడవ జరిగి కాంట్రావర్సీయల్‌గా వున్నప్పుడు దానిమీద మీరు స్టేట్‌మెంట్ ఇస్తున్నప్పుడు, వ్రాత మూలకంగా స్టేట్‌మెంట్ ఇవ్వడంలో మీకున్న ఇబ్బంది ఏమిటి? వచ్చిన నష్టం ఏమిటి? స్టాపు లేదా? టైపిస్టు లేరా? వారు చెప్పే రెండు మూడు మాటలను టైపు చేసి ఇమ్మనమనండి· వ్రాత మూలకంగా స్టేట్‌మెంట్ ఇస్తే, మాకు ఎప్పుడయినా కంపేర్ చేసుకోడానికి వీలుంటుంది· అందువల్ల సప్లయి చేయడం ఇబ్బంది పడవలసిన అవసరం ఏముంది?

Sri D.K. Samarasimha Reddy:- You cannot make it under rule 162 and 164. That doen not arise here. What I have said on that day is very clear. The only point which I said categorically here is about Mr. Sethuraman's issue and the other one is about chokes issue. The rest of the issues, when you insisted for appointment of a House Committee, I said categorically 'No'. That is all. There is nothing more to add and nothing to delete. Over and above, they have pursued their remedy. I will face it. So far as the two issues are concerned, my statement is very clear. 1) CHOKES:- There is nothing illegal that has been found even according to the Inspector General's Report. There may be irregularity. Even if it is an irregularity, it is confined to the two officials. Those two officials are retired long before and their gratuity is being finalised. So far as the second issue 2) SRI SETHU RAMAN:- It is a fact and I admitted that two cheques that were taken by him were put into a separate account. I did look into it and separate account is not the individual account, it is also an official account. But it does not relieve him of his responsibilities keeping it in his account though it is official and he has acted contrary to the instructions issued from the head office and violating the directions issued from the head office and keeping that amount in the Resident Officer's Account. His services were terminated from 24th of this and a permanent Officer has been appointed to take charge. Hon'ble Member may take note of it. That is all I have to make a statement.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రీడిన్ స్టేట్‌మెంట్ సప్లయి చేసి వుంటే బాగుండేది కదా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- దానికి అవసరం ఏమీ లేదు· మొన్న డిటెయిల్డ్‌గా వ్రాతమూలకంగా స్టేట్‌మెంట్ ఇచ్చాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభలో ఇవ్వడమనే సాంప్రదాయం వుంది·

Sri P. Ashoka Gajapathi Raju:- About Mr. Sethuraman's termination of service from 24th of this month, we have understood it. The point is about coal allotment. The Minister has not expressed anything. I am bringing it to your kind notice. Kindly verify it. It was committed that the statemernt would

be given based on the descrepancy. Kindly get the statement, because the House is entitled to it.

Mr: Deputy Speaker:- For reporting the matter, it takes long time.

Sri P. Ashoka Gajapathi Raju:- If the Minister gives the information in bits and pieces.....

Sri D.K. Samarasimha Reddy:- What is meant by bits and pieces? I am not able to understand. I have categorically stated that the issue of coal does not arise here. They said 'please explain to us in Speaker's room'. I am ready to explain it to them. They have not understood what I said. What I said on that day, they are distorting the facts. The truth has become the first casuality here. That was the comment I made.

Mr. Deputy Speaker:- That is correct. That assurance is complied with.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అసలు సమస్యలన్నీ ప్రక్కకు పెట్టి, దీనిమీద చర్చించవలసిన అవసరం వస్తుందని నేను అనుకోలేదు. సమరసింహారెడ్డిగారు రిటెన్ స్టేట్‌మెంట్ ఇస్తారని అనుకొన్నాము. జీరో అవర్‌లోనూ, క్వశ్చన్ అవర్‌లోనూ ఇచ్చిన ఆన్సర్‌కు 304కు ఇచ్చిన ఆన్సర్‌కు తేడాలు వచ్చాయి. దాన్ని నివృత్తి చేస్తామని అన్నారు. అది చేయలేదు. నేతురామన్ 14 సంవత్సరాలు సర్వేసులో వున్నప్పుడు జరిగిన అవకతవకలు, జర్మన్ కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వడం ఆయన చేసిన ప్రయత్నం. ప్రభుత్వము కూడా ఆయనను పెట్టారు. దీనివల్ల నష్టాలు వచ్చాయి. చెక్స్ ఇస్తే తన ఎకౌంటులో వేసుకొన్నారు. ఇటువంటి ఆఫీసర్లను పెట్టుకొని వున్నందున, మొత్తం సింగరేణి కాలరీస్‌లో జరిగిన కుంభకోణము నివృత్తి కావలెను. ఫుల్‌ఫ్లడ్జ్‌డ్ స్టేట్‌మెంట్ ఇస్తే మంచిదని ఊహించాను. ఏది ఏమైనా సమరసింహారెడ్డిగారు సభను సక్రమంగా నడిపిస్తారని ఊహించాము. మేము డ్రాప్ వోట్ చేయకుండా మాకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వని కారణంగా మా పార్టీ సభ్యులం వాకౌట్ చేస్తున్నాం.

(సి.పి.ఐ.కి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారిని రిటన్ స్టేట్‌మెంట్ ఇవ్వమన్నాం కాని అందుకు వారు రెఫ్యూజ్ చేశారు. వారు చాలా కోపంగా తీవ్రమైన స్వరంతో మాట్లాడడం చూస్తే వారు తప్పు చేశారని స్పష్టంగా అనిపిస్తున్నది. సింగరేణి బొగ్గంతా వారి కడుపులో కాలా కాలీ వేడి పుట్టుకొచ్చినంతగా వారు మామీద పడుతున్నారు. ఇది సామాన్యమైన విషయం కాదు.

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- వారి దగ్గర కాలి కాలి నా దగ్గరకు వచ్చింది·

Sri Ch. Vidyasagar Rao:- Basically it is quite possible and early inference can be drawn just by his physical features, and his gestures against the Opposition Parties. One can easily draw the inference as to what had happened Sir.

Sri D.K. Samarasimha Reddy:- Sir, because I assert and say something, it does not mean that I am guilty or the issue I am submitting is a one, which can be looked at, with a mischievous way. I think, Sir, this is the mischievous way of looking at the things.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అతనిని సస్పెండ్ చేశారు· అతను చేసింది తప్పు కానప్పుడు ఎందుకు సస్పెండ్ చేశారు? సింగరేణి బొగ్గంతా మీదేనా? ఏది చేసినా మేము చేసుకొంటాం· లెట్ ది లా టేక్ ఇట్స్ ఓన్ కోర్స్ అంటే మీరు ఎల్లకాలం వుంటామని అనుకొంటున్నారా? In the interest of the general public and as this is the property of the State, we are discussing all these points. ఓపెన్‌కాస్ట్ మైనింగ్ విషయంలో వలీయప్పన్‌గారు లాలూచీపడ్డారన్న విషయం రికార్డెడ్‌గా ఎస్టాబ్లిష్ అయింది· వలీయప్పన్ బాధ్యత వుందని సెంట్రల్ గవర్న్‌మెంట్ ప్లానింగ్ కమీషన్ స్పష్టంగా రిపోర్టు ఇచ్చింది· అయినా అతనిని మీరు ప్రొటక్ట్ చేయడానికి ఓటీ వేయడానికి అవకాశం కల్పించారు· వారు జర్మనీ కంపెనీతో లాలూచీపడి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేయడం జరిగింది· ఇక్కడ మీరు సమ్మంతంగా జవాబు చెప్పి దానిని కప్పి పుచ్చడానికి just he is acting like advocate to those culprits. క్లోర్ విషయంలో I am not misleading. I am telling the facts. మేము వేరియేషన్ వుందని చెప్పాం· వేరియేషన్ వుంటే, డెవర్షన్ వుంటే స్పష్టంగా చెప్పండి· మీమ్మల్ని కంగ్రాట్యులేట్ చేస్తామని మేము చెప్పినా వారు ఇంత వరకూ స్పష్టంగా సమాధానం చెప్పలేదు·. ఈరోజు వరకూ మమ్మల్ని ఎంతో నిరీక్షింపజేసి ఏదో జవాబు ఇద్దామని, కోపంగా చెపుదామని చెప్పే పద్ధతి ఏడ్చితే ఉందో, it is very wrong· చేసిన తప్పును కప్పిపుచ్చుకొనేందుకు చేసేప్రయత్నం ఇది· మేము అమూల్యమైన సమయాన్ని వోగొట్టుకొనేందుకు సిద్ధంగా లేము· వాకౌట్‌చేస్తే సమయం పోతుంది· కాబట్టి ప్రొటెస్ట్ తెలియజేసూ కూర్చుంటున్నాను·

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am seriously objecting for what he said. I have made a statement before this House with all humility at my command and with all responsibility and Sir, if they cannot understand my statement, I cannot help it. But it does not mean that my statement can be interpreted in a mischievous way. It does not speak good about anybody. Sir, it is not the propoer way to deal with

సింగరేణికి చెందిన అంశములపైన·

the things before this House. I have already answered in full detail on that day when the discussion that took place before this august House. Having heard me at length, having taken my denial on certain aspects, I have made an emphatic statement before this August House that nothing has taken place here-no amount has been paid to this Crops Agencies, I have made it abundantly clear. Inspite of it, again if they want to revive in this fashion, Sir, it is not proper. It is a most improper thing Sir. They should confine only to the two issues I said. I have made a statement today on these two issues. that is all Sir. Nothing more to add or delete.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ సమస్యపై నాలుగు అంశాలు ఇన్‌వాల్వ్ అయి చర్చ జరిగింది· కోల్ ఇండియా సూచనల ప్రకారం భారతదేశపు సాంకేతిక పరిజ్ఞానంతో 272 కోట్లతో పూర్తిచేయవలసిన ఈ ప్రాజెక్టును 574 కోట్ల దాకా డేకించి నష్ట పరిచారన్నది ఒక అంశం· రెండవది కలప సమస్య ఇన్‌వాల్వ్ అయి వుంది· నేను అనేది సేతురామన్‌గారు 1 కోటి 10 లక్షల రూపాయలను బ్యాంక్‌లో తన ఎకవుంట్‌లో వేసుకొంటే అతనిపై క్రిమినల్ కేసు పెట్టకుండా ఇలా అవినీతిపరులను సమర్థించే వైఖరిని ప్రభుత్వం అవలంభించింది· దీనికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం·

(సి·పి·ఐ·ఎం·కు చెందిన గౌ· సభ్యులు వాకౌట్ చేశారు)

Mr. Deputy Speaker:- Mr. Sajjat, do you want to stage a walkout?

شری سید سجاد :۔ سنگارینی کالیریز میں صرف چوک کا مسئلہ ہی نہیں ہے بلکہ اسمیں کئی قسم کی دھاندلیاں ہوئی ہیں۔ ان سب دھاندلیوں کو منظر عام پر لانے کیلئے ۳۰۴ رولس کے تحت ایک نوٹس دیئے ہیں لیکن اسے منظور نہیں کیا گیا۔ اسمیں ایک قسم کے نہیں بلکہ کئی قسم کے دھاندلیاں ہیں۔ چیرمن مسٹر وائی ایس کو حکومت کی تائید حاصل ہے۔ ان سب چیزوں کی تحقیقات کرانا چاہیئے۔ اس تعلق سے میں اور میری پارٹی واک آوٹ نہیں کر رہی ہے بلکہ اسکی مخالفت کرتے ہوئے بیٹھتی ہے۔

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- ఛైర్మన్‌గారు రూలింగ్ ఇచ్చారు· అరోజున 4·20 నాలుగు ఇష్యూస్ వచ్చాయి· అందులో ఎలక్ట్రిసిటీ బోర్డుకు కోల్ ఎలాట్‌మెంట్‌కు సంబంధించిన అంశం ఒకటి· అట్లాగే బయటి నుంచి ఎంత వచ్చింది అంటే 124 లక్షలు అని మంత్రిగారు చెప్పడం జరిగింది· అంతేకాదు, వారు రెండు రకాల్నైన స్టేట్‌మెంట్స్ కూడా ఇచ్చారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- స్పీకర్‌గారి దగ్గర క్లారిఫికేషన్ ఇస్తామన్నారు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అది చేయలేదు· స్పీకర్‌గారి దగ్గర రెండు సెట్ మెంట్స్ పెట్టి క్లారిఫై చేస్తామన్నారు· కానీ ఇంతవరకూ చేయలేదు·

Mr. Deputy Speaker:- I am directing the Hon'ble Minister now also, even after the issues.

Sri D.K. Samarasimha Reddy:- Sir, daily I am carrying those files with me, and waiting for a call from the Hon'ble Speaker. My officials are even waiting here all the day.

Mr. Deputy Speaker:- Yes - we also everyday wanted you. It can be done before the Speaker.

శ్రీ సివెాచ్·విద్యాసాగరరావు:– ఈరోజు లాస్ట్ డే, ఇంతవరకూ ఇవ్వలేదు· Why he is carrying the files?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఇది స్మాల్ ఇష్యూ కాదు· ఎందుకంటే 250 కోట్లతో ఇండిజినస్ టెక్నాలజీతో మొత్తం అవుతుందని ప్లానింగ్ కమీషన్ అప్రూవల్ డివిజన్ చెప్పింది· మేము ఈ సమస్యపైన ఐదు గంటలు ఫైట్‌చేశాం· ఈరోజు మంత్రిగారు వచ్చి ఒక్క మాటలో సమాధానం చెప్పి, నేను అంతే చెపుతాను అంటున్నారు· ఆరోజున వారు ఎంక్వయిరీ చేయించి ఇమీడియేట్‌గా చర్య తీసుకొని ఇక్కడ తెలియజేస్తామన్నారు· కానీ ఒక్క విషయం మాత్రం చెప్పారు, అది సేతురామన్‌గారి విషయం· కోటి 60 లక్షల మేరకు డబ్బు దుర్వినియోగం జరిగింది· ఆయన సింగరేణి కాలరీస్ డబ్బును తన ఎకవుంట్‌లో వేసుకొన్నారు· ఎప్పుడో ఆయనను సస్పెండ్ చేయవలసింది· కాని ఇప్పుడు తొలగించామన్నారు· కాని ఇక్కడ మెయిన్ ఇష్యూ చోక్‌పీసెస్ విషయంలో సి·బి· సి·ఐ·డి· ఎంక్వయిరీని తెలుగుదేశం ప్రభుత్వం వున్నప్పుడు వేస్తే అది ఎస్టాబ్లిష్ అయింది· రిపోర్ట్ వచ్చింది· మంత్రిగారు కూడా ఒప్పుకొన్నారు· కాని ఇంతవరకూ చర్య తీసుకోలేదు·····

Mr. Deputy Speaker:- He is depending upon the Report of the C.B. C.I.D. of the Director General and it has been now on final stages and this he is discussing now.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఇంకో ఇష్యూ ఉంది· ప్లానింగ్ కమీషన్‌లోని ప్రాజెక్ట్ అప్రూవల్ డివిజన్ రెండవసారి లెటర్ వ్రాసింది· ఈ విషయం పార్లమెంట్‌లో వస్తే రెండవసారి లెటర్ వ్రాశారు· ఇది జూలై ఫస్ట్ నాడు వ్రాశారు· పాత కండీషన్స్ అన్నీ ఫుల్‌ఫిల్ కాకపోతే జర్మన్ టెక్నాలజీకి పోదు· అది వయబుల్ కాదని లెటర్ వ్రాశారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇట్లా ఎంత సేపు చెపుతారు? The Government is not going to deny its stand now or to add anything more.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఆరు గంటలు ఇక్కడ మాట్లాడితే మంత్రిగారు ఇలా చెపితే ఎట్లా?

సింగరేణికి చెందిన అంశములపైన·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వొత్తిడి తేయండి· Only the thing is you can express your protest.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మా ఆవేదనను మీరు అర్థం చేసుకోండి· 260 కోట్ల మేరకు ప్రజాధనం దుర్వినియోగమైంది· ఏ పరిస్థితులలో వారు ఇలా చేశారో మంత్రిగారినే చెప్పమనండి· ఎలా జస్టిఫై చేసుకొంటున్నారో చెప్పమనండి· ఇక్కడ ఎం·డి· ఎవరైతే వున్నారో ఆయన క్విక్ కంపెనీ పార్టనర్స్‌తో సెప్టెంబరు 5వ తారీఖున ఫ్రాంక్ ఫోర్ట్‌లో కలిసిన మాట వాస్తవం· వారితో కలిసి లావాదేవీ జరిపారు· ఎం·డి·గారు క్లియర్ కట్‌గా కొల్యూడ్ అయ్యారు· 260 కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అయ్యే విధంగా ఆయన డిసిషన్ తీసుకొన్నారు· ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రిగారికి ఇందులో సంబంధం లేకపోతే ఎందుకు ముందుకు రాకూడదు· 1, 2 రూపాయలు కాదు· 260 కోట్లు·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అనేకమార్లు మీరు రిపీట్ చేస్తున్నారు· మంత్రిగారు సి·బి· సి·ఐ·డి· ఎంక్వయిరీ చేయిస్తామన్నారు· ఇక్కడ స్టేట్‌మెంట్ కూడా చేశారు ఇది వరకే 5 గంటల చర్చ జరిగింది·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఇన్ని గంటలు చర్చ జరిగినా మంత్రిగారు రిటన్ స్టేట్‌మెంట్ ఇవ్వకుండా ఓరల్‌గా చెప్పారు· మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు కూడా రక రకాలుగా వున్నాయి· రిటన్‌గా ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కూడా వేరియేషన్స్ ఉన్నాయి· ఆయన ఓల్‌గా చెప్పి తప్పించుకొంటే ఎట్లా? నేను క్లియర్‌గా చెపుతున్నాను· దీనిలో భారీ ఎత్తున ముడుపులు ముట్టాయి· సుమారు 25 కోట్ల రూపాయలు ప్రభుత్వ అధినేతలకు వచ్చాయి· అందువల్లే వీరు కావాలని అడ్డుపడుతున్నారు· మీకు ఇందులో ఏమీ సంబంధంలేదని అంటే కేన్సిల్ చేయండి· ఎందుకు ఇంత గట్టిగా పట్టుపడుతున్నారు? ఒకవేళ సమర్థించుకొంటే వాస్తవాలు చెప్పండి· మేము క్లియర్‌గా చెపుతున్నాం· వలియప్పన్‌గారు ఇందులో ఇన్‌వాల్వ్ అయివున్నారు· సింగరేణి కాలరీస్ ఇంట్రెస్ట్‌ను దెబ్బతినే విధంగా ప్రయత్నం చేస్తున్నారు· ఈరోజు 400 కోట్ల నష్టం వచ్చింది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇట్లా చేస్తే ఎలా? మీరు ఫ్యాక్ట్ చెప్పారు· You protest that Report. You cannot take the House to ransom as you like. Very crystal clearly you had mentioned this fact a number of times. All other Opposition Parties have also said it. The Hon'ble Minister gave an assurance to get the matter. He has got the enquiry report from C.B. C.I.D. now. He got enquired into.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– చోక్‌పీసెస్ విషయంలో ఎంక్వయిరీ చేయలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ ఇష్యూ మీద సి·బి· సి·ఐ·డి· ఎంక్వయిరీ చేయిస్తామన్నారు· చేయించారు, రిపోర్టు కూడా వచ్చింది· ఇక్కడ స్టేట్‌మెంట్ ఇచ్చారు· You cannot discuss about that.

(అంతరాయము)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు – బోఫోర్సు విషయంలో 1989లో మీరిలాగే వ్యాఖ్యలు చేయడం జరిగిందనీ తెలుగుదేశం వ్యక్తుల్ని ఎంప్లాయిరీ చేసింది

(ఈ సందర్భంలో మైక్‌ను విత్‌డ్రా చేయడం జరిగింది)

(కొంత మంది తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు ఒక్కుమ్మడిగా లేచి నిలుచున్నారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మాట్లాడనివ్వండి

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ముందు ఉంటే అట్లాగే మాట్లాడతారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దీనికోసం పూర్తి ఐదు గంటల సమయం చంద్రబాబునాయుడు గారూ?

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యుల నుండి కేకలు, అంతరాయము)

గంటల తరబడి మాట్లాడితే తప్పనిసరిగా మైక్ తీసివేస్తాం. మీ ఇష్టం నలభైనిమిషాలు గంటల తరువాత మాట్లాడుతూ You cannot take the House to ransom. You have got right to disagree with that Report and against the Statement. You can show your protest. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారితో ఎంక్వయిరీ చేయిస్తానని. మీ డిసెంట్ ఎరిగినవారమే కొంటే, బాయ్‌కాట్ చేయదలచుకొంటే లాంఛనంగా తెలియజేయండి అంతేకానీ ఉపన్యాసాలు చేయడానికి మేము సమయం ఇవ్వము. ఉపన్యాసాలకు ఇది సమయం కాదు. మీరు మైక్ ఇస్తే మిస్ యూజ్ చేస్తున్నారు. You are thoroughly misusing the mike. You can disagree with him and disagree with the statement but you have to show your protest. మీగతా పార్టీలవారు ఎట్లా చేశారో మీరు కూడా అట్లాగే చేయండి. You can show your resentment. There are ways for that but you cannot go on making a speech again today. There is no possibility today to make further speeches. If you want to make a declaration and show your resentment, you can show it. I have given ten minutes' time. All the 10 minutes you have been again repeating the allegations which you made previously for which there is no action now.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీముందే హామీ ఇచ్చారు. మీముందు ఇచ్చిన హామీనే నిలబెట్టుకోలేకపోయారు మంత్రిగారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హామీని టెక్నికల్‌గా ఫుల్‌ఫిల్ చేశారు. అది మీకు సంతృప్తికరంగా లేకపోతే You can resort in your own means. మీరు సంతృప్తి పడకపోతే మిగతా పార్టీలవారు చేసినట్టుగా చేయండి కాని మీ ప్రత్యేకత ఏమీలేదు. మీకు వున్న హక్కులే అన్ని పార్టీల వారికి వున్నాయి. వారు పార్లమెంటరీ సాంప్రదాయాలను

అనుసరించారు. మీరు కూడా ఇవే అనుసరించండి. సభా సమయమంతా మీరే తీసుకొంటే ఎట్లా?

(అంతరాయము)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మీరు గైడ్‌చేస్తారా మేము ఏం చేయాలసది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు సాతికమంది మాట్లాడతారేమిటి? ఎన్నిసార్లండి మేము చూసేది? దయచేసి కూర్చోండి. Please resume your seats. Don't create unpleasant scenes. You are accustomed to create unpleasant scenes. I will give you an opportunity, if you want to make a statement but not to make any speech on the subject.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఆ స్థానంలో వుండి మమ్మల్ని వాకౌట్ చేయమంటారా? ఇదా గౌరవం?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- స్పీచ్ ఇవ్వడానికి నేను అవకాశం ఇస్తాను, ఇవ్వకూడదు. రూల్స్ ప్రకారం వీలులేదు. మిగతా పార్టీల వారికి వారి హక్కులు తెలియకకాదు. మిగతా పార్టీల వారు వారి స్టాటిస్టిస్‌ను తెలియజేశారు. అంతర్లన్నా ఎక్కువగా మీకు హక్కులు లేవు. నలుగురు ఎక్కువమంది సభ్యులు వున్నందువల్ల కేకోలా చేద్దాం, బుకాయిద్దాం, దబాయిద్దామంటే ఇక్కడ సాగదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు మాకు వ్రాసి ఇవ్వండి మేము ఏమీ అడగాలో, ఎప్పుడు వాకవుట్ చేయాలో అని.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ తోటి ప్రతిపక్షాల వారిని చూసి నేర్చుకోండి. మీరు చెప్పిన ఫ్యాక్ట్స్ వారు కూడా చెప్పారు. వారు చేయవలసిందేమిటో ప్రజాస్వామ్య పద్ధతిలో చేశారు. మీరు కూడా అట్లాగే చేయాలేగాని ఈ సభను అడ్డుకోవడానికి మీకు ప్రత్యేకమైన ప్రివిలేజ్ వుందంటే న్యాయం కాదు. That only shows your culture. Because you are deliberately misusing the mike.

(ఒక్కుమ్మడిగా తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు లేచి నిలుచున్నారు)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మాకు మైక్ ఇవ్వడంలేదు. మీ చేతిలో ఉందనా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మైక్ ఇస్తే మీరు మిసీయూజ్ చేస్తున్నారు. అందువల్ల మీకు మైక్ ఇవ్వను. Now the House is adjourned to meet again after 10 minutes.

(The House then adjourned at 4-27 p.m.)

(సభ తిరిగి సాయంత్రం 4-47 గంటలకు సమావేశమైంది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

కోర్టులు, న్యాయ శాఖా మంత్రి ప్రకటన

సింగరేణికి చెందిన అంశములపైన

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- స్పీకర్ సార్·····

Mr. Speaker:- Just a minute. I have not taken the seat first. At least, let us be happy that the Members take their own seats.

శ్రీ టి· సీతారామ్:- మీరు సభలోకి వచ్చారు వల్లబడింది·

Mr. Speaker:- Now, I am going to law and order issue.

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- ఈ సింగరేణి ప్రాజక్టులో రామగుండం ఓపెన్ కేస్ట్-2 ప్రాజక్టు విషయములో ఇదివరకు ఈ సభలో విషయాలు అన్నీ చెప్పాము· ప్రభుత్వం దీనిలో అవినీతి, అక్రమాలకు పాల్పడింది· సింగరేణిలో ఉన్నటువంటి మేనేజింగ్ డైరక్టర్‌తో సహా దీనిలో ఇరుక్కుపోయారని చెప్పి దానిలో బొగ్గు ఎలాట్‌మెంట్‌లో కూడా పవర్ సెక్టార్‌కి డిస్‌క్రిపెన్సీ ఉందని చెప్పి తమ సమక్షములో వాటిని తెల్చుకుంటామని చెప్పి తమ సమక్షములో ఫైల్స్ పెడతారని ఆశించాము· కాని ప్రభుత్వం స్టేట్‌మెంటులో వివరాలు ఇవ్వకుండా సేతురామన్‌ను కేవలం డిస్‌మిస్ చేశామని చెప్పారు తప్ప అంతకంటే అక్కడ ఉండే మేనేజింగ్ డైరక్టర్ మీద కాని, అక్కడ ఉన్న ఆఫీసర్స్ మీద కాని ఈ కాంట్రాక్ట్ ఎలాట్‌మెంటులో జర్మనీ కంపెనీకి ఇవ్వడములో పాల్పడిన అవినీతి, అక్రమాల విషయములో అన్నీ సవిస్తరముగా మాకు తెలియజేస్తారని ఆశించాము· వారు ఇచ్చిన ఓరల్ స్టేటుమెంటులో ఈ విషయాలు అన్నీ కవర్ కాలేదు· అంతే కాకుండా డిస్‌క్రిపెన్సీ ఏదయితే ఉందో ఎలాట్‌మెంట్‌లో ఆ డిస్‌క్రిపెన్సీ విషయములో కూడా తమరి సమక్షములో ఫైల్స్ ఉంచి మాకు చూపించుతారని ఆశించాము· దీనికి ప్రభుత్వం అంగీకరించనందుకు ఈ రూ· 60 కోట్ల అవినీతికి పాల్పడినందుకు ఈ కిక్‌బేక్స్‌కు పాల్పడినందుకు నిరసనగా మేము మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము·

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ· సభ్యులు వాకౌట్ చేశారు)

కార్మిక శాఖా మంత్రి ప్రకటన

దినపత్రిక ఆంధ్రపత్రిక గురించి

శ్రీ కె· ప్రభాకరరావు (అమలాపురం):- తమరు అవకాశం ఇస్తే ఒక విన్నపం· ఇది ఆంధ్రపత్రిక ప్రెస్ సుమారు ఆరు నెలల పైబడి మూతపడి ఉండడం వల్ల అందులో పనిచేసేటటువంటి సుమారుగా 500 మంది కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

కాబట్టి ఈ విషయములో లేబర్ మినిస్టర్ జనార్ధనరెడ్డిగారు ఆ విషయం విచారించి తగు పరిష్కారం చేస్తారని చెప్పేసి తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అసలు ఈ పత్రిక వర్కింగ్ జర్నలిస్టులే కనీసం పని చేయలేని పరిస్థితి. అసలు మొత్తం మూసివేసుకొని పంపించేటటువంటి పరిస్థితి. ఇన్నాళ్ళుగా అది ఈనాటిది కాదు. ఏనాటి నుంచో ఉన్నటువంటిది. అది మొదటి పత్రిక అయి ఉండి ఆ పత్రిక మూసివేసుకొని అమృతాంజనం మాత్రము నడుపుకొనేటటువంటి పరిస్థితి. ఇది నాగేశ్వరరావుగారు ప్రారంభించినది. అమృతాంజనం లాభాలతో నడుస్తోంది. అందుకని ఈ పత్రిక వర్కర్స్‌కి న్యాయం కలిగే విధంగా ప్రభుత్వం ఏమి చేస్తోంది, ఏమి చేయ బోతున్నది దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– మినిస్టరుగారు ఏదో ఒక స్టేట్‌మెంటు ఇవ్వడం కాదు. అది 4.5(ఒక రకంగా చాలా కరడుకట్టిన సమస్యగా తయారైంది. మొండి వైఖరి ఎందుకు? సా. సంవత్సరాల తరబడి నడుస్తున్నది. ప్రభుత్వం ఎఫెక్టివ్‌గా జోక్యం చేసుకుంటే తప్ప ఉద్యోగుల, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావు. వారు రిప్రజెంట్ చేస్తున్నారు.

Mr. Speaker:– Let me make the statement. Everybody wants statement.

Sri Ch. Vidyasagar Rao:– We want to go on record because it is a very reputed issue. ఆ పత్రిక గురించి రాఘవరెడ్డిగారు, అందరు చెప్పారు. చాలా సందర్భాలలో దానిని రెసోర్ చేయడానికి ఎగ్రిమెంటుకు సంబంధించిన సమస్య అని మంత్రిగారు వాదన అంత బాగాలేదు. శ్రీ డి.కె. సమరసింహారెడ్డిలాంటి అనుభవజ్ఞులైన వారు చూసి, ఎమికెబుల్‌గా సెటిల్ చేసి పత్రిక వచ్చేవిధంగా జవాబు ఇవ్వా లని కోరుతున్నాను.

Mr. Speaker:– All the opposition leaders desire that the statement should be issued.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మేము కూడా నోటీసు ఇచ్చామండి. Unfortunately, it has not come. దేశోద్ధారక నాగేశ్వరరావుగారు ఆంధ్రదేశంలో నడిపిన తొలి పత్రిక అది. ఇప్పుడు దానికి చాలా బ్రిబుల్స్ వచ్చాయి. ఆ పత్రిక మూతపడి ఇప్పుడు లాకౌట్ చేశారు. ఆరు నెలల నుంచి జీతాలు లేవు. మధ్యలో కార్మిక మంత్రిగారు ఇన్‌వాల్వ్ అయి కొంత కాలం పరిష్కారం చేశారు. అప్పుడు ఎఫర్ట్స్ చేశారు. ఏదీ ఏమైనా కూడా ఇప్పటి కైనా యీ ప్రభుత్వం ఆ కార్మికులు పనిచేసే విధంగా, జర్నలిస్టులకు తగిన సహకారం యివ్వడానికి ఏదైనా చేయూతనిచ్చి – రివోక్ చేసి నడిపించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు అందరు ప్రతిపక్షనాయకులు చెప్పి నప్పుడు ఇప్పుడున్న వాస్తవ విషయం ఏమిటంటే, ఆంధ్రపత్రిక లాకౌట్‌లో వున్నది. జర్నలిస్టులకు, ఉద్యోగస్తులకు జీతాలు లేని పరిస్థితి వున్నది. ఈ పరిస్థితిని తగ్గించ డానికి ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకుని వారికి జీతాలు యిచ్చేవిధంగా – పత్రిక వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– ఆంధ్రపత్రిక దేశ స్వాతంత్ర్యం కన్నా ముందు కూడా కీలక పాత్ర వహించింది· పేరు ప్రఖ్యాతి గాంచిన పత్రిక· కాని అదృష్టమో, దురదృష్టమో, దేశోద్ధారక నాగేశ్వరరావుగారి మనుమడు ఆ పత్రికను నడిపించాడు· ఆర్థిక ఇబ్బందుల వల్ల శ్రీ చక్రపాణికి – ఎం·డి·కి అప్పగించడం జరిగింది· వారితో ఒప్పందం అయితే జరిగింది· ఆ ఒప్పందం ప్రకారం ఫాలో కాకుండా, వారు పత్రికను నడిపించేటప్పుడు కార్మికులకు సర్వెన జీతాలు ఇవ్వకుండా పాత యాజమాన్యం పెట్టిన కండీషన్స్ వుండెనో, వాటిని ఫుల్‌ఫిల్ చేయలేకపోయారు· దానివల్ల అందోళన పెరిగి కోర్టుకు పోయారు· ఫ్యాక్టరీలు నడవలేని పరిస్థితి వచ్చింది· వారికి జీతాలు కూడా ఇవ్వకుండా, అట్లాగే వదలి పెట్టడం జరిగింది· విజయవాడ, హైదరాబాదులో కలిసి 350 మంది కార్మికులు పని చేస్తున్నారు· వారికి 6 – 7 మాసాల జీతాలు యివ్వకుంటే పాత యాజమాన్యం నాగేశ్వర రావుగారి మనుమడు రాధాకృష్ణమూర్తి కార్మికులకు జీతాలు యివ్వాలనీ అన్నప్పుడు ఒక నెల జీతాలు యివ్వడం జరిగింది· యాజమాన్యం వారు నడపాలని డిస్‌ప్యూట్ కోర్టులో వున్నది· విజయవాడ సివిల్ కోర్టులో కేసు నడుస్తున్నది· దానివల్ల తేలకుండా వుండే పరిస్థితి వున్నది· వారం రోజుల్లో పాత యాజమాన్యం, కొత్త యాజమాన్యం వారిని పిలిచి తగిన చర్య తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను· ఎందుకంటే, కార్మిక మంత్రి నేను, ఆ యూనియన్‌కు అధ్యక్షునిగా వున్నాను· నేను ఏదో చెప్పుతున్నాను అనుకుంటున్నాను· కార్మిక సమస్యల గురించి, కార్మికుల మేలు గురించి యీ ప్రభుత్వం పట్టుదలతో వుందని నేను వారితో మనవి చేస్తున్నాను· చిత్తశుద్ధిలో వున్నాం· ఇటువంటివి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది· దీన్ని ఏవిధంగానైనా కూడా కార్మికుల నాయకులను యాజమాన్యాన్ని పిలిచి ఏదైనా సదుపాయాలు చేయడానికి ప్రయత్నం చేస్తామని ప్రభుత్వం తరఫున మనవి చేస్తున్నాను· ఇంతకు ముందు కూడా చక్రపాణి అనే వ్యక్తి ఒక ఫ్యాక్టరీ తీసుకోవడం జరిగింది· యాజమాన్యంతో గొడవ వచ్చి ఆ ఫ్యాక్టరీని వదిలివేయడం జరిగింది·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, టైమ్ కొద్దిగా వున్నదని ఎక్కువగా వివరించలేదు· వారి ప్రధానమైన డిమాండ్లు ఆరు వున్నాయి· ఆరు నెలల జీతాలు వెంటనే చెల్లించాలి· ప్రావిడెంటు ఫండు, ఇ·ఎస్·ఐ· ఇతర రుణాలు ఉద్యోగుల నుంచి తీసుకున్నవి ఆయా సంస్థలకు చెల్లించాలి· వాటిని చెల్లించలేదు· ఉద్యోగులకు గ్యారంటీయిచ్చి చెల్లించాలి· సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని ఉభయ పక్షాల కార్మికుల సమక్షంలో చర్యలు తీసుకోవాలి· బచావత్ అవార్డును వెంటనే అమలుపరచాలి· చెల్లించవలసిన బోనస్ వారంలోగా చెల్లించాలి· 5వ తేదీన మంత్రిగారు పిలిపించి మాట్లాడతారని అన్నారు· మా రిక్వెస్టు ఏమిటంటే, కాస్ట్ లేబర్ డిపార్టుమెంటులో వున్న అధికారులు అయినా సరిగా వ్యవహరించి వారి పరంగానైనా పరిష్కరించండి?

స్వల్ప వ్యవధి చర్చలు

శాంతి భద్రతలు

శ్రీ జె·కె· రెడ్డి:– రాజీవ్ గాంధీ అసాసినేషన్ తరువాత జరిగిన అరాచకాలలో గౌరవ సభ్యులు శ్రీ అశోకగజపతిరాజు మాట్లాడుతూ నా ప్రమేయం వుందని, నా పేరు ప్రస్తావించారు· నేను మిమ్మల్ని రిక్వెస్టు చేసేది ఏమిటంటే, ఇందులో నా ప్రమేయం వున్నట్లు

వారుగాని లేక ప్రభుత్వంగాని, రుజువు చేస్తే ఏ శిక్షకు అయినా సిద్ధంగా వున్నాను· రుజువు చేయలేని పక్షంలో మీరు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– శ్రీ అశోక గజపతిరాజుగారు సభలో లేరు· ఇప్పుడే బయటకు పోయారు· వచ్చాక క్లారిఫై చేస్తారు·

శ్రీ జె·కె· రెడ్డి:– ఆరోపణలకు ఇది సభ కాదు· సభ దృష్టికి తీసుకువస్తే బాగుంటుంది కాని, గాలి మాటలు మాట్లాడడం బాగా లేదు· రికార్డులో వున్నది చూడండి·

(ఇంటరప్షన్)

రికార్డులోంచి తొలగించండి· దయచేసి విచారణకు ఆదేశించకండి··· I do not want any clarification. I want some type of enquiry in this.

(శ్రీ పి· అశోక గజపతిరాజు ప్రవేశించారు)

Sri P. Ashoka Gajapathi Raju:- This morning, in connection with the violence after Rajiv Gandhi's assassination I read a few names of legislators who were victims and who also perpetuated violence. This is according to the information that is available with us and I stand by the information. It is not an allegation. I have never made baseless allegation. In fact, I have no intention to make baseless allegation. It is my humble submission to the Chair.

Sri J.K. Reddy:- I welcome that. Let them come out with some sort of enquiry. Some fair enquiry is welcome.

Sri P. Ashoka Gajapathi Raju:- Fair enquiry by me?

శ్రీ జె·కె· రెడ్డి:– లెట్ దెమ్ కం ఫార్వార్డు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– సమస్య ఎట్లా వచ్చింది అంటే, రాజీవ్‌గాంధీ చనిపోయిన తరువాత భారతదేశంలోనే లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం వారికి ఇతర ప్రతిపక్షాల యొక్క ఇండ్ల మీద పడి ఆస్తులను ధ్వంసం చేయడం జరిగింది· కాని, యీ రాష్ట్రంలో కాంగ్రెసు నాయకుల యొక్క దుకాణాలుగాని, ఎవరికి నష్టం జరగలేదు· ఆ భావన కలిగింది కాబట్టి మేము చెప్పుతున్నాము·

శ్రీ జె·కె· రెడ్డి:– ఆ సమయంలోనే వారు పేర్లు చెప్పడం జరిగింది·

శ్రీ పి· అశోక గజపతిరాజు:– ఒక పేరు కాదు –My humble submission to the Chair is.....

Mr. Speaker:- You have not followed my point. Both of you from the Treasury Benches and the Opposition Benches have not followed my point. That is the subject concerned.

Sri P. Ashoka Gajapathi Raju:- My humble submission to the Chair is, we have not made any wild or baseless allegation. My further submission to the Chair is, in all fairness if you sit in an enquiry that you wish, we are willing to it. We all submit.

Mr. Speaker:- Now, service matters.

(Interruptions)

It is a matter concerning both. If I ask Mr. Chari he does not know this subject. If you stand it will mean something else. On which I have to announce House Committee? Therefore, for unconcerned subjects if you stand it will be difficult.

Sri J.K. Reddy:- I am ready for any type of enquiry.

Mr. Speaker:- He also said that it is not baseless enquiry.

శ్రీ జె·కె· రెడ్డి:- మీరు ఒక డెసిషన్ తీసుకుని యీ సభలో ఎనౌన్స్ చేస్తే బాగుంటుంది· ఏ కమిటీని అయినా వేయండి·

మిస్టర్ స్పీకర్:- మీరు అనే దానికి రికార్డులో వచ్చింది అన్నారు· రికార్డును చూస్తాను· అవసరం వుంటే నేను వుంటాను - ఒక గంట అయిన తరువాత మీ ఎంక్వయిరీ గురించి మీతో మాట్లాడతాను····· బోత్ ఆర్ రెడీ·····

శ్రీ పి· ఇంద్రారెడ్డి:- రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో - పరిపాలనా శాఖల్లో సక్రమంగా తమ విధులను నిర్వహించాలన్నా వివిధ ప్రభుత్వ యంత్రాంగం కార్యక్రమాలు సక్రమంగా సాగించాలన్నా రాష్ట్రంలో పని చేస్తున్నటువంటి ఉద్యోగస్థుల యొక్క ఆర్థిక పరమైన కోరికలను, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చర్య తీసుకోవాలి· విద్యా సంస్థల మీద, ఉపాధ్యాయుల సమస్యల మీద మనం చర్చిస్తున్నాము· విద్యా మంత్రిగారు సభలో లేరు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, కల్చరల్ ప్రోగ్రామ్స్ ఉన్నాయి· సర్వీసు మేటర్స్ అన్నిటిని కూడా చాలా వివరంగా చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని నేను ఆశించాను·

మిస్టర్ స్పీకర్:- లాస్ట్ డే - సాధ్యమైనంత వరకు చేస్తాము· I will let you know.

(Interruptions)

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి పరిపాలనా భాగంలో....

(ఇంటరప్షన్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– అది కాదండీ. అసలు, మాకు వాస్తవంగా, యీ 12 రకాల స్థల మీద ప్రభుత్వం యొక్క సేటిమెంటు మాకు ఇవ్వాలి. మేము చాలా రోజుల క్రితం నుంచి మీద్వారా బి.ఎ.సి.లో పెట్టాము. ఏపే మేటర్స్ చర్చించాలో నిర్వహించగల జరిగింది. ఆ మేటర్స్ వచ్చినందుకు సంతోషించాము. అల్టిమేట్లీ, లాస్టు అవర్‌లో డిస్కస్ చేస్తున్నాము. ఏస్చువల్ సేటిమెంటు రావాలి. వాటికి, ప్రగతి దానికి లెక్కలు ఇస్తామని క్వశ్చన్ అవర్ సమయంలో చెప్పారు. అసలు, చివరికి అసుమానం వస్తా వున్నది.

మిస్టర్ స్పీకర్:– ఎవరెవరు వుండాలంటారు?

శ్రీ పి. నాగేశ్వరరావు:– లాస్టు టైము అబ్జర్వ్‌గా హౌసు క్లోజ్ అయినపుడు. గతంలో మీరు కూడా వున్నారు. మా పద్ధతి అర్థం చేసుకుంటారని అనుకున్నాం. అబ్జర్వ్‌గా హౌసును క్లోజ్ చేసి వెళ్లడం జరిగింది. పదే పదే బి.ఎ.సి.లో ప్రతిపాదనలు పట్టుపట్టడం జరిగింది. అన్సర్ చేయడానికి కూడా కావాలి. అయిదు, ఆరు మంత్రిత్వశాఖలకు సంబంధించినది. పోలీసుకు సంబంధించి హోంకు మంత్రి కావాలి. ఇరిగేషన్ మంత్రిగారు, పవర్ మంత్రిగారు, సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు కావాలి. మీటన్నిటి మీద హోమీలు ఇవ్వాలంటే ముఖ్యమంత్రిగారు కావాలి. ఎవరికీ ఎంత ధైర్యం ఉండదు. డ్యూ రెస్పెక్టు టు దీ ఛైర్. మేము ఏదో సమస్యలు పరిష్కారం అవుతాయనీ అనుకున్నాం. కొన్ని వేల మంది బయట ఉద్యోగస్థులు – కార్మిక వర్గం ఏదైనా యీ హౌసులో మన సమస్యలు చర్చించడం పరిష్కారానికి దారి తీస్తాయని ఆశతో ఉన్నారు. మేము నోట్ చేసుకున్నాం; వెళ్లిపోతాం అంటే, అన్యాయం జరుగుతుంది. చర్చించకుండా వుంటేనే మంచిది.

(ఇంటరప్షన్)

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– శాసనసభలో కిన్నెరగా మెన్షన్ చేశాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, సర్వేను మేటర్స్‌ను మెన్షన్ చేశారు. 3.10 ఈ 12 ఇష్యూస్ ఏవి అయితే వున్నాయో, అధ్యక్షా, వాటి మీన ఇప్పుడు చెప్పాలి..... సా. ఇప్పుడు ఈ 12 ఇష్యూస్ చెప్పారు. 12 ఇష్యూల్లోనల మీరు 12కి 12 ఇప్పుడు ఈ 50 నిముషాల్లోనల చేయగలరా? మీరు చెప్పండి. 12కి 12 చేయలేనప్పుడు ఏ దాని మీద పర్టిక్యులర్‌గా కన్‌ఫైన్ అవుతారో అది చెబితే కన్సరన్డ్ మినిస్టర్ గారు వస్తారు. అధ్యక్షా, పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావుగారంటే నాకు ఎంతో గౌరవం. వారు మా ధైర్యం గురించి అంటున్నారు. మాకు ధైర్యం లేదనడం అంత మంచిది కాదు. నాకు కొంచెం బాధ కలిగింది. వేరే సంగతులు ఏమో గానీ ధైర్యం విషయంలో మమ్ములను మటుకు ఎట్టి పరిస్థితిలో తప్పు పట్టడానికి లేదు. ఎవరికీ లొంగిపోయేవాళ్లం కాదు. ఖచ్చితంగా చెబుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఎగ్జైన్ డిస్టర్బెన్స్ అండ్ డిస్టర్బెన్స్ స్టార్టెడ్.

శ్రీ పి· నాగేశ్వరరావు:– వారు అపార్థం చేసుకుంటే ఆ మాటను నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఆ అపార్థాలలో నడవనివ్వకుండా సర్వీస్ మ్యాటర్స్ ద్వారా నడిస్తే మంచిది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఒక్కటి మాత్రం స్పష్టంగా చెప్పదలచుకున్నాను· అనేక ఆర్థిక సమస్యలకు సంబంధించిన అంశాలు ఉన్నాయి· ముఖ్యమంత్రిగారి కన్సర్న్ కావలసి ఉంటుంది· మీరు మమ్మలను మభ్య పెట్టకండి· మాకు కూడా తెలివితేటలున్నాయి·

శ్రీ డి·కె·సమరసింహారెడ్డి:– లేవని అనడం లేదు· మీకు చాలా ఎక్కువ ఉన్నాయి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– బహుశా మీకున్నంత ఎక్కువగా లేకపోవచ్చు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అయ్యో, లేదు నాగేశ్వరరావుగారూ, మీకన్నా మాకు తక్కువ ఉన్నాయి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– దురదృష్టవశాత్తు నేను మాట్లాడిన మాటను వారు అబ్జెక్షన్ పెట్టారు· నేను వాడిన మాటను విత్‌డ్రా చేసుకుంటున్నాను· విత్ డ్యూ రెస్పెక్ట్ టు అవర్ అనరబుల్ మినిస్టర్ – సర్ ధైర్యం అన్న మాట వాడకూడదు· వాడాము· విత్‌డ్రా చేసుకుంటున్నాను· కానీ నేను మిమ్మలను అడుగుతున్నాను· ఈనాడు సర్వీస్ మ్యాటర్స్ ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ ఉంది కాబట్టి ఈ మినిస్టర్లు ఎలా అస్యూరెన్స్ ఇవ్వగలరు?

మిస్టర్ స్పీకర్:– మనం సబ్జెక్ట్ వైజ్ తీసుకుని చూద్దాం· Let us take up subject-wise items.

శ్రీ పి· నాగేశ్వరరావు:– సి·ఎం· మస్ట్ రైజెంట్ హియర్· ఎట్‌లీస్ట్ ఇవ్వాళ లాస్ట్ డే కాబట్టి వారు ఉంటే బాగుంటుంది·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– ఒక్కో సర్వీస్ మ్యాటర్ తీసుకుని డిస్కస్ చేయండి· చెప్పగలిగిన వాళ్లం చెబుతాము·

శ్రీ పి· నాగేశ్వరరావు:– మాకేమీ అభ్యంతరం లేదు·

శ్రీ కె· శాయిరెడ్డి:– పవర్ డిపార్టుమా హోల్డర్స్ గురించి ఒక 74 రోజీస్ నుంచీ వస్తున్నది· కానీ మనం డిస్కస్ చేయలేక పోతున్నాము· అది కూడా డీఎంఓ కలిపి ఉంటే బాగుండేది· అలాగే వయొలేషన్ ఆఫ్ 6 పాయింట్ ఫార్ములా ఇన్ జోన్స్ 5 అండ్ 6 అది కూడా ఇందులో రావాలి·

మిస్టర్ స్పీకర్:– ది బెస్ట్ నొట్యూషన్ అంత దూరం వస్తే అది కూడా కలుపుకుంటూ పోదాము·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– అధ్యక్షా,·····

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– సర్ 12 ఐటెమ్స్‌లో రెండు ఐటెమ్సు విషయంలో నన్ను తప్పు పట్టవద్దు· ఇందులో 1· ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ గురుకుల ఉపాధ్యాయ ప్రాబ్లమ్స్, 2· ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల టీచర్స్ ప్రాబ్లమ్స్ – ఉపాధ్యాయుడు అంటే ఇంగ్లీషులో టీచర్ తెలుగులో ఉపాధ్యాయుడు రెండిటినీ రెండు ఐటెమ్స్ క్రింద పెడితే·····

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– ప్రభుత్వం తప్పండీ· ప్రభుత్వాన్ని వివరణ అడగండి· క్లారిటీ లేకుండా మీరు ఎందుకు మాట్లాడుతున్నారు?

శ్రీ పి· నాగేశ్వరరావు:– మీరు సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారిని అడగండి· ఎడ్యుకేషన్ మినిస్టరు గారిని అడగండి· గురుకుల పాఠశాలలున్నాయి· అవి రెండూ సపరేట్·

మిస్టర్ స్పీకర్:– దే ఆర్ సపరేట్· దేరార్ టూ ఇష్యూస్·

(అంతరాయం)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఆ లిస్టు ఇప్పుడు చదవమనకండి వారిని·

మిస్టర్ స్పీకర్:– సమరసింహారెడ్డిగారు ఆ లిస్టు చదివే పేరుతో మరొక 5, 10 నిముషాలు అయిపోతుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, శాంతిభద్రతల మీద చర్చ లేకున్నా కూడా ఊరుకున్నాము· మాకు చాలా అవసరం ఉండె· సమరసింహారెడ్డిగారు మిగతా మంత్రులు వారికి ఇందులో సమాధానం ఇచ్చే సత్తా లేదని మేము అనడం లేదు దానికి అవకాశం లేదు· కానీ ఈ రాష్ట్రంలో వేలాదిమంది ఈనాడు సాయంత్రం ఏమవుతుందో మాడడానికి ఉత్సాహంగా ఉన్నారు· ఏజ్ బార్ అయిపోతున్నది· వారి భార్యా పిల్లలను పెంచుకోవాలి·

మిస్టర్ స్పీకర్:– డిస్కస్ చేయమనండి· ఎలాబరేట్ చేసుకుంటూ పోతే ఎట్లా?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– టెలిగ్రాఫిక్ లాంగ్వేజ్‌తో దీనిలో పోవలసిన అవసరం లేదు· తెల్లవారనీ గాక తమరు సమయం ఇచ్చి ఇక్కడ డిస్కస్ చేయాలి· అజెండాలో ఉన్న దానిని వారు విమర్శిస్తుంటే వారు మంత్రా *** నాకు అర్థం కావడం లేదు·

Mr. Speaker:– I will look into it.

(Interruptions)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– సక్రమమయిన సమాధానాలు ఇప్పించే బాధ్యత ముఖ్యమంత్రిగారి మీద ఉంది·

మిస్టర్ స్పీకర్:– మనం మాట్లాడనిద్దామా, లేదా? సబ్జక్టు వద్దా? Are you not interested in the matter?

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఒక సజెషన్ సర్· 12 సబ్జెక్ట్సులున్నాయి· సర్వీస్ మ్యాటర్స్‌లో 12 అంశాలున్నాయి· ఉపన్యాసాల కన్నా కూడా·····

(ఈ సమయంలో సభలో కరెంటు పోయినది)

(కరెంటు పోయిన సందర్భంలో సభ్యుల నుంచి గవర్నమెంటు నిర్లక్ష్య వైఖరికి ఇదొక సూచన అన్న మాటలు, షేమ్, షేమ్ అన్న కేకలు వినిపించాయి)

(కొంత సేపటి తరువాత కరెంటు వస్తే, సభా కార్యక్రమం మొదలయినది)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఒక్క నిముషం· విద్యాసాగరరావుగారు ఏవో కొన్ని పదాలు వాడినట్లుగా వినికిడి· అదేదో కాస్త సభ్యతగా లేదు· మంత్రి ఇంకా ఏదో అన్నారట· *** మటుకు మాతో లేదు· ఆయన చెప్పిన పదం రికార్డుల నుంచి తీసి వేస్తే గౌరవంగా ఉంటుంది·

Mr. Speaker:- The word *** is expunged.

మిస్టర్ స్పీకర్:– మీరు నవ్వుతూ మాట్లాడండి, సమరసింహారెడ్డి మళ్ళీ నాకు ఏదయినా అనాలని అన్న భావనతో అన్నారు తప్ప వేరే కాదు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– రికార్డుల నుంచి తొలగించండి·

(Interruptions)

Mr. Speaker:- If you interrupt like this, I will abruptly adjourn.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– 12 డిపార్ట్‌మెంటుల గురించి సర్వీసు మ్యాటర్సు ఉన్నాయి· మేము ఉపన్యాసాలు కూడా ఇవ్వం ఎందుకంటే సబ్జెక్ట్ టు సబ్జెక్ట్ తీసుకుని సమాధానాలు చెప్పమనండి· క్లారిఫికేషన్సు అడుగుతున్నాము· గవర్నమెంటు ప్రిపేర్‌గా ఉన్నారా అని అడగండి·

మిస్టర్ స్పీకర్:– మీరు అడగండి ప్రిపేర్‌గా ఉంటుంది·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మీ టైం సేవ్ చేస్తున్నాం సార్· మా ఉపన్యాసాలు వద్దు· గవర్నమెంటు ప్రిపేర్‌గా ఉందంటే వన్ టైం వన్ టీసుకుందాము· మీరు సమాధానం చెప్పండి· మీతో మేమందరమూ సహకరిస్తున్నాము· అందరమూ ఒప్పుకుంటున్నాము·

مسٹر اسپیکر:۔ آپ لوگ ہاؤز کو چلانے نہیں دینا چاہتے ہیں۔ میں بھی بہت خوش ہوں ملتوی کرنے کیلئے۔

قمری ابراہیم بن عبداللہ مسقطی:۔ ویسے ہم بھارتی کو جانا پسند کرتے ہیں لیکن سروسیس میٹر پر بات کرنے کیلئے تیار نہیں ہیں۔

Mr. Speaker:- If everybody interrupts like this.....

*** Expunged as ordered by the Chair.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, పరిపాలనా పరమైన ఇబ్బందులు.....

శ్రీ పి. జగపతిరావు (కరీంనగర్):– తమరితో సవినయంగా మనవి చేసేది సర్వేసు మ్యాటర్స్‌కు సంబంధించిన విషయాలపైన అందరికీ అవకాశం ఉండాలి. అంతేకానీ కొంత మందికి మాత్రం టైం ఇస్తామంటే కాదు.

మిస్టర్ స్పీకర్:– నేను దీనిని ఎంత మందికి రావాలనుకుంటున్నారో అంతమందికీ అవకాశం ఇస్తాను.

శ్రీ పి. జగపతిరావు:– 45 నిముషాల టైంలో ప్రపోర్షనేట్‌గా మాకు ఎంత టైం వస్తుందో అంత టైం మేము కూడా ఈ సమస్యలపైన మాట్లాడే అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:– నేను ఇచ్చే టైంలో మీరు అడగండి. 5, 3, 2 మీకు ఇవ్వకుండా కూడా పోవచ్చు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– వాళ్లకందరకూ అవకాశం ఇస్తున్నారు. నన్ను మాట్లాడనివ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్:– మీరు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– లక్షలాది నిరుద్యోగ సోదరుల ప్రాణాలు పోతుంటే వాళ్లకు లెక్కలేదు. గోలీలడుకుంటున్నట్లుంది.

మిస్టర్ స్పీకర్:– ఇష్టంలేని వాళ్లు వెళ్లిపోవచ్చు. ఇక్కడెందుకు హడావుడి. ఇటీజ్ వెరీ బ్యాడ్. బ్రిజరీ బెంచెస్‌లో ఎక్కువ మందిని ఉండమని కోరుతున్నాను. ఎక్కువ మంది ఉండి కొంచెం వినండి. అంతే కానీ.....

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, క్వాలిఫైడ్ టీచర్స్ సమస్య విషయంలో..... 5.20 సా.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మేము టైం సేవ్ చేయడానికి ప్రభుత్వం మీదనే భారం వేస్తున్నాము. ఈ 12 అంశాల మీద ఒక్కొక్క అంశం మీదా జవాబు ఇవ్వాలని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్:– మిసిస్టర్ ఫర్ ఎడ్యుకేషన్. రెండు, మూడు సమస్యలు ఉన్నాయి.....

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– మేము ఏం అడుగుతామో వినకుండా మంత్రిగారు జవాబు చెపితే ఎట్లా? ఇదేం పద్ధతి? అసలు మంత్రిగారి సమాధానం చూడండి. అధ్యాపకులకు వ్యతిరేకంగా ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:– ఇంద్రారెడ్డిగారూ కూర్చోండి· అంత ఓపిక లేకపోతే ఎట్లా? మీరు అడిగిన దాని మీదే మీకు స్టాండ్ లేకపోతే ఎట్లా? నేను ఈ అంశాలను గురించి సంబంధిత మంత్రులను అడుగుతున్నాను·

(సంబంధిత మంత్రులతో)

సర్వీస్ మేటర్స్ విషయంలో 12, 13 అంశాలు రెఫర్ చేసిన దానిలో ముందు స్టేట్‌మెంట్ ఇస్తే, తరువాత క్లారిఫికేషన్స్ అడుగుతామంటున్నారు· లేకపోతే చాలా టైం అవుతుందని అంటున్నారు· నేను గవర్నమెంటుని ఫోర్స్ చెయ్యడం లేదు· ఎట్లా చేస్తారు చెప్పండి?

(ఇంటరప్షన్స్)

వారు ఏం చెబుతారో వినాలి కదా? సభ్యులు కొంత సహనం వహించాలి·

శ్రీ కె· రోశయ్య:– సర్వీస్ మేటర్స్‌లో ఐటెమ్ 2లో మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ గురించి ఉంది· బహుశా మీకు గుర్తుండే ఉంటుంది· దాని మీద ఇంతకు ముందు పెద్ద స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది· దానిని మినహాయిస్తే టైం సేవ్ అవుతుంది·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– డిప్లమా, గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ సమస్యల విషయం ఐటం 11లో ఉంది· గౌరవ సభ్యులకు అల్‌రెడీ వివరంగా నోట్ ఇచ్చాను· దాని మీద కూడా వారు ఏదయినా అడిగితే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– చెప్పేది పూర్తిగా వినరు· చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు· అది వినకపోతే ఎట్లా? నోనో – ఎస్ ఎస్ అంటూ ఏమిటీ పద్ధతి?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– పవర్ డిప్లమా విషయం ఇంతకు ముందు కాల్ అటెన్షన్ ఉంది· ఆల్‌రెడీ ఇచ్చేశాను· అడిగితే చెబుతాను·

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్ ఫర్ సెకెండరీ ఎడ్యుకేషన్·····

శ్రీ పి·వి· రంగారావు:– అధ్యక్షా, క్వాలిఫైడ్ టీచర్స్ విషయంలో ఈరోజు ఉదయం వివరంగా ప్రకటన ఇచ్చాము· ఇంకా ఏమయినా వారికి ధర్మ సందేహాలు ఉంటే అడిగితే చెబుతాను·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– మాట్లాడే వారికి తప్ప అన్ని మైకులూ ఆపేయాలి· చెప్పేది వినపడడం లేదు· ఇంద్రారెడ్డిగారు చెప్పండి·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– 1989వ సంవత్సరంలో రాష్ట్రంలో వేలాది మంది క్వాలిఫైడ్ టీచర్స్ క్వాలిఫికేషన్ ఉండి కూడా ఉద్యోగం లేక ఉన్నారు· మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ అధ్యాపక వ్యతిరేకంగా ఉందని స్పష్టంగా తెలుస్తోంది· క్వాలిఫైడ్ టీచర్స్ 200 రోజుల

నుంచీ ఆమరణ నిరాహార దీక్ష 200 రోజుల నుంచీ చేస్తున్నారు. ఈ ప్రభుత్వం పోలీసులతో లాఠీ ఛార్జి చేయించడం, మంత్రిగారి ఇంటికి వెడితే కుక్కలతో.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– స్టేలెన్స్. చెప్పేది వినిపించడం లేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– వారి న్యాయమైన కోరికల కోసం 200 రోజుల నుంచీ పోరాటాలు చేస్తున్నారు. అనేక సందర్భాలలో వారిపై లాఠీ ఛార్జి చేశారు. లాకప్‌లో పెట్టారు. ఒకసారి గతంలో మంత్రిగారి ఇంటికి డెలిగేషన్ వెడితే వారిపైకి కుక్కలను పంపిన సందర్భం ఉంది. ఇంటిలోనికి కూడా రానీయలేదు. ఇందుకు మా వ్యతిరేకతను తెలియ జేస్తున్నాను. 1989లో క్వాలిఫికేషన్ ఉండి, లిస్టులో గల టీచర్లందరికీ ఇన్‌టోటో నియామకం చేయవలసిన అవసరం ఉంది. చెప్పమనండి. చేస్తారా? యధాతథంగా వారిని ఉద్యోగాలలోకి తీసుకునేందుకు, రెగ్యులర్ సర్వీస్ చెయ్యడానికి ప్రభుత్వానికి ఏం ఇబ్బంది ఉంది?

శ్రీ పి.వి. రంగారావు:– గౌరవ సభ్యులు ఇంద్రారెడ్డిగారు కూడా గతంలో విద్యా శాఖ మంత్రిగా పనిచేశారు. క్వాలిఫైడ్ టీచర్స్ సమస్య ఎంత సున్నితమైనదో, ఎంత జటిల మైనదో వారికి తెలియదు అనుకోను. తెలిసి కూడా వారు ప్రశ్న వేశారనుకుంటాను. 1989లో అధ్యాపకులు ఇంటర్వ్యూలో పార్టిసిపేట్ చేయడానికి అర్హత కలవారు. ఇంటర్వ్యూకి క్వాలిఫికేషన్ వచ్చి, 40 శాతం వరకూ మార్కులు వచ్చిన వారికి ఉద్యోగాలు ఉంటే ఇచ్చేందుకు అవకాశం ఉంది. అంటే వారు అర్హత గల నిరుద్యోగ పట్టభద్రులు మాత్రమే. అంతే తప్ప ఇంటర్వ్యూకి వచ్చిన వారందరికీ సెలెక్ట్ చేసుకుంటూ పోతే ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి, పబ్లిక్ సర్వీస్ కమీషన్, కాలేజ్ సర్వీస్ కమీషన్, డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీలు ఎందుకు? అవసరం లేదు? ఇంటర్వ్యూకి వచ్చారనే ఉద్దేశంతో అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదు. కనుక ప్రతిపక్షాల నాయకులతో నాలుగు రోజులు, నాలుగు సార్లు ఒక్కొక్కసారి 2, 3 గంటల పాటు చర్చించి, ఏకాభిప్రాయ సాధన కోసం ప్రయత్నం చేసి, పరిష్కార మార్గంలో మూడు, నాలుగు ప్రతిపాదనలు ఉంచాము. 1989 నుంచీ ప్రభుత్వం సెలెక్షన్ కమిటీలు ఏర్పాటు చెయ్యకపోవడంతో వారు బాధలు పడ్డారు కనుక అదే విధంగా జిల్లా పరిషత్ ఛైర్మన్లు కోర్టుల నుంచి స్టేలు తెచ్చారు కనుక జిల్లా సెలెక్షన్ కమిటీలు నియమించబడలేదు కనుక ఈ రెండు కారణాల వల్ల, ఎవరు చేసినా కానీ, బాధలు పడింది టీచర్లు కనుక వారికి సహాయకారిగా ఉంటుందనే ఉద్దేశంతో, గౌరవ సభ్యులు నాగేశ్వరరావుగారు, మాధవరెడ్డిగారు, విద్యాధరరావుగారు, విద్యాసాగరరావు గారు, రఘుమారెడ్డిగారు – ప్రతిపక్ష నాయకులందరితో మాట్లాడి, చర్చించి ఈ ప్రతి పాదన మీద ఏకాభిప్రాయ సాధనకు వచ్చి, దీనిని ఉంచడం జరిగింది. ఎంత మందికి వీలయితే అంత మందికి ఉద్యోగావకాశాలు ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతో, చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– రాష్ట్రంలో ఇప్పటికే సెలెక్షన్ కమిటీలో పాఠశాల విద్యకు 5.30
సంబంధించిన 50 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ సమాచారం మరి మంత్రిగారికి సా-
డిపార్ట్‌మెంట్ అందిస్తున్నదో, లేదో తెలియడం లేదు. క్వాలిఫైడ్ టీచర్స్ ఉద్యోగాలకు కొన్ని జిల్లాలలో 1989వ సంవత్సరం నుంచీ ఆర్డర్డ్ ఇంటర్వ్యూకు అప్లియర్ అయి వున్నారు. చాలా సెలెక్షన్ కమిటీలు యధాతథంగా సెలెక్షన్ చేసుకోకుండా ప్రభుత్వం

ఇంజనీయర్ అవుతూ వున్నది· అదే విధంగా ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లు కాలేజ్ సర్వీస్ కమీషన్ కాలేజ్ అధ్యాపకులకు సంబంధించినది కాదు· కేవలం పాఠశాల విద్య బోధించే ఉపాధ్యాయులకు సంబంధించిన నియామకాలు ఇవి· సెలెక్షన్ కమిటీల ద్వారా ఇప్పుడున్న క్వాలిఫైడ్ టీచర్స్ అందరిని కూడా వున్న ఖాళీలలో ఫిలప్ చేయవలసిన అవసరం వున్నది· కానీ దీనికి ఏమి చేశారంటే ప్రతిపక్షాలతో ఒక కమిటీ వేస్తాము· మూడు విధాలుగా వాళ్ళకు అవకాశం ఇస్తాము అంటే ఎలా? ఒక గ్యారంటీ ఇవ్వాలి· క్వాలిఫైడ్ టీచర్స్ అందరికీ సెలెక్షన్ కమిటీల ద్వారా 1991వ సంవత్సరంలో తప్పనిసరిగా ఉపాధి అవకాశం వస్తుందని ఒక్క మాట చెబితే మేము ఊరకుంటాము· కానీ వీళ్ళను వేగ్గా, వయోపరిమితి ఇచ్చాము· అదే విధంగా వ్రాత పరీక్షలో 5 మార్కులు, 2 మార్కులు ఇచ్చాము అనే పద్ధతి ఏమిటి? 1991వ సంవత్సరంలో కూడా ఫ్రెష్‌గా పాస్ అయిన వారు వచ్చారు· 1989వ సంవత్సరం కన్నా ముందుగా క్వాలిఫైడ్ టీచర్స్ అందరినీ కూడా ఫ్రెష్ క్యాండిడేట్స్‌తో పోటీ పెట్టడం వలన పూర్తి సీనియారిటీ వున్న క్వాలిఫైడ్ టీచర్స్ అన్యాయం అవుతారనేది ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను· 1989వ సంవత్సరం కన్నా ముందుగా క్వాలిఫై అయిన ఉపాధ్యాయులకు నేరుగా ఉపాధి ఇచ్చే దానికి ఒక స్పష్టమైన ప్రకటన చేయవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను· మూడు రోజుల నుంచీ వారు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు· 1989వ సంవత్సరం కన్నా ముందుగా క్వాలిఫై అయిన టీచర్స్‌కు నేరుగా ఎలాంటి అంక్షలు లేకుండా ఎంప్లాయ్‌మెంట్ ఇస్తామని ఒక మాట చెబితే మాకు తృప్తిగా వుంటుంది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు నాలుగుసార్లు చర్చల తరువాత చర్చల సారాంశం మీద ఆధారపడి మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు· ఇప్పుడు ఇక్కడ వున్న సమస్య అంతా ఒక్కటే· 1989వ సంవత్సరం మే నెలలో డి·ఎస్·సి· సెలక్షన్ జరిగింది· 1990–91వ సంవత్సరంలో మరల సెలెక్షన్ జరగలేదు· రేపు 1992వ సంవత్సరం వచ్చేస్తున్నది· ఈ రెండు సంవత్సరాలు వరుసగా జరిగి వుంటే ఈ సమస్య ఉత్పన్నం అయ్యేది కాదు· వాళ్ళు క్వాలిఫై అయినా అడిగే వారు కాదు· డి·ఎస్·సి· సెలెక్షన్ జరగలేదు కాబట్టి ఇప్పుడు వారు అడగడానికి హక్కు వున్నది· ఈ పరిస్థితి వచ్చింది· ఈ మధ్యనే అధికారాలు తీసిన తరువాత వాళ్ళు 1991వ సంవత్సరంలో హైకోర్టుకు వెళ్ళారు· మధ్యలో రెండు సంవత్సరాలు డి·ఎస్·సి· సెలెక్షన్ జరగలేదు· ఏదయినా పొలిటికల్ డెసిషన్ తీసుకుని గతంలో ఒక అనవాయితీ వుండేది· 1985వ సంవత్సరం నుంచీ 1989వ సంవత్సరం వరకు ప్యానల్‌లో క్వాలిఫై అయిన వారందరికీ ఇస్తూ వచ్చారు· అలాగే ఈ క్వాలిఫైడ్ టీచర్స్ అందరినీ చేయడానికి అవకాశం వున్నదా, లేదా? డైరెక్టుగా ఒక్కటే ఒక్క మాట చెప్పాలి· చర్చలు అయితే చేశాము· వారికి అన్నీ తెలుసు· దాని గురించి మేము ఏమీ అనడం లేదు· ఇక్కడ వచ్చిన పరిస్థితి ఏమిటంటే మన పొరపాటు వల్లనో, ప్రభుత్వం పొరపాటు వల్లనో రెండు సంవత్సరాలు డి·ఎస్·సి· కండక్ట్ కాలేదు· అధ్యాపకులు క్వాలిఫై అయి వున్నారు· గతంలో మాదిరి ప్రభుత్వం ఏమయినా చేయడానికి అవకాశం వున్నదా? పరిశీలిస్తారా?

శ్రీ పి·వి· రంగారావు:– అధ్యక్షా, పెద్దలు నాగేశ్వరరావుగారు, విద్యాసాగరరావు గారు అందరు చర్చించారు· అధ్యాపకులు ఈ రెండు సంవత్సరాలు కష్టపడ్డారు కనుక కొంత సిలబస్ చదివి చాలా రోజులు అయినందున మరిచిపోయే ప్రమాదం వున్నది· అందు చేత ప్రభుత్వం తప్పు చేసిందా, ప్రతిపక్షం తప్పు చేసిందా అని ఒకరి మీద ఒకరు

నేరారోపణ గాకుండా రాజ్యాంగపరంగా ఏమయినా అవకాశం వున్నది, అనేది ఆలోచన చేసి ఈ సమస్యను సానుభూతితో, మానవతా దృక్పథంతో సాల్వ్ చేయాలనే ఉద్దేశ్యంతో, ఈ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది వీళ్ళెనంత త్వరగా ఏదో ఒక రూపంలో ప్రత్యేకంగా ఈ 6 వేల మందికి హైకోర్టు అనుమతితో సెలెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి కొన్ని అవకాశాలు ఇవ్వకపోతే ఇది పెద్ద రాజ్యాంగ సమస్యగా పరిణమించే అవకాశం వున్నది సభ్యులందరు అర్థం చేసుకుని అవగాహనకు వచ్చారు ఏకాభిప్రాయ సాధనకు అందరు సహకరించారు. ఇంతకుముందు జీవో. సెలెక్షన్ కమిటీ 40 శాతం మార్కులు వచ్చిన అభ్యర్థులను ప్యానల్‌లో ప్రకటించలేదు. హైకోర్టు కేసు ఇచ్చినది మనం ఇప్పుడు ఏమి చేసినా కూడా కంటెంప్ట్ ఆఫ్ కోర్టు క్రిందకు వచ్చే అవకాశం వున్నది కనుక ఏదో ఒక రూపకంగా సెలెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి వీళ్ళెనంత ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చే అవకాశం వున్నది గనుక దీని మీద ఇంతటితో చర్చలు ముగిస్తే బాగుంటుందని నేను ఆశిస్తున్నాను

శ్రీ టి వెంకటేశ్వరరావు – అధ్యక్షా, మంత్రిగారు పదే, పదే చాలా వివరణ ఇచ్చారు దాని మీద నాది ఒక సూటి ప్రశ్న అందరు ఒకే కాటగిరీగా లేరు పాసు అయితే అనేది సరైనది కాదు. 50 మార్కులు వచ్చిన వాళ్ళు కూడా ఈ 6 వేల మందిలో వున్నారు ఇది వరకు 50 శాతం ప్రభుత్వం కన్సిడర్ చేసింది. మరో 50 శాతం కన్సిడర్ చేసి 50 శాతం పైన మార్కులు వచ్చిన వాళ్ళను అయినా తీసుకుంటారా? దీనికి సంబంధించి భాషా పండితుల పేరుతో తెలుగు, హిందీ పాస్ అయిన వాళ్ళు చాలా మంది వున్నారు 6 సంవత్సరాల నుంచీ డి.ఎస్ సి. సెలెక్షన్ లేదు. అదే విధంగా పి ఇ టి.లకు కూడా సెలెక్షన్ లేదు. మరల మన స్కూల్స్‌లో మాత్రం ఆ సబ్జక్ట్ చదువుతూ వున్నది కొత్తగా ఉత్పత్తి అవుతున్నారు. కాబట్టి ఈ విషయాలన్నీ ఆలోచించి డి.ఎస్ సి కండక్ట్ చేసి వాళ్ళను తీసుకుంటారా?

శ్రీ పి.వి రంగారావు – 50 శాతం తీసుకోవడం ప్రారంభం చేస్తే 40 శాతం మార్కులు వచ్చిన వాళ్ళను కూడా తీసుకోవలసి వస్తుంది ఇందులో వారికి తెలియనిది ఏమి లేదు చట్టపరమైన సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశం వున్నది. ఇంకా కాంప్లికేషన్స్‌కు పోయి సేవ ఆర్డర్ తీసుకువచ్చి ఇంకా కోర్టుల చుట్టూ తిరిగి ఎక్కువ ఆలస్యం అయ్యే అవకాశం వున్నది గనుక ఈ కోర్టులో వున్న కేసు విషయంలో మా అడ్వకేట్ జనరల్‌గారితో మాట్లాడి వీళ్ళెనంత త్వరగా ఆ కేసును వెకేట్ చేయడం అనేది ఒక పద్ధతి ఇంకొకటి హైకోర్టు అనుమతితో ఈ క్వాలిఫైడ్ టీచర్స్ ఉద్యోగాల వరకు మాత్రమే పరిమితమై మిగతా అధికారాల జోలికి పోకుండా వాటిని కోర్టు నిర్ణయాలకు వదిలి వేసి ప్రత్యేకంగా సెలెక్షన్ కమిటీని వేసి ఏదో ఇంటరిమ్ ఫామ్‌లో కొంత చేసి రాయితీలు ఇచ్చి వాళ్ళకు ఉపయోగకరంగా చేయడానికి ప్రయత్నం చేయడం రెండవ పద్ధతి

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు – అధ్యక్షా, ఏదో ఫార్మల్‌గా ఎవరికో తద్దినం పెట్టి నట్లుగా మనం చర్చలు చేసి తృప్తి పరచాలనేది మంచి పద్ధతి కాదు. మంత్రిగారు పదే, పదే అదే సమాధానం చెప్పడం సమంజసంగా లేదు. ఈనాడు 6 వేల మంది క్వాలిఫైడ్ టీచర్స్ విషయంలో మంత్రిగారు నిర్దిష్టంగా ఏవిధంగా ఇచ్చినప్పటికి కూడా చట్టబద్ధంగా ఇది నిలుస్తుందో, నిలువదో అని ఒక మాట అన్నారు. రెండవది విద్యా ప్రమాణాలకు ఏమయినా భంగం వాటిల్లుతుందో అని మాట్లాడడం జరిగింది. ఇప్పుడు క్వాలిఫైడ్ టీచర్స్ చాలా స్పష్టంగా చెబుతున్నారు. 'మమ్ములను మీరు అబ్జార్వ్ చేసుకోండి మేము కేవలం

రూ 398ల పేమెంట్ మీద అయినా పనిచేస్తాము· 5 సంవత్సరాల వరకు ప్రమోషన్ అడగము· మా జీవితంలో మాకు ఒక ఉద్యోగం దొరికిందనే భావన మాకు కలగాలి ఆ నమ్మకం మాకు, మా కుటుంబ సభ్యులకు కలగాలి అనే భావన మాత్రం వున్నది· మంత్రి గారు మానవతా దృక్పథంతో ఆలోచించాల్సిన అవసరం వున్నదని' వారు అంటున్నారు· ఒక వేళ ఈ 6 వేల మందిని తీసుకున్నట్లయితే చట్టబద్ధం అవుతుందా, రాజ్యాంగ బద్ధం అవుతుందా అనే విషయాన్ని మంత్రిగారు చెబుతున్నారు· అయ్యా, మానవతా దృక్పథంతో చేసుకున్న దానిని ఏ చట్టం, ఏ రాజ్యాంగం కానీ కొట్టి వేయలేదు· మొన్ననే ప్రభుత్వం వందలాది మంది వర్క్ ఇన్‌స్పెక్టర్స్‌ను, ఇంజనీర్స్‌ను అక్రమంగా అప్పాయింట్ చేసు
5·40 కున్నది ఇలా రోజు ఎంతో మందిని అప్పాయింట్ చేసుకుంటున్నారు· మీరు మొన్ననే
సా· వందలాది వర్క్ ఇన్‌స్పెక్టర్స్‌ను అక్రమంగా అపాయింట్ చేసుకున్నారు· ఇంజనీర్స్‌ను అపాయింట్ చేస్తున్నారు· మొన్న అపాయింట్ చేస్తున్నారు· నిన్న సస్పెండ్ చేస్తున్నారు· మీరు తలుచుకుంటే చేయవచ్చు· క్వాలిఫైడ్ టీచర్స్ అందరికీ మానవతా దృక్పథంతో, విద్యా ప్రమాణాలు పోతే ట్రైనింగ్ యివ్వండి· 2, 3 నెలలు యివ్వండి· ప్రతి గ్రామంలో మారు మూల ప్రాంతాలలో టీచర్స్ వసరం· 11 వేల మందిని అపాయింట్ చేస్తామని చెప్పారు· ఈ ఆరు వేల మందికి ప్రభుత్వం చేసింది తప్పిదం· ప్రతిపక్షం తప్పు చేసిందో, అధికారులు తప్పుచేశారో అని మంత్రిగారు వర్ణించినందుకు వారితో మమ్మల్ను కలుపుతున్నారు· ప్రజలు మీకు అధికారం యిచ్చారు· నిరుద్యోగం పోవడానికి నిరుద్యోగ యువకులను ఆదుకోడానికి ఆ నైతిక బాధ్యత మీకుంది కాబట్టి, డెలివేజెస్ మీద, రోజూ యిచ్చే కూలి తీసుకొని పడి వుండడానికి, విద్యార్థులకు చదువు చెప్పడానికి సిద్ధంగా వున్నారు· ఇది మంచి పద్ధతి కాదు· 6 వేల మంది వుసురు పోసుకున్నట్లు అవుతుంది ఇప్పుడు పాజిటివ్‌గా జవాబు యివ్వండి· చట్టం, రాజ్యాంగం, లా సెక్రటరీని అడ్డం పెట్టుకోవద్దని మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఇపుడు మంత్రిగారు·····

మిస్టర్ స్పీకర్:– మన స్టాండ్ మన ఎప్పుడు వుంటుంది? కనీసం లాస్ట్ డే అయినా·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి.– రాజ్యాంగం ఒప్పుకోదని అంటున్నారు· వీళ్ళు క్వాలిఫైడ్ ఇదివరకు డి·ఎస్·ఇ· ఎటెండ్ అయి వ్రాత పరీక్షలో పాస్ అయిన వాళ్ళు· ఏ పరీక్ష లేకుండా, కనీసం క్వాలిఫై కాకుండా బి·బి·సి· లేకపోతే బి·ఇ·డి· పాస్ కాని వాళ్ళను కొన్ని డిల్లాల్లో తీసుకున్నారు· అటువంటి వాళ్ళకు ఎట్లా దొరికిందీ అని ప్రశ్న· ప్రభుత్వం కొన్ని బోట్ల, తమరికి తెలుసు పంచాయతీరాజ్‌లో చాలామంది ఇంజనీర్స్‌ను డిప్లమో హోల్డర్స్‌ను దాదాపు 8 వందల మందిని తీసుకొనేదానికి పర్చించాము· వాటికి లేని చట్టం, వాటికి లేని రాజ్యాంగం వీటికి ఎట్లా వర్తిస్తుంది· డి·ఎస్·సి·లో వచ్చారు· రాత పరీక్షలో పాస్ అయ్యారు· కనీసం సరైన సమాధానం యివ్వండి·

(Interruptions)

Mr. Speaker:- Now, I request all the Members to stand up and speak at once. What is this.

(Interruptions)

డాక్టర్ పి.వి. రంగారావు:– వారు పదే పదే ప్రశ్నిస్తుంటే, అదే ప్రశ్న వెస్తుంటే, నేను పదే పదే జవాబు చెప్పక తప్పదు కదా? నేను చాలా చిత్తశుద్ధితో, ధైర్యంతో అన్న ప్పుడు మా ధైర్యం గురించి ప్రత్యేకంగా ఎవరి సర్టిఫికెట్ వద్దు.

మిస్టర్ స్పీకర్:– డైరెక్ట్ ప్రశ్న ఏమిటంటే, క్వాలిఫైడ్ వాళ్లకు కనీసం రూ 398 చేసి అపాయింట్‌మెంట్ డైరెక్ట్‌గా యిమ్మన్నారు డైలీవేజ్ క్రిందనే వస్తుంది. 398 రూ. తీసుకుంటే డైలీవేజ్ క్రిందనే వస్తుంది. ఎవరూ అడగకుండానే జవాబు వస్తే మంచిదే. రెండవది ఈ టీచర్స్‌కు మేరిచ్చే 40, 50 మార్కులు అనుకుంటే ఎంతో ముందు ఎన్.ఎస్. ఆర్.ను అపాయింట్ చేసుకొని అబ్జార్బ్ చేస్తున్నారు కనుక వీళ్లను అబ్జార్బ్ చేసుకునే పరిస్థితికి ఏమయినా ఆబ్జెక్షన్ అవుతుందా? స్పెసిఫిక్ క్వశ్చన్.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, వాళ్లకు యిచ్చే రూ 398 లతో ఉద్యోగాలు కంటిన్యూ చేయడానికి మాకు అభ్యంతరం లేదు. వారు అంగీకరించారు మేము కూడా అంగీకరించాము. రెండవది డిల్లా సెలక్షన్ కమిటీ లేకుండా ఎవరినీ సెలక్షన్ చేయడానికి రాజ్యాంగం ఒప్పుకోదు. చట్టం ఒప్పుకోదు. వాళ్లు ఏమన్నారంటే ఇందులో రూ 348లకు పనిచేస్తుంటే వాళ్లకు కంటిన్యూ అవుతుంది. కాకపోతే కాదు. అంతేకానీ రూ. 398లు యివ్వడం చట్టం ఒప్పుకోదు. రాజ్యాంగం ఒప్పుకోదు. ప్రభుత్వం ఒప్పుకోదు. ప్రతిపక్షం ఒప్పుకోదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– అప్పుడప్పుడు మీరు అంటుంటారు కదా, స్పీకర్ సర్ మీరు అడిగి చెప్పండి అంటూ, నేను అడిగి చెబుదామనుకున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు.– అధ్యక్షా, ఇప్పుడు గౌరవ మంత్రిగారు రాజ్యాంగం ఒప్పుకోదు. ప్రభుత్వం ఒప్పుకోదు. చట్టం ఒప్పుకోదు అని చెప్పినదానికి నేను చాలా వింతిస్తున్నాను. ఇంతకు ముందు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చాలా ప్రిసిడెంట్స్ ఉన్నాయి కావాలంటే రికార్డ్ తెప్పించి చూడండి. పార్ట్‌టైమ్ జూనియర్ లెక్చరర్లను అపాయింట్ చేశారు. వారు 60 రోజులు మాత్రమే పనిచేయడం జరిగింది. ఎ.పి వి.ఎస్.సి. లేకపోయినా గవర్నమెంట్ వారి సర్వీసెస్‌ను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. పార్ట్ టైమ్ లెక్చరర్ల గురించి ఈ శాసనసభ ఆర్డినెన్స్ చేస్తే ప్రభుత్వం న్యాయం చేసింది. మీరు అంటున్నారు డిల్లా సెలక్షన్ కమిటీకి అటెండ్ అయి తీరాలనే నిబంధన పెట్టారు. 6 వేల మంది ఇంతకు ముందే డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ముందు హాజరయ్యారు. అందరితో సంప్రదించి – దయచేసి వెయిటేజ్ మార్కులు యిచ్చామంటున్నారు. 10 సంవత్సరాల నుండీ నిరుద్యోగులుగా ఉంటున్నారు. మార్క్స్ వెయిటేజ్ యిచ్చినా పాస్‌ైన టీచర్స్‌తో కాంపీట్ చేయగలరా? ఆలోచించమని మనవి చేస్తున్నాను. 50 వేల మంది ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. కాబట్టి ఈ డిస్కషన్‌కు స్వస్తి చెప్పాలి. గవర్నమెంట్‌కు సర్వీస్ మ్యాటర్స్‌లో పూర్తి స్వేచ్ఛ ఉంది రాజ్యాంగ బద్ధంగా ఏ నిర్ణయం తీసుకున్నా రాజ్యాంగం ఒప్పుకుంటుంది చట్టం. రాజ్యాంగం ప్రభుత్వం చేసిందే కాబట్టి, రాజ్యాంగానికి చట్టానికి ఏమాత్రం అభ్యంతరం లేదు కాబట్టి డిస్కషన్ పోస్ట్‌పోన్ కాకుండా రూ. 398లకు నియమించమని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ శాసనసభ ఒప్పుకుంటుందా అని భయపడవలసిన పని లేదు. రాజ్యాంగం, చట్టం మనం తయారు చేశాము. మనం ఎమెండ్ చేయవచ్చు. శాసన సభ, కోర్టు ఆబ్జెక్షన్ గురించి చర్చ వద్దు.

డాక్టర్ వి.వి. రంగారావు:– అధ్యక్ష, ఇంతకు ముందు మీరు చెప్పినట్లుపంటి రూ. 398లకు పని చేస్తుంటే వాళ్లను కంటిన్యూ చేస్తామని చెప్పాము. ఇప్పుడు అందరినీ చేయమని చెప్పడం సాధ్యం కాదు. వెయిటేజ్ ఎంతయిచ్చినా, 15 మార్కులకు 5 మార్కులు కలిపితే కూడా వాళ్లు చెప్పలేకపోతే..... A student can be a bad student. But a Teacher, should not be a bad teacher. కనీసం కొంత మర్చిపోయినా కొంతయినా జ్ఞాపకం ఉంటుంది. తప్పకుండా అవకాశం యిస్తే ఎంతో రత్నాల్లాంటి టీచర్స్ రావడానికి అవకాశం ఉంటుంది అందరికీ అవకాశం కోసం ఈ ప్రయోజనం చేస్తున్నాము. వెయిటేజీ అవసరం ఉంటుంది. Even on the day of selection.. ఇంతవరకూ ఓవర్ ఏజ్ అయినవారికి కూడా మానవతా దృక్పథంతో ఏజ్ రిలాక్సేషన్ యివ్వడం జరిగింది. 5 మార్కులు ఓరల్. ఏడున్నర మార్కులు వ్రాత పరీక్షలో యివ్వడం జరిగింది. ఇంతకంటే ఎక్కువ రాయితీలు యివ్వడం సాధ్యం కాదు. దయచేసి గౌరవ ప్రతిపక్షాలు ఈ చర్చను ఇంతటితో ముగించాలని కార్యక్రమం కొనసాగించాలనీ కోరుతున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి:– గౌరవనీయులైన విద్యామంత్రిగారు నా నియోజకవర్గానికి చెందినవారు. నేను ఆయన క్షేమం కోరేవాడిని. ఆయన భవిష్యత్తు బాగా వుండాలని కోరుకుంటున్నాను. శమంతకమణి విద్యామంత్రిగా ఉన్నప్పుడు టీచర్స్ రిప్రజెంటేషన్ యివ్వడానికివోతే కుక్కలను ఎగబెట్టింది. కుక్కలను ఎగబెట్టినందుకు ఆమె మంత్రి పదవి పోయింది. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు టీచర్స్‌డే రోజు వెంకారెడ్డిగారిని తిట్టారు. అయన ముఖ్యమంత్రి పదవి పోయింది. అందుకని రంగన్నగారి, రంగారావు గారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని టీచర్స్‌కు సహాయంచెసి మంచిపేరు, వారి ఉజ్వల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకోవాలని కోరుకుంటున్నాను. టీచర్స్ శాపం పెడతారు. అందుకని భవిష్యత్తు దృష్టిలో పెట్టుకోవాలని కోరుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్ష, 50 మార్కులకు పాస్ అయినా కాకున్నా 41 మార్కులు వచ్చినప్పుడు ఎందుకు యివ్వడదు. గతంలో 50 పర్సంట్ పెంచారు. అదేవిధంగా మీరు కూడా 50 పర్సంట్ పెంచండి. పాస్ అయిన వాళ్లు వున్నారు. ఆ రకంగా ఉద్యోగం యివ్వవచ్చని లేదు కదా. ఇది కోర్టుకు అడ్డం రాదు. న్యాయశాస్త్రానికి అడ్డం రాదు. రాజ్యాంగానికి అడ్డం రాదు. ఆ రకంగా పాస్ అయిన వాళ్లకు 50 పర్సంట్ కల్పించి యిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. 50 మార్కులు వస్తే 41 యివ్వకూడదని అన్నారే కానీ అది కరక్టు కాదు. కాబట్టి 50 పర్సంట్ యివ్వమని కోరుతున్నాను.

5.50 సా. డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– అధ్యక్ష, పార్లమెంటు ఎన్నికల సందర్భములో ఎలక్షను ప్రణాళికలో ప్రతి సంవత్సరము కోటి వుద్యోగాలు యిస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పడం జరిగింది. దాని కనుగుణంగా మన ముఖ్యమంత్రిగారు కూడ యీ రాష్ట్రములో ప్రతి సంవత్సరము పది లక్షల వుద్యోగాలు యివ్వడానికి నిర్ణయము చేశామని చెప్పడం జరిగింది. దాని కొరకు చర్యలు తీసుకుంటామని కూడ చెప్పడం జరిగింది. ఇప్పుడు క్వాలిఫైడ్ టీచర్సు ఎంతో మంది వున్నారు. వారు చెప్పినట్లుగా There should not be a bad teacher; there may be a bad student. వారి ఏజ్ బార్ అయిపోతున్నది చాలా మంది అభ్యర్థులకు ఏజ్ రిలాక్సేషను యివ్వడానికి వీలు లేదు. ఎస్.సి., ఎస్.టి., బి.సి. అభ్యర్థులకు ఏజ్ రిలాక్సేషను యివ్వవచ్చు. కాని ఓ.సి. క్యాండిడేట్స్‌కు ఏజ్ రిలాక్సేషన్ యివ్వడానికి రాజ్యాంగం, అడ్డం వస్తుంది. కనుక మీరు చేయలేరు. అయ్యా,

డాక్టరు రంగారావుగారు, మీరు చొరవ తీసుకొని ఏ విధంగా అయినా వారికి మానవతా దృష్టితో న్యాయం చేయాలని కోరుతున్నాను.

Mr. Speaer:- Please help the teachers.

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సాయిరెడ్డిగారు శమంతక మణి గారు, వారి దగ్గరకు ఏదో వెడితే కుక్కలను పంపించారన్నారు. నా దగ్గర కుక్కలు లేవు. నా వద్దకు క్వాలిఫైడ్ టీచర్సు రిప్రజంటేటివ్స్ వచ్చినప్పుడు నాలుగున్నర గంటల పాటు వారితో చర్చించడం జరిగింది. చాలా క్షుణ్ణంగా - పెద్దలు నాగేశ్వరరావుగారికి తెలుసు, విద్యాసాగరరావుగారికి తెలుసు. ఆ ప్రతినిధులు వారి వద్దకు కూడ వెళ్ళారు. ఎంతో క్షుణ్ణంగా నాలుగున్నర గంటల పాటు చర్చించి, ఆలోచించడం జరిగింది - ఎంత మందికి వీలైతే అంత మందికి - ఇందులో చిన్న కిటుకు - 15 రోజులు పట్టవచ్చు, 20 రోజులు పట్టవచ్చు, నెల రోజులు పట్టవచ్చు - ప్రతిపక్ష నాయకులు వీక్షా చేసుకున్న ప్రొకోరు్ం సే - ఒక నెల రోజుల్లో Some Selection Committee will be formed. మేము కూడ ఎడ్యకేటీ జనరల్ ద్వారా యీ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేయడానికి మాకు అధికారము యివ్వమనీ, పర్మిషను యివ్వమనీ, ప్రొకోరు్ంను మేము అనుమతి కొరకు వేడుకుంటున్నాము. అది వచ్చిన మరుక్షణమే ఏదో రూపములో వారికి మాగ్జిమం నెంబర్ ఆఫ్ పీపుల్‌కు హెల్ప్ జరిగేట్టు తప్పకుండా పున: పరిశీలన చేస్తాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మేము మిమ్మల్ని ఒప్పించ గలిగాము గాని మా దురదృష్టం ఏమో గాని మంత్రి గారిని ఒప్పించలేకపోతున్నాము. ముఖ్యమంత్రిగారు సభలోకి వచ్చారు. వారు కూడ ఉపాధ్యాయ వృత్తి నుండి వచ్చిన వారే గాబట్టి యీ క్వాలిఫైడ్ టీచర్సు విషయములో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని నిర్ణయం తీసుకొని సెట్టు మెంటు యిస్తే బాగుంటుంది. వారు ఉపాధ్యాయ వృత్తి నుండి వచ్చిన వారు గాబట్టి వారికి ఉపాధ్యాయుల సమస్యలు బాగా తెలుసు. కాబట్టి యీ క్వాలిఫైడ్ టీచర్సు విషయములో గాని తెలుగు, హిందీ పండితుల విషయములో గాని పి.ఇ.టి. వారి విషయములో గాని వారు ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. ఇవాళ ఆఖరు రోజు. ఇప్పటికి 240 రోజులు దాటిపోయింది వారు నిరాహార దీక్ష చేయబట్టి. ముఖ్యమంత్రిగారు ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. గతములో చెన్నారెడ్డిగారు నిర్ణయం తీసుకొన్నారు - పొలిటికల్ డిసిషన్ యిది.

స్వల్ప వ్యవధి చర్చలు

(1) సర్వీసు విషయాలు, (2) వైద్య ఆరోగ్య ఉద్యోగులు

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను యిందాకనే మనవి చేశాను. మొన్ననే యాక్సు వల్‌గా సర్వీసు మేటర్స్ మీద కాల్ ఎటెన్షన్ మోషను ఒకటి యిస్తే I have made a statement of four pages.

(3) నిరుద్యోగ భాషా పండితులు మరియు వ్యాయామ, భాషా పండితుల సమస్యలు

శ్రీ పి.ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈరోజు భాషా పండితుల విషయం కూడ క్వాలిఫైడ్ టీచర్సు విషయం మోస్తరుగానే వుంది. రాష్ట్రములో సుమారు 18 వేల మంది ఉన్నారు. భాషా పండితుల వుద్యోగాలు ఖాళీగా వున్నవి. తెలుగు భాషా పండితులు సుమారు 10 వేల మంది దాకా వున్నారు. హిందీ పండితులు దాదాపుగా 6 వేల మంది దాకా వున్నారు. అదే విధంగా ఫిజికల్ ఎడ్యుకేషను ట్రెయినింగు పొందిన వారు దాదాపు 8 వేల మంది వున్నారు. ఈ విధంగా తెలుగు భాషా పండితులు, హిందీ భాషా పండితులు, ఫిజికల్ ఎడ్యుకేషను ట్రెయినింగు పొందిన వారు, గత పది సంవత్సరాలుగా ట్రెయినింగు అయి కూడ వుద్యోగాలు లేకుండా వున్నారు. రాష్ట్రములో యీనాడున్న పరిస్థితులలో అంచనా ప్రకారము 20 వేల పైన పోస్టులు ఖాళీగా వున్నవి. మంత్రిగారు, క్వాలిఫైడ్ టీచర్సు విషయములో ఏదో న్యాయం చేస్తామని చెప్పారు. మరి ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. క్వాలిఫైడ్ టీచర్సు 240 రోజులు నిరాహార దీక్ష చేశారు. ముఖ్యమంత్రిగారు అయినా వారి సమస్యను పరిష్కారం చేస్తే బాగుంటుంది. మన రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను తెలుగులో జరుపాలను కుంటున్నాము. పాఠ్యాంశాలను తెలుగులో చేయాలనుకుంటున్నాము. మరి తెలుగు భాషా పండితులను ఉపాధ్యాయులుగా నియకపోతే, యీ దౌర్భాగ్య పరిస్థితి పోయి ఎప్పుడు వారికి మేలు జరుగుతుంది. మినిస్టరు గారు కూడ భాషా పండితుడు. భాషలలో ఎంతో ప్రావీణ్యం వుంది రంగారావుగారికి. ఆ భాషా ప్రావీణ్యతతో భాషా పండితులను ఆదుకోండి రంగారావుగారు. ఇంతకంటే ఏమీ చెప్పదలచుకోలేదు. మీకు నమస్కారం చేస్తున్నాను. భాషా పండితులకు వుద్యోగాలు యిచ్చే అవకాశమ్ము గురించి స్పష్టమైన ప్రకటన చేయండి.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, భాషా పండితుల యొక్క పోస్టుల క్రియేట్ చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది. కాని This involves very huge expenditure. Nearly Rs. 5½ crores or Rs. 6 crores. As soon as the posts are created, we will certainly consider.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఇది అన్యాయం. 8 ఏండ్ల నుండి ట్రెయినింగ్ యిస్తున్నారు బ్యాచ్ అఫ్టర్ బ్యాచ్ – ఎక్కుమూలేట్ అయినారు. ఈ ట్రెయినింగ్ ఎందుకు యివ్వాలి? వారు రిలే నిరాహార దీక్ష చేస్తే అల్టిమేటమ్‌గా నెల్లూరు జిల్లా ఎం.ఎల్.ఏ.గారు వెళ్ళి నిమ్మ రసం యిచ్చారు – విష్ణువర్ధన్ రెడ్డిగారి ద్వారా నిమ్మ రసం యిప్పించారు – ముఖ్యమంత్రి గారికి తెలుసు అప్పుడు వారికి ఆశ చిగురించింది. ముఖ్యమంత్రిగారు కనిక రిస్తారని అభిప్రాయం కలిగింది. కాని యింత కాలం అయింది మనకు తెలుగు పండితులు కావాలి, హిందీ పండితులు కావాలి, అట్లాగే దేహ దారుఢ్యం ప్రక్క దారులు పట్టకుండా వుండడానికి ఫిజికల్ ఎడ్యుకేషను ట్రెయినింగ్ పొందిన వారు కావాలి. వారిని రిక్రూట్ చేసుకోడానికి ఏదైనా ప్రమోర్షన్ పెట్టండి 25,000 మందిని రిక్రూట్ చేసుకుంటే వీరిని ఒక్కరిని కూడ రిక్రూట్ చేయలేదు. ఎందుకు ట్రెయినింగ్ ఇవ్వాలి అనవసరంగా Waste of money; Government expenditure and then creating only unemployment. అందుకని ముఖ్యమంత్రిగారి ద్వారా నిమ్మ రసం యిప్పించారని మాకు వచ్చిన అప్లికేషన్‌లో తెలుపబడింది నెల్లూరు జిల్లా ఎం ఎల్ ఏ విష్ణువర్ధన్ రెడ్డిగారు నిమ్మరసం ఇచ్చారట– అభినందిస్తారు దయచేసి ముఖ్యమంత్రిగారు భాషా పండితులకు, పి ఇ టి.స్‌కు ఏదైనా కన్సెషను యిచ్చి ప్రమోర్షనేట్‌గా రిక్రూట్ చేసుకోడానికి వీలు యిస్తే మంచిది.

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను· వారు కూడ విన్నులు, తెలిసిన వారు· అసెంబ్లీ జరిగేటప్పుడు లేకపోతే మిగతా సమయములో సత్యాగ్రహం చేసిన వారికే లేకపోతే సమ్మె చేస్తామన్న వారికే ఉద్యోగాలు యిస్తామా? లేదు, రిక్రూట్‌మెంటు ప్రకారము అర్హత కలిగిన వారందరికి వుద్యోగాలు యిద్దామా అనేది ఒకటి నిర్ణయించండి అని తమకు మనవి చేస్తున్నాను· ఇప్పుడు డాక్టర్సును రిక్రూట్‌మెంటు కొరకు పిలుస్తున్నాము· ఒక క్వాలిఫికేరియా పెట్టి ఒక కమిటీ పెట్టి వారిని రిక్రూట్ చేస్తున్నాము· పిలిచిన వారందరిని రిక్రూట్ చేసుకునే పని అయితే యీ కమిటీ అక్కర లేదు· వారందరు క్వాలిఫైడ్ డాక్టర్సు· వారు వస్తే దానికి ఒక క్వాలిఫికేరియా పెట్టి ఎగ్జామినేషనులో ఎన్ని మార్కులు వారికి వచ్చాయి అనేవి చూస్తా, యింటర్వ్యూలో కొన్ని మార్కులు పెట్టి, ఆ పద్ధతి ప్రకారము చేస్తున్నాము· క్వాలిఫైడ్ అని వచ్చిన వారందరిని యిప్పుడు కాకపోయినా ఎప్పుడైనా రిక్రూట్ చేసుకోవలసిందేనని చెప్పి బుద్ధ పూర్ణిమ దగ్గర కూర్చుని సత్యాగ్రహం చేస్తే మనందరం కలిసి వారిని కూడ రిక్రూట్ చేద్దామా చెప్పండి· ఇప్పుడు పరిస్థితి యధార్థంగా యిట్లాగే వుంది· మాధవ రెడ్డిగారు, ముఖ్యమంత్రిగారు వున్నారు, యివాళ ఆఖరు రోజు అని అంటే ఏమీ చేయాలి? క్వాలిఫైడ్ టీచర్సుకు ఒకసారి ఎగ్జామినేషను పెట్టారు· ఇన్ని మార్కుల వరకు రావమ్మ అన్నారు· 100 వుద్యోగాలు వుంటే 150 వరకు యింటర్వ్యూకు పిలిచారు· వారిలో నుండి వుద్యోగములోకి తీసుకున్నారు· మేము కూడ వుద్యోగాలకు అర్హత కలిగి వున్నాము అంటే ఎవరు కాదని చెప్పడం లేదు· అట్లాగ కాకుండా ఇక్కడ శాసనసభ్యుల దగ్గరకు వచ్చిన 6·00 తరువాత శాసనసభ్యులు దానిని గమనించి బైట ఉన్న వారిని గురించి కూడా – ఈ సత్యాసాగ్రహం చేయకుండా ఉన్నవారి గురించి కూడా యోచన చేయాలని మనవి చేస్తున్నాను· – – పార్టీ టెన్ లెక్చరర్సు వచ్చారు· మీరు వారిని టెంపరరీగా ఉద్యోగంలో పెట్టుకున్నారు· మేము డాక్టరేట్ సంపాదించుకున్నాము· కష్టపడి చదువుకున్నాము· మెరిట్ ప్రకారము మాకు అర్హత ఉందని వారు అన్నారు· అందువల్ల వారికి ఒక పద్ధతి ఏర్పాటుచేసి వీరికి ఉన్న సర్వీసుకు ఇంత వెయిటేజ్ ఇవ్వాలని – రిక్రూట్ చేయాలని అన్నాము· వారికీ, వీరికీ– ఇద్దరికీ న్యాయం జరిగేట్లు· అలాగే విద్యాశాఖామాత్యులు క్వాలిఫైడ్ టీచర్సు గురించి ఒక ఫార్ములా వర్కవుట్‌చేసి వీరు కొంతకాలం పని చేసారు కనుక వీరికి న్యాయం జరిగేట్లు చేయాలని అనుకున్నారు· అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలలో పని చేసేటటువంటి ఉపాధ్యాయులు ఉన్నారు· ఏది ఏమైనా మనమందరం మన బిడ్డలు కాని మనవళ్లు కాని చదువుకునేటటువంటి విద్యా సంస్థలలో We cannot compromise with the qualification and merit of the teachers, but we can compromise with the merits of the students. 10 మంది అర్హత కలిగిన విద్యార్థులను పాఠశాలలలో చేర్చుకున్నా ఫరవాలేదు కాని అర్హతలేని ఉపాధ్యాయులను చేర్చుకున్న తరువాత పాఠశాలలకు ఇబ్బంది అవుతుందనే సంగతి విన్నవించిన తమకందరికీ తెలుసు· దానిని పాటించుకుంటూ ఎంతవరకు సహాయం చేయాలో అంతవరకు సహాయం చేసుకొంటూ పోతున్నాము· ఈ విషయాలు నేను మొదటే చెప్పాను· నేను ఉపాధ్యాయుడినీ· ఉపాధ్యాయులపట్ల కాస్త పక్షపాతం ఉందని చెప్పడానికి కూడా నేను వెనుకాడడం లేదు· అట్లాగే ఉపాధ్యాయ వృత్తికి కళంకం తీసుకొని వచ్చి ఎవరినో ఒకరిని పెట్టడం కాకుండా న్యాయమైన వ్యక్తులను పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము· అర్హత కలిగినవారిని

పెడుతున్నాము. కనుక ఈ విషయంలో ప్రభుత్వ మొండి వైఖరి, కఠిన వైఖరి లేకపోతే వారికి వ్యతిరేక వైఖరి అనేది లేదని తమరందరూ అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. కొన్ని కేటగరీస్ ఇక్కడకు వచ్చి ప్రెషరైజు చేస్తే దానికోసం ఇంకొకరిని షేనలైజు చేయడం మంచిది కాదేమో. అది యోచన చేయండి. వారు భాషా పండితులు కాని ఇంకొకరు కాని రూలు ప్రకారం రిక్రూట్ చేయడంలో మనమందరం సహకరించాలి. గౌరవసభ్యులు చెప్పి నప్పుడు ప్రభుత్వం పెడ చెవిని పెట్టిందనో లేకపోతే దూరంగా చేసిందనో లేకపోతే చెవిలోకి ఎక్కించుకోవడం లేదనే భావం కాదు మాకు సానుభూతి ఉంది. ఇక్కడికి వచ్చి సత్యాగ్రహాలు చేయడానికి ఇష్టం లేనివారి గురించి, అలాగే చేయడానికి లేనటువంటి వారి గురించి కూడా ఇక్కడ ఆలోచించాలని నేను జనరల్‌గా అందరికీ మనవిచేస్తున్నాను.

శ్రీ సివాజీ. విద్యాసాగరరావు:– 1985 నుంచి డి.ఎస్.సి.లు పెట్టలేదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– నాకు తెలుసు. 1985 నుంచి ప్యానల్‌లో పెట్టారు.

Sri P. Nageswara Rao:– We are not discussing about the qualified teachers. ఇప్పుడు ప్రతి స్కూలుకు ఒక తెలుగు పండితుడు కావాలి, హిందీ పండితుడు కావాలి. ఒక పి.ఇ.టి. కావాలి. ఆ ప్రపోర్షనేట్‌లో రిక్రూట్ చేయండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– నేను మనవి చేస్తున్నాను. ఈ డిస్ట్రిక్టు సెలక్షను కమిటీలు అన్నీ అయిన తరువాత నారమ్ను ప్రకారం ప్రతి పోస్టు ఫిలప్ చేయడం జరుగుతుంది. రోజుకు 10 రూపాయల కూలీతో ఉపాధ్యాయులను చెబుతావా లేదా అనేటటువంటి ధోరణి ఈ ప్రభుత్వానికి లేదు – గతంలో మాదిరిగా అందువల్ల అందరికీ న్యాయం చేయడం జరుగుతుంది. కాని రిక్రూట్‌మెంటు మాత్రం ఒక సిస్టం ప్రకారం చేయాలని తమరందరూ గ్రహించాలి. ఈ విషయం మేము తప్పకుండా గ్రహించి చేస్తామని నేను జనరల్‌గా హామీ ఇస్తున్నాను. అది అయిపోయింది, ఇది అయిపోయింది అని కాదు. నేను మాట్లాడేది ఒక సబ్జక్టు మీద కాదు. ఇక్కడికి వచ్చి ఆమరణ నిరాహార దీక్షలు చేస్తూ ఉంటే మనం రూల్‌ను వక్రీకరించి పోవడంవల్ల రిక్రూట్‌మెంటు పాలసీని, మెరిట్స్ రిజిస్ట్రేషన్ చేసినవారం అవుతామనే విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను అడిగింది ఏమిటంటే – క్వాలిఫైడ్ టీచర్సు సమస్యపై చర్చ అయిపోయింది. దాని విషయం కాదు. భాషా పండితులు ఎవరైతే ఉన్నారో వారికి డి.ఎస్.సి. పెట్టి అయినా రిక్రూట్ చేయండి. భాషా పండితులకు సంబంధించినంతవరకు డి.ఎస్.సి.లు జరగలేదు. గత 6, 7 సంవత్సరాలనుంచి అలాగే ఉన్నారు. మీరు డి ఎస్.సి.లు జరిపేటప్పుడు భాషా పండితులకు ఏ ప్రపోర్షనులో పెడతారో అది వేరే విషయం. అది గవర్నమెంటు నిర్ణయం చేయండి. కనుక ఆ రకంగా భాషా పండితులను కూడా డి.ఎస్.సి.లు జరిపి రిక్రూట్ చేయాలని మేము అంటున్నాము.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– తమకు తెలుసు. డి.ఎస్.సి.లు ఎందువల్ల జరగడం, లేదో, దానికి ఎక్కడ స్టే ఉందో. వారిని విత్‌డ్రా చేసుకోమనండి మేము రేపే జరుపుతాము.

(ఇంకరప్పన్న)

శ్రీ ఇబ్రహీం బీన్ అబ్దుల్లా మస్కతి (యాకుత్‌పురా):- ఎక్కడా ఉర్దూ పండితులు లేరు. అన్నిచోట్ల ఉర్దూ పండితుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎక్కడా ఒక్క మనిషి లేడు. ఉర్దూ పండితుల గురించి ప్రభుత్వం ఏమీ చేయడం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- గురుకుల ఉపాధ్యాయ ప్రాబ్లమ్స్, ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ టీచర్స్ ప్రాబ్లమ్స్, ఆంధ్రప్రదేశ్ కాలేజి టీచర్స్ ప్రాబ్లమ్స్, ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల టీచర్స్ ప్రాబ్లమ్స్, ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ మరియు నాన్ ఎయిడెడ్ కాలేజెస్ నాన్‌టీచింగు స్టాఫ్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఈ 5 ప్రాబ్లమ్స్ టీచర్స్‌వి. ఇవి అయిన తరువాత లిస్ట్‌లో వెనుంచి కిందకు తీసుకుందాము. ఇవి ఎట్లాగ సాల్వ్ చేస్తున్నారో వారు చెబుతారు. ఈ ప్రాబ్లమ్స్ గురించి మీరు ఏమైనా నివేదిక సమర్పిస్తారా, చెబుతారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ప్రాబ్లమ్స్ అని మా ఫైల్స్‌లో ఏమీ ఉండవు. ప్రాబ్లమ్స్ గురించి గౌరవసభ్యులు ఏమైనా చెబితే వినీ వాటి గురించి ఏమైనా సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము.

Mr. Speaker:- Then I have no objection. Let them discuss.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మేము చెబుతాము. టీచర్స్‌కు సంబంధించి నలువంటి సమస్యలు ఇంకా ఉన్నాయి. ఆ టీచర్స్ ప్రాబ్లమ్స్ అంటే అనేకమంది టీచర్స్ ఉన్నారు. ఆ టీచర్స్ ప్రాబ్లమ్స్ చెప్పే విషయంలో మాకు అవకాశం ఇవ్వండి. ఇంతకు ముందు చెప్పినవి కాకుండా ఇంకా ఉన్నాయి. అదే సమస్య గురించి మేము మాట్లాడితే మీరు ఒప్పుకోవద్దు. మేము అడుగుతాము, వారిని చెప్పమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- టీచర్స్‌కు రీగ్రూపింగు స్కేల్స్, 10, 15 సంవత్సరాల ప్రమోషను స్కేల్స్ ఒకే రోజున 1-12-1987వ తేదీన యిచ్చినారు. ఇంక్రిమెంటును సగుర్పింపు చేయడంలో, ఇంటర్‌ప్రెట్ చేయడంలో తేడా వచ్చింది. తేడా వచ్చిందనే పేరుతో 9 సంవత్సరాల బకాయిలు వసూలు చేస్తామంటున్నారు వారి దగ్గర నుంచి. యిది ఏ రకమైన న్యాయమండి. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిందన్నట్లుగా ఉంది. మీరు ఒకే రోజున రీగ్రూపింగు, ప్రమోషను స్కేల్స్ 1-12-1987వ తేదీన వర్తింప చేశారు. దానిని అమలుపరుస్తూ ఇంటర్‌ప్రెట్ చేయడంలో తేడా వచ్చింది కాబట్టి 9 సంవత్సరాల బకాయిలు వసూలు చేయడం న్యాయం కాదు. యిది ఏ రకమైన న్యాయమో మీరే చెప్పాలి.

పోలీసు మినిస్టీరియల్ సిబ్బంది సమస్యలు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఈ సమస్యలను వారు లేటెస్ట్‌గా తెలియచేయడం - ఆ సమస్యలను పరిష్కారం చేయడం జరిగింది. కాలేజీ టీచర్సుకు ఏవిధంగా చేస్తారో - గవర్నమెంటు టీచర్సుకు ఏ విధంగా చేస్తారో - ఆ విధముగా పరిష్కారం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. పెంకటేశ్వరరావు:- విద్యా మంత్రిగారు మాట్లాడుతూ వారితో మాట్లాడుతామన్నారు. వారితో మాట్లాడలేదు. ఆ విషయం మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. వారు మాట్లాడితే చెప్పమనండి.

Sri N. Janardhana Reddy:- I personally held discussions. I myself held discussion. I have solved it. Further, if you want anything, we will do.

---

(4) ఆంధ్రప్రదేశ్ పోలీసు మినిస్టీరియల్ సిబ్బంది సమస్యలు

Sri M.V. Mysoora Reddy:- Sir, the Police Ministerial Staff formed an Association, "Andhra Pradesh Police Ministerial Staff Association" on 13-8-1978 and have been requesting for the implementation of the recommendations of "Anandarao Committee" in toto. The Committee recommended for staff on a fair yard - stick for 1000 strength of District Police Force: One P.A., Five Superintendents, 10 U.D.C.s, 29 L.D.Cs, and 4 Typists, Three Attendars and One Peon. The Government has already accepted the recommendations fo the "Anandarao Committee" and sanctioned 24 Superintendents, 150 Senior Assistants, 248 Junior Assistants and 60 Typists during 1981 and 1983. The strength of the Police Force now is about 68,000 while the Ministerial Staff is 2,500.

Considering the ratio, recommended by the "Anandarao Committee", the sanction of the remaining additional staff would be considered on priority basis.

The demand for the recognition for their Association on par with other staff associations would be given shortly.

With regard to the removal of the anomalies in the pay scales of the Ministerial Staff, in comparison with the Executive Forces, the matter would be referred to the recently formed Pay Revision Commission.

పోలీసు మినిస్టీరియల్ సిబ్బంది సమస్యలు.

శ్రీ ఎం. ఓంకార్:– ఆంధ్రప్రదేశ్ పోలీసు మినిస్టీరియల్ ఎసోసియేషను వారి యొక్క సమస్యల మీద మంత్రిగారు చెప్పారు. ఆనందరావు కమీషను రికమండేషన్లు అంగీకరించాము, కొంత భాగము పూర్తి చేశాము. మిగతా భాగము పూర్తి చేయాలని అన్నారు. ఆ భాగము కూడా పూర్తి చేయండి. అది కూడా చేయండి. మెమోరాండము ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారులు 19 డిమాండ్లుతో సమర్పించారు ముఖ్యమంత్రిగారికి. క్రింది స్థాయి కానిస్టేబుల్ నుంచి డి.ఎస్.పి. వరకు చెందినటువంటి సంస్థ యిది. వారి సమస్యలు చాలా కాలం నుంచి పెండింగులో ఉన్నాయి. వారి ఆవేదన తీవ్రమైనది. ఆంధ్ర ప్రదేశ్ పోలీసు సంఘము వారు ముఖ్యమంత్రిగారికి యిచ్చిన మెమోరాండములో – [illegible] మంత్రిగారు యిచ్చిన హామీ వలన ఉన్నత శిఖరాలు అధిరోహించిన పోలీసు వారి ఆశలు కుప్పకూలినవి. నక్సల్లైట్లు చేస్తున్న హింసాత్మక సంఘటనల వలన సంభవించిన పోలీసు వారి మరణాలు తీవ్రస్థాయిని చేరుకుంటున్నవి. దిన దినము నిత్యావసర వస్తువుల ధరలు తారా స్థాయికి చేరుకుంటున్నవి. దాని ఫలితముగా పోలీసు వారి కోరికలు నెరవేరక పోవడం వలన ఆ సంఘ నాయకులన్నెన, సభ్యులన్నెన రోజు రోజుకు నమ్మకం సన్నగిలుతున్నది. అటువంటి పరిస్థితులలో పోలీసు సంఘ నాయకులు తమ కోర్కెలను సాధన కొరకు ప్రభుత్వముతో ప్రత్యక్షముగా తేల్చుకొనుటకు సంసిద్ధులు అవుతున్నారు. పోలీసు అధికారం సంఘ నాయకులకు గౌరవనీయులన్నెన ముఖ్యమంత్రిగారు యిచ్చిన వాగ్దానం నెరవేర్చకపోవడం వలన పే రివిజను కమీషనుకు సీనియరు పోలీసు అధికారిని సియమిస్తానని యిచ్చిన మాటను నిలబెట్టుకోనందున అగ్నికి ఆజ్యము తోడ్నెట్లు ఉంది. పోలీసుల యొక్క కోరికలు నెరవేర్చడంలో జాప్యము భేయడం వలన పరిస్థితులు తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయేమోనని మేము ఆందోళన చెందుతున్నామని వారు తీవ్రంగా చెప్పారు. దీని మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటారు?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– నిన్ననే ఈ విషయంలో శాసనసభలో గౌరవనీయులన్నెన శాసనసభ్యులకు చెప్పాను. ఈ సమస్యల మీద సంఘం వారు ముఖ్యమంత్రిగారికి పిటీషను యివ్వడం జరిగింది. దాని మీద డి.జి.పి. గారు వారితో చర్చలు జరపడం జరిగింది. ప్రభుత్వము వారి పట్ల సానుభూతితోను వారి సమస్యలను పరిష్కరించాలనే దృఢ నిశ్చయంతోను ఉంది. ముఖ్యమంత్రిగారు సానుభూతితో పరిష్కారమయ్యే దానికి వారు సహాయం చేస్తారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– రోజూ చూస్తూనే ఉన్నాము. శాసనసభలో పోలీసు వారి సమస్యలు గురించి మాట్లాడడం జరుగుతూంది. ఈ రోజున మానినట్లయితే వారి పరిస్థితి ప్రభుత్వోద్యోగుల కంటే ఎక్కువ కష్టపడుతున్నారు. కానిస్టేబుల్ దగ్గర నుంచి ఎస్.పి. వరకు కూడా ఎండకు ఎండి, చలికి వణకి, వానకు తడిసి వారు డ్యూటీ చేస్తున్నారు కానిస్టేబుల్స్. ప్రభుత్వ ఉద్యోగుల విషయం వచ్చేటప్పటికి వారు సమ్మె చేస్తారు అని ఏ ప్రభుత్వము అయినా దిగి వస్తుంది కాని వేరు సమ్మె చేయడానికి వీలులేని కారణంగా వారు ఏమి చేయలేని పరిస్థితులలో – వారి కోర్కెలను తీర్చలేక పోతున్నాము. ప్రభుత్వోద్యోగుల విషయంలో సమ్మె చేస్తే ప్రభుత్వకము దిగి వారి కోర్కెలను తీర్చడం జరుగుతున్నది. ఈ రోజు పరిస్థితి పోలీసుల విషయంలో వారికి మినిమమ్ ఫెసిలిటీస్ ఈ ప్రభుత్వము కల్పించవలసిన అవసరం ఉంది. పోలీసు సంఘము వారు 19 కోర్కెలతో ముఖ్యమంత్రిగారికి మెమోరాండము యివ్వడం జరిగింది. వారికి మినిమమ్ ఫెసిలిటీస్ తీర్చవలసినదిగా

కోరుతున్నాను ముఖ్యమంత్రిగారు యిచ్చటనే ఉన్నారు కాబట్టి వారి విషయంలో ముఖ్య మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నేను సమాధానం చెప్పలేకపోతే ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతారు. వారు యిదివరకు హోం మినిస్టరుగా చేశారు. వారు మాజీ హోం మినిస్టరుతో ఈరోజున పోలీసులను గుర్తించినందులకు చాలా సంతోషం. ఆనంద రావు కమిటీ రికమండేషన్స్ 1981-82 సంవత్సరములో ఇన్ టోటో కాంగ్రెసు ప్రభుత్వం అంగీకరించింది. ఫస్ట్ ఫేజ్ కాంగ్రెసు ప్రభుత్వము అప్పుడు అంగీకరించడం జరిగింది. తరువాత 7 సంవత్సరాలు ఏమీ అమలు జరుగలేదు. అప్పటి పేపర్లలో సర్కారీ గూండాలుగా తెలుగుదేశం ప్రభుత్వం వాడుకుంటూందని వచ్చింది. ఈరోజున వారి కోర్కెలు నెరవేర్చు తారా అని వారు అడుగుతున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి.- సర్కారీ గూండాలుగా ఎవరు ఉపయోగించుకున్నారనే విష యంలో - వారు యిచ్చిన రిప్రజెంటేషనులో ఉంది.....

శ్రీ బి. వెంకటేశ్వరరావు - క్రింది స్థాయి పోలీసు ఉద్యోగులకు రిస్క్ ఎలవెన్సు, టెక్నికల్ ఎలవెన్సు, ఓవర్‌టైమ్ ఎలవెన్సు, శలవు దినాలలో పనిచేస్తే ఎలవెన్సు, వారి కున్నటువంటి ప్రాబ్లమ్సు తీర్చడానికి - పోలీసు కానిస్టేబుల్స్‌కు, హెడ్ కానిస్టేబుల్స్‌కు రిస్క్ ఎలవెన్సు యివ్వాలి. వారి పిల్లలకు రెసిడెన్షియల్స్ స్కూల్సు ఏర్పాటు చేయాలని, నేను కోరిన ప్రకారంగా క్రింది స్థాయి ఉద్యోగులకు అవన్నీ కలగ జేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- పోలీసు వారి పట్ల - వారు నిర్వహించే విధుల పట్ల నిధులు యివ్వడంలో - వారి విషయంలో ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా వారు అడగకుండా నిధులు ఎక్కువగా యివ్వడం - పోలీసు వారి సంక్షేమం కోసము ఎవర్నైనా రిస్క్‌లో ఇన్‌వాల్ అయితే ఎంతో సానుభూతితో ఈ ప్రభు త్వము ఉంటుంది, ఉంటుందని మనవి చేస్తున్నాను. పోలీసులు నిర్వహిస్తున్న విధి నిర్వహణలో వారికి ఏదైనా ఆపద సంభవించినా ప్రమాదం సంభవించినా డాక్టర్సు వెంటనే హాజరు అవాలన్నప్పుడు వారి ప్రాణాలు కాపాడడం కోసము ఎయిర్ లిఫ్ట్ చేయడం జరుగు తున్నది. నేను హామీ యిస్తున్నాను. ఆ సిబ్బంది కోరికలను తీర్చడానికి సానుభూతితో
6.20 పరిశీలించడం జరుగుతుంది. ఈ హామీ ఇవ్వడం మన వరకే కాదు, రాష్ట్ర ప్రజలకు
సా. కూడా నేను చెప్పి, వారిని మనము గౌరవ ప్రతిపత్తులతో వారు చేసే విధి నిర్వహణలో సహకరించి, న్యాయం చేసి, వారికేమైనా ఆపద జరిగితే కాపాడడమే కాకుండా, కొంత వారి స్థితిగతులను మెరుగుపరచడానికి కృషి చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. మేము అడిగింది వేరు వారు చెప్పారు మంచిదే. పోలీసు మినిస్టీరియల్ స్టాఫ్, ఆంధ్ర ప్రదేశ్ అంటే హెడ్ బాగా బరువెక్కి, క్రింది కాళ్లు సన్నబడిపోయే పరిస్థితి వస్తున్నది. క్రింది స్థాయి సిబ్బందిని ప్రమోట్ చేయడం లేదు. ఆనందరావ్ కమిటీని వేశారు. అందులో షార్ట్ ఫేజ్‌ని ఇంప్లిమెంట్ చేయమని; మేము అడిగిన సమస్య వేరండి. నిన్న వచ్చింది. ఏ పి. పోలీసు అసోసియేషన్‌తో రెయిజ్ చేశాము. మంత్రిగారు చెప్పి నందుకు సంతోషం. ఆనందరావ్ కమిటీ షార్ట్ ఫేజ్‌ను ఇన్ టోటో చేయడం గురించి క్రింది

ఉద్యోగస్థులకు వర్క్ లోడు పెరుగుతున్నది. వర్క్ లోడును తగ్గించడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– ఆనందరావ్ కమిటీ రిపోర్టును ఇన్ టోటో ప్రభుత్వము 1981–82లోనే అంగీకరించింది.

(5) ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ సమస్యలు

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– హరిజన విద్యార్థినీ విద్యార్థులకు వారి విద్యాభివృద్ధి కోరి 1983–84లో 68 రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపించడం జరిగింది. మార్చి పదవ తేదీన.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అమ్మగారూ, కాస్త దయచేసి వినండి. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు రెసిడెన్షియల్ స్కూళ్ళలో కొంత మంది టీచర్లను పార్ట్‌టైం టీచర్లుగా కొంత ఇస్తామనే పద్ధతిలో పెట్టారు. వాళ్ల తరువాత, అదే క్వాలిఫికేషన్ వున్న వారికి రిక్రూట్‌మెంట్ ఇస్తున్నారు. మొదట పార్ట్‌టైం ప్రకారం అని చెప్పి, ఉపాధి ఇస్తామని పెట్టారు. వారి తరువాత కొంత మందినే అదే క్వాలిఫికేషన్ వున్న వారిని రిక్రూట్ చేసుకున్నారు. పార్ట్‌టైం వాళ్లను ఎన్ని రోజులయినా నెలకు రూ. 200, 300లతో పని చేయించుకున్నారు. వారి సమస్యలను ఏవిధంగా పరిష్కారము చేస్తారు? వాళ్లను రెగ్యులరైజ్ చేయకుండా ఎంత కాలం వుంచుతారో చెప్పండి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:– సోషల్ వెల్ఫేర్ గాని, టీచర్స్ గాని, హోం గాని డిమాండ్లను మనము డిస్కస్ చేసి వుంటే, ఇవన్నీ మాట్లాడి వుంటే, ఇంత చెప్పవలసిన అవసరం వుండేది కాదు. డిస్కషన్‌కు మనము సోకుకోలేక పోయాము. అన్ని గెలిటిన్ చేసి, ఇప్పుడు మా తోలు తీస్తే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఒక చేతితో కొడితే చప్పుడు రాదు. ముఖ్యమంత్రిగారు కూడా మేము చెప్పేది గుర్తించలేదు.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– సెట్ నోస్సెటీ ద్వారా రూల్స్ ఫ్రేమ్ చేసి, అడ్‌హాక్ బేసిస్ పైన 415 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. కలెక్టర్లు అధారిటీగా 415 మందిని నియమించిన తరువాత, దానికి రూల్స్, రెగ్యులేషన్స్ వున్నాయి. వీరిప్పుడు రెగ్యులరైజ్ కావాలని అంటారు. పేపర్లో అడ్వర్టిజ్‌మెంట్ చేశాము. 9–2–1989న క్వాలిఫయిడు హాండ్స్ కావాలని, ఫలానా ఫలానా క్వాలిఫికేషన్ కావాలని పెద్ద సెట్‌మెంట్ పేపర్లో ఇచ్చాము. 7–3–1989 లోపల ఫలానా క్వాలిఫికేషన్ వున్నవారు రెసిడెన్షియల్ స్కూలులో టీచర్స్‌గా వుండడానికి అర్హులని ఇచ్చాము. దానిపైన ఆప్లికేషన్లు ఇంటర్వ్యూకు రావడం జరిగింది. ఇంటర్వ్యూలో ఈ విధంగా వాళ్లకు పరీక్షలు పెట్టడం జరిగింది. ఇంటర్వ్యూకు కొన్ని మార్కులు, రిటెన్ టెస్టుకు కొన్ని మార్కులు ఇవ్వడం జరిగింది. హ్యాసీజరు ప్రకారం టీచర్లను సెలెక్ట్ చేయడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూలు అంటే,

మెరిట్‌పెన వచ్చే పద్ధతిలో వారికి టీచ్ చేయాలని అలాంటి టీచర్స్‌ంటేనే పిల్లలు బాగా పాస్ కావడానికి అవకాశం వుంటుంది. అలా కాకుండా, అడ్‌హాక్ బేసిస్‌పెన ఇంటర్వ్యూకు అటెండ్ కాకపోయినా వారిని రెగ్యులర్‌నైజ్ చేయమంటారు అధ్యక్షా. అది ఏవిధంగా జరుగుతుంది? అంతే కాకుండా వాళ్లు కోర్టుకు వెళ్లారు. ట్రిబ్యునల్‌కు పోయారు. కనుక సబ్‌జుడీస్ కాబట్టి, మేమేమీ చేయడానికి వీలులేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మినిస్టరుగారూ, మాకు న్యాయం జరగడం లేదండి.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– మా పార్టీపరంగా నేను అడుగదలచుకోలేదు. మేము ఏదయినా ఒక ఇష్యూ ఇక్కడ ప్రతిపాదించి, దానికి ప్రభుత్వము సహాయం చేయదలచుకుంటే, మేము అడగము. వాళ్లను కొత్తగా ఏ క్వాలిఫికేషన్ పెట్టి ఎపాయింట్ చేశారు? మంత్రిగారు సమాధానము చెప్పాలి. వారిచ్చిన సమాధానము వాళ్లను కించపరచే విధంగా వుంది. ఇన్ని రోజులు వాళ్లతో పార్ట్‌టైం క్రింద వెట్టి చాకిరీ చేయించుకొని, ఇప్పుడు అడిగితే ఏవిధంగా ఇస్తారని అంటున్నారు. కోర్టుకు వెళ్లారని అంటారు. వాళ్లు కోర్టుకు ఎందుకు పోయారు? వారికి కడుపు నొప్పిలేచి పోయారా? లేక మంత్రిగారికి కడుపు నొప్పి వచ్చి పోయారా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– విద్యాసాగరరావుగారికి అన్ని తెలుసు, అడుగుతున్నారు. అడ్‌హాక్ బేసిస్‌పెన వారికి అవకాశమిచ్చారు. వారు ఉద్యోగము చేస్తూనే వున్నారు. వారిని ఎవరూ తీసివేయలేదు. కొన్ని రూల్సు రెగ్యులేషన్స్‌ని బట్టి, స్టేట్ నాన్‌స్టేట్ వాళ్లు కూడా ఇంటర్వ్యూ కాల్‌ఫార్ స్టేట్‌వైడ్ చేశారు. ఆ ఇంటర్వ్యూలో కొన్ని పద్ధతులు పెట్టారు. రిటెన్ టెస్టుకు 70 శాతం, క్లాస్ రూము టెస్టు 20 శాతం, ఇంటర్వ్యూకు 10 శాతం ఈ విధంగా కాటగరైజ్‌డ్ వాళ్లు ఇంటర్వ్యూ కండక్ట్ చేశారు.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– వాళ్లకు ఆశలు కలిగించడం, వాళ్ల కుటుంబం, భార్యా పిల్లలకు ఆశలు కలిపించారు. వాళ్లు వుండగానే ఈవాళ వేరే వాళ్లను ఎపాయింట్ చేశారు. వాళ్లతో ఇంతకాలం చాకిరీ చేయించుకొని, వాళ్లను వుంచుకోకుండా వేరే వాళ్లను ఎపాయింట్ చేసుకొన్నారు. వారి కుటుంబాలు ఏమి కావాలి?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– 1983–84లో తొందరగా చేయాలనే ఉద్దేశముతో అడ్‌హాక్ బేసిస్‌పెన తీసుకొని, టీచర్లను ఎపాయింట్ చేయమని కలెక్టరుకు చెప్పాము. వాళ్లను ఇంటర్వ్యూకు కాల్‌ఫార్ చేశాము. ఇంటర్వ్యూకు వచ్చిన వాళ్లను సెలెక్ట్ చేశాము. అందులో కూడా కొంతమంది వచ్చారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– 8 సంవత్సరాల నుండి వాళ్లు పని చేస్తున్నారు. ఇపుడు వాళ్లు ఏమి కావాలి?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– 415 మందిని మేము ఇంటర్వ్యూకు కాల్‌ఫార్ చేశాము. 149 మంది కోర్టుకు వెళ్లారు. 266 వేరే ఉద్యోగాలు వచ్చిన తరువాత, వెళ్లారు. వాళ్లు ప్రయత్నం లేదు. 149 మంది-మాత్రమే క్వాలిఫికేషన్ లేకపోయినా, మేము అడ్‌హాక్‌పెన 4 సంవత్సరాల నుండి చేస్తున్నాము కదా, మేము ఇంటర్వ్యూకు రాకపోయినా, మాకు ఇమ్మని అంటే వాళ్లను రెగ్యులర్‌నైజ్ చేయాలంటే ఎట్లా అధ్యక్షా చెప్పండి మీరే.

శ్రీ కె. ఎర్రన్నాయుడు – ముఖ్యమంత్రిగారికి నేనొక సూచన చేస్తున్నాను ఫర్ దర్‌గా ఇటువంటి సమస్యలు ఉత్పన్నము కాకుండా. ఈరోజు సెంట్రల్ గవర్నమెంట్ ప్రతి 6.30
సర్వేసుకు స్పెసిఫిక్‌గా ప్రతి సంవత్సరం నాలుగు పోస్టులు వున్నా కూడా రిక్రూట్‌మెంట్ సా-
జరుపుతుంది. రాష్ట్ర ప్రభుత్వంలో అరిష్టాలు రావడానికి కారణం మన తాలూకు ల్యాప్సెస్ అని మనవి చేస్తున్నాను. కాబట్టి ప్రతి సంవత్సరం ఎన్ని పోస్టులు క్రియేట్ అయితే సెలక్ట్ చేస్తే బాగుండేది. విద్యార్థులకు బోధన కుంటుపడుతుంది కాబట్టి టెంపరరీగా అపాయింట్ చేయడం, వాళ్ళు కోర్టుకు పోవడం, ఇటువంటి అరిష్టాలు జరుగుతున్నాయి. కాబట్టి ఫర్‌దర్‌గా 20 ఖాళీలు భర్తీచేయాలన్నా 20 మందికి మాత్రమే నోటిఫికేషన్ యివ్వండి. ఇటువంటి పద్ధతులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తే సమస్యలు ఉత్పన్నం కావని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. నేను కోరేది భవిష్యత్తులో, ఈ ఆర్థిక సంవత్సరం నుండి, టెంపరరీ అపాయింట్‌మెంట్‌కు పూర్తిగా స్వస్తిచెప్పి, మీ ప్రభుత్వం ఎన్ని పోస్టులు క్రియేట్ చేస్తుంది అవి మటుకు ప్రతి సంవత్సరం ఫిలప్ చేస్తే ఈ సమస్య ఉత్పన్నం కాదు కాబట్టి, దీనిమీద ఒక పాలసీ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– ఒక క్లారిఫికేషనండీ. ఇప్పుడు పనిచేస్తున్న వాళ్లకు వెయిటేజ్ యిస్తున్నారు. ఇంటర్వ్యూలకు పిలిచారా? వెయిటేజ్ యిస్తున్నామన్నారు. వెయిటేజ్ ఎంతో ప్రకటించారా?

శ్రీ జె.కె. రెడ్డి:– అధ్యక్షా, ఈ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు 3, 4 సంవత్సరాల నాడు అపాయింట్ అయి పనిచేస్తున్నారు. ఇప్పుడు వారిని పనికిరారు అంటే పనికిరానివారే విద్యాబోధన చేశారా? ఎలా చేశారు? ఇప్పుడు విద్యార్థుల గతి ఏమిటి? దీనిని సానుభూతితో పరిశీలన చేయమని కోరుతున్నాను. ఇందాక నేను ఒక విషయం ప్రస్తావించాను. తమరు రికార్డ్ వినీ చెబుతానన్నారు. కానీ త్వరత్వరగా ఈ కార్యక్రమం ముగింపి క్లోజ్ చేసే ఏర్పాటులో వున్నారు. ఈ విషయం మీద తమ నిర్ణయం చెప్పండి. సీరియస్ ఎలిగేషన్ నా మీద గౌరవసభ్యులు చేశారు. దానిమీద పునరాలోచనలో పడి క్షమాపణ చెబుతారా? లేకపోతే రికార్డ్ నుండి తొలగిస్తారా? విచారణ వేయండి. నా వలన తప్పు ఉంటే, నా ప్రమేయం ఉంటే – ఇది నా పర్సనల్ మ్యాటర్ అని మనవిచేస్తున్నాను. మీరు అక్కడ నుండి లేస్తే అయిపోతుంది. కాబట్టి మీ నిర్ణయం ప్రకటించాలి. రికార్డ్ నుండి తొలగిస్తారా? లేకపోతే క్షమాపణ చెబుతారా? ఈ రెండూ కానప్పుడు విచారణకు ఆదేశిస్తారా? నా వలన పొరపాటు ఉంటే, నా ప్రమేయం ఉంటే, వారు రుజువు చేస్తే నేను రిజైన్ చేస్తాను. అది తప్పుడు ఆరోపణ అని రుజువయితే అశోక గజపతిరాజు రిజైన్ చేస్తారా? అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– రుజువు అన్నప్పుడు రికార్డ్ నుండి తొలగించడం ఎట్లా వీలవుతుంది?

శ్రీ జె.కె. రెడ్డి:– తప్పుడు ఆరోపణలకు తలవగ్గను. విచారణ లేదా క్షమాపణ చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:– రుజువు అన్నప్పుడు రికార్డ్ నుండి తొలగించవలసిన అవసరం లేదు కదా·

శ్రీ జె కె· రెడ్డి:– విచారణ చేస్తే నా వలన తప్పు ఉంటే రిజైన్ చేస్తాను·

మిస్టర్ స్పీకర్.– విచారణ ఎట్లా చేయాలి అని తీసుకున్నప్పుడు రికార్డ్ నుండి తొలగించాలి అని ఎలా అంటున్నారు?

శ్రీ జె·కె· రెడ్డి:– ఇటువంటి తప్పుడు ఆరోపణ వస్తే వారు రిజైన్‌కు సిద్ధంగా ఉన్నారా, లేదా అని వారిని నేను అడుగుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– వారు నేను తయారుగా వున్నానని అంటున్నారు· వారు ఎంక్వయిరీకి తయారుగా వున్నారు·

శ్రీ జె·కె· రెడ్డి:– రిజల్ట్ ఏమీ వచ్చినా, ఆరోపణ రుజువయితే నేను రిజైన్ చేస్తాను· తప్పుడు ఆరోపణ అని తేలితే వారు రిజిగ్నేషన్ యిస్తారా? సూటిగా అడుగుతున్నాను· సమాధానం కావాలి·

Sri P. Nageswara Rao:- With due respect to J.K. Reddy వారి బాధ నివృత్తి కావాలి· వారి సమాధానం వినాలి· కానీ మధ్యలో ఐవోయింది· తరువాత పెడితే మంచిది· హౌస్ ఎడ్జర్న్ చేసే లోపల ఎనౌన్స్ చేయాలి· స్టేనడై చెప్పినా తరువాత చేయాలి· మీకోసం చీఫ్ మినిస్టరుగారికి అర్థం అయేలా చెబుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– రికార్డ్ నుండి తొలగించుతారా? విచారణ చేస్తారా అని అడిగారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఈ లోకం నుండి ఇంకో లోకంలోకి పోతే మాకు చాలా అన్యాయం జరుగుతుంది· మేము రెండు రోజుల నుండి ప్రార్థించి, ప్రార్థించి అడిగితే రెండు గంటల సమయం యిచ్చారు· గురుకుల పాఠశాలలో 149 మందికి సంబంధించిన సమస్య యిది· ఎడ్‌హాక్ పేమెంట్‌గా పీరియడ్‌కు రూ· 10 యిస్తున్నారు· పార్ట్‌టైంకు రూ· 600 నరిపెట్టుకోమంటున్నారు· రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగానే అపాయింట్ కాబడ్డారు· ఈ 149 మందిని already working for the last seven to eight years రెగ్యులరైజ్ చెయ్యండి, మీరేదో అంటున్నారు కదా సాంఘిక సంక్షేమం లేకపోతే అంబేద్కర్ సెంటినరీ అని, వేదవర్నాలు పనిచేసే పాఠశాలలు, అఫ్ఘరాల్ 149 మందిని రెగ్యులరైజ్ చెయ్యడానికి ఇంత బాధ ఎందుకండీ చీఫ్ మినిస్టరుగారు కనికరంతో ఈ 149 మందిని రెగ్యులరైజ్ చెయ్యండి· Even after considering this rule - they are working for the last seven to eight years. ఇప్పుడు చెబుతున్నాను· If it is a rule they are qualified. ఇతరులతో పోటీగా వారు కూడా అపాయింట్ కాబడ్డారు· రెగ్యులర్ అపాయింట్‌మెంట్· అడ్‌హాక్, పార్ట్‌టైం· వారు క్వాలిఫైడ్, 7, 8 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు· దయా దాక్షిణ్యం వదిలి కొత్తవాళ్లను పెట్టుకుంటే న్యాయం కాదు· సర్వీస్ రెగ్యులరైజ్ యిచ్చారు· ముఖ్యమంత్రిగారికి సొంత అనుభవం కూడా ఉంది· 7, 8 సంవత్సరాల తరువాత బయటకు గెంటివేసి ఇంకొకరిని

పెట్టుకోవడం ఏమి న్యాయం· సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 149 మందికి న్యాయం చేయమని కోరుతున్నాను· ఏరకంగా న్యాయం చేసినా·····

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఇక్కడ జరిగే ఉపన్యాసం వింటుంటే, న్యాయం చేయవలసి వుంటే, అన్యాయం మేము చేసినట్లు వస్తుంది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– నేను అలా అనలేదు·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– తమరు న్యాయం చేయండి అంటే అన్యాయం చేసినట్లే కదా?

శ్రీ పి· నాగేశ్వరరావు:– తమరి కాలంలో అని తమరు ఆపార్థం చేసుకోవద్దు· 7, 8 సంవత్సరాల నుండి అన్యాయానికి గురి కాబడ్డారు·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– ఆ పదం వాడవద్దు అంటున్నారు· అన్యాయం ఎవరూ చేయలేదు· తమరికి చెబుతాను కూర్చోండి· గౌరవనీయ మంత్రిగారు చాలా వివరంగా చెప్పారు· అడ్మాక్ బేసిస్ మీద గురుకుల పాఠశాలలు పెంట పెంటనే రిలీజ్ చేయడం వలన టెమ్మే లేక కొంతమందిని తీసుకున్నాము· ఎర్రన్నాయుడుగారు చెప్పినారు· రెగ్యులర్నైజ్ ఎందుకు చేయలేదని· మేము చేసింది కాదు నాయుడుగారూ, తమరి పరిపాలనలోనే జరిగింది· కానీ ఉన్నవాటిని చక్కబెట్టడానికి ప్రయత్నం చేసినప్పుడు మొట్టమొదటే చెప్పాను· This Government is not going to compromise with the merit of the teacher. I am prepared to compromise to admit students but not nominate teachers. ప్రత్యేకించి ఈ గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్·సి·, ఎస్·టి·లకు ఎందుకు పెడుతున్నామంటే, వాళ్ల నోమత పెంచడానికి, వాళ్లకు సరైన విద్య యివ్వడానికి· షీల్మైతే, నా ఆర్థిక పరిస్థితి ఒప్పుకుంటే ప్రతి ఎస్·సి·, ఎస్·టి· విద్యార్థికి గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలలో పెట్టి విద్య చేర్పించాలని నా కోరిక· లేకపోతే సరైన న్యాయం చేయడంలేదని నా అభిమతం· ఎటువంటి టీచర్స్‌ను రిక్రూట్ చేసినా వాళ్లకు రిక్రూట్‌మెంట్, పాలసీ పెట్టి క్వాలిఫికేషన్ పెట్టి రిక్రూట్ చేస్తాను· సెలక్ట్ అయిన వాళ్ళు మా బంధువులా, లేకపోతే మా పార్టీవారా? మెరిట్ ప్రకారం వచ్చాక, రానివారు మెరిట్ ప్రకారం లేకుండా ఉన్నవారు 149 మందో ఇంకా వున్నారో? మెరిట్, శాక్రిఫైస్ చేసి చేర్చుకోడానికి నేను ఎవరు చెప్పినా ఒప్పుకోవడం లేదు· I am not going to compromise with merit because these are Gurukula Patasalas. ప్రత్యేకంగా అండర్ ప్రివిలేజ్ ఫ్యామిలీస్ నుండి వచ్చిన విద్యార్థులకు, వారి కొరకు నాసిరకం ఉపాధ్యాయులను రిక్రూట్ చేయడం నాకు యిష్టం లేదు, చేయను· కోర్టుకు వెళ్ళి కొన్ని సంవత్సరాల తరబడి అక్కడే వున్నారు· రూ· 10 యిస్తున్నారు న్యాయమా? అంటే, పదువు చెప్పించుకుంటున్నారు, వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు· మేము చేయదలచుకోలేదు· రిక్రూట్‌మెంట్‌కు పిలిచి వాళ్లకు కూడా ఫైటీఫ్ యిచ్చి వేయాలి అని ప్రయత్నం చేస్తున్నప్పుడు కోర్టులో కూర్చొని, నేను యిచ్చి, ఇక్కడ చెరువు గట్టు మీద, వాళ్ళు నేను మధ్యలో మమ్మల్ను ఏమి చేయమంటారు? న్యాయం చెప్పండి· కోర్టులో నేను పిక్ డ్రా చేసుకొని టెస్ట్‌కు రమ్మనండి· We will do

Justice. అంతేగాని, కోర్టులో ఆర్డర్ వేసి, ఇక్కడకు వచ్చి ప్రభుత్వం మీద పత్తిడి తెస్తే న్యాయం కాదు. దీనివలన న్యాయం కాదండీ. రిక్రూట్‌మెంట్ పాలసీకి న్యాయం కాదు. బడుగువర్గాల విద్యార్థులకు న్యాయం కాదు అని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇంజనీరింగ్ ప్రాబ్లమ్ మీద సోషల్ వెల్‌ఫేర్ మినిస్టర్‌గారు మాట్లాడండి.

(6) సాంఘిక సంక్షేమ ఇంజనీరింగు ఉద్యోగుల సమస్యలు

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:- అధ్యక్షా, 1985-86లో ఈ ఇంజనీరింగ్ వింగ్ ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ప్రారంభం చేయబడింది. ఈ ఇంజనీరింగు సిబ్బందిని ఎస్ సి-
6.40 ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నియామకం చేయడం జరిగింది. వారు యీ డిపార్టుమెంటు
సా. లోనే రెగ్యులరైజేషన్ కావాలని అడుగుతున్నారు. ఇపుడు యీ ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌వారు తలపెట్టిన స్కీమ్‌ను పూర్తి చేసిన తరువాత వారిని యీ డిపార్టుమెంటులో కంటిన్యూ చేయడం ఉత్పన్నం కాదని మనవి చేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు:- ఈ ఇంజనీరింగు సిబ్బంది ఎవరు అయితే ఉన్నారో వారికి కలక్టర్లు ఆర్డర్లు యిచ్చారు. వారిని లోకల్ ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీల ద్వారా కాల్ ఫర్ చేయడం జరిగింది. ఓరల్ మరియు రిటన్ పరీక్షల ద్వారా వారిని రిక్రూట్‌మెంటు చేస్తున్నారు. వారిని వర్కు చార్జ్‌డ్ వర్కర్లుగా వేసుకొని స్కీమ్‌ను పూర్తి చేయించడం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం కూడా రెండు వందల కోట్ల రూపాయల వర్కును చేయించుకుంటున్నారు. పంచాయతీరాజ్ డిపార్టుమెంటు యీ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారు కలిసి వీరిని ఏదోవిధంగా మానవతా దృష్టితో రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి దినమల్లయ్య:- సాంఘిక సంక్షేమ శాఖ ఇంజనీరింగు సిబ్బంది 4 సంవత్సరాల నుండి ఆ డిపార్టుమెంటులో పనిచేస్తున్నారు. వారిని యిపుడు తీసివేస్తున్నారు. వారిని ఏదో విధంగా డిపార్టుమెంటులో వేసుకొని వారిని కంటిన్యూ చేయించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:- ఇపుడు యీ సిబ్బంది 5, 6 సంవత్సరాల నుంచి ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్ మీద వచ్చి యీ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులో పనిచేయడం జరుగుతున్నది. కొంత మందిని వర్కు చార్జ్‌డ్‌గా తీసుకోవడం జరిగింది. ఇపుడు వీరిని రెగ్యులరైజేషన్ యీ డిపార్టుమెంటులో చేయడానికి వీలుకాదని మనవి చేస్తున్నాను.

(7), (8), (9), (10) ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయ ఉపాధ్యాయుల, కళాశాల ఉపాధ్యాయుల మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు మరియు ఎయిడెడ్, నాన్ ఎయిడెడ్ కళాశాలలో బోధనేతర సిబ్బంది సమస్యలు

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ప్రయివేటు కళాశాల అధ్యాపకులు ఎయిడెడ్ పాఠశాల అధ్యాపకులు, డిగ్రీ కళాశాల లెక్చరర్స్ అందరూ కలిసి సమ్మె చేసిన సందర్భంలో

